
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

20-4-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 79, పేజీలు : 12 వెల : 6.50



దేశంలో సంతోషకరమైన రాష్ట్రం మిజోరం
చర్చి పునర్నిర్మాణంలో కూలిన గోడ, ఇద్దరు మృతి 5లో


## నిజాలెందుకు దాచారు?

### అవినాష్ రెడ్డిని గుచ్చిగుచ్చి ప్రశ్నించిన సిబిఐ అధికారులు



**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపిలో సంచలనం రేపిన మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో సిబిఐ విచారణ మరింత వేగం పుంజుకుంది. సిబిఐ విచారణలో భాగంగా బుధవారం నాడు ఓవైపు కడప ఎంపి అవినాష్ రెడ్డిని ఐదు గంటల పాటు విచారించిన అధికారులు ఇదే సమయంలో చంచల్‌గూడ జైల్లో వున్న అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి, ఆయన ముఖ్య అనుచరుడు ఉదయ్ కుమార్ రెడ్డిని కూడా సుధీర్ఘంగా ప్రశ్నించారు. మొదట అవినాష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఉదయ్‌కుమార్‌రెడ్డిలను వేరు వేరుగా విచారించిన సిబిఐ అధికారులు ఆ తరువాత ముగ్గురిని కలిపి విచారించినట్లు సమాచారం. విచారణ తరువాత అవినాష్ రెడ్డి సాయంత్రం నాలుగు గంటలకు బయటకు రాగా భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను సిబిఐ అధికారులు వైద్య పరీక్షల తరువాత సాయంత్రం ఐదు గంటలకు తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలించారు. సంచలనం రేపిన వైఎస్ వివేకా హత్య కేసులో సిబిఐ విచారణ వేగంగా సాగుతోంది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు హైదరాబాద్ కేంద్రంగా సాగుతున్న ఈ విచారణలో భాగంగా అనుమానితులుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి, ఆయన ముఖ్య అనుచరుడు ఉదయ్ కుమార్ రెడ్డిలను సిబిఐ అధికారులు అరెస్టుచేసి చంచల్‌గూడ జైల్లో రిమాం డులో వుంచడం తెలిసిందే. ఇదే ≫7

## సెప్టెంబర్ నుంచి విశాఖ పాలన

### నౌపడ సభలో సిఎం బహిరంగ ప్రకటన

### రూ.5756 కోట్లతో నాలుగు అభివృద్ధి పనులకు సిఎం శంకుస్థాపన

**సంతబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా), ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి విశాఖపట్నం నుంచే పరిపాలన సాగిస్తామని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నౌపడ బహిరంగ సభలో ప్రకటించారు. శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం మూలపేటలో బుధవారం గ్రీన్ ఫీల్డ్‌పోర్టుకు సిఎం శంకుస్థాపన, సముద్రపూజ చేశారు. రూ.4362 కోట్లతో నిర్మించనున్న పోర్టుకు పైలాన్ ఆవిష్కరణ అనంతరం హెలికాప్టర్‌లో నౌపడ బహిరంగ సభకు వచ్చారు. ఈ సభలో ఆయన మాట్లాడుతూ రానున్న రెండేళ్లలో శ్రీకాకుళం జిల్లా ముఖచిత్రమే మారుతుందన్నారు. జిల్లాలో 193 కిలోమీటర్ల తీర ప్రాంతం ఉన్నప్పటికీ గడిచిన 75 ఏళ్లలో ఇంత వరకు ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. మీబిడ్డ అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో మూలపేట పోర్టుతో పాటు బుడగట్లపాలెం హార్బర్ తెచ్చుకున్నామన్నారు. అలాగేఈరోజు మహేంద్రతనయ రిజర్వాయర్, గొట్ట ≫2



బుధవారం మూలపేటలో గ్రీన్ ఫీల్డ్ పోర్టుకు శంకుస్థాపన చేస్తున్న సిఎం జగన్. చిత్రంలో మంత్రి అమర్‌నాథ్ తదితరులు

## సిబిఐ విచారణ సక్రమమేనా?

### అనేక ఆరోపణలు చేస్తున్న సాక్షులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్19:** వై.ఎస్.వివేకానందరెడ్డి హత్య కేసులో సిబిఐ ఉద్దేశ పూర్వకంగా తప్పుడు విచారణ చేస్తుందని భావించేందుకు అనేక తార్కాణాలు ఉన్నాయి. ఈ విషయంలో సిబిఐ అధికారులపై సాక్షులు ఆరోపణలు చేస్తున్నారు. 2019 సార్వత్రిక ఎన్నికలకు ముందు 2019 మార్చి 14వ తేదీ మధ్యరాత్రి పులివెందులలోని తన నివాసంలో వైఎస్ వివేకానందరెడ్డి హత్యకు గురయ్యారు. కొంత మంది సాక్షులు న్యాయస్థానాల ముందు పోలీసు అధికారుల ముందు దాఖలు చేసిన ఫిర్యాదులను బట్టి సాక్షులు తమ వాంగ్మూలాలను మెజిస్ట్రేట్ ముందు సిఆర్‌పిసి 164 కింద వాంగ్మూలాలను ఇచ్చేందుకు అంగీకరించినప్పుడు వారిపై సిబిఐ దర్యాప్తు అధికారులు థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తున్నారు. వైఎస్ వివేకానందరెడ్డి స్వతహాగా స్త్రీలోలుడు అనే అంశాన్ని కూడా సిబిఐ ఉద్దేశ పూర్వకంగా విస్మరించింది. సాక్షుల సాక్ష్యాలను నమోదు చేసేందుకు ఆడియో, వీడియో సాధాలను ఉపయోగించలేదు. రాంసింగ్ అడిషనల్ ఎస్పీ నేతృత్వంలోని సిబిఐ దర్యాప్తు బృందం సాక్షులపై థర్డ్ డిగ్రీ టార్చర్‌ను ప్రయోగిస్తున్నారి సాక్షులు వాపోతున్నారు.
నేరంతో సంబంధంలేని వ్యక్తులపై తప్పుడు సాక్ష్యం చెప్పమని సిబిఐ అధికారులు బలవంతం చేశారు. హత్య జరిగిన పడకగదిని శుభ్రపరిచిన సమయంలో అక్కడ ఉన్న సాక్షులతో మాట్లాడినతర్వాత వచ్చినఅభిప్రాయాల మేరకు వీరిలో కొందరు సాక్షులను ఇంత వరకు సిబిఐ విచారించనేలేదు. ఆ సమయంలో అక్కడ వివేకానందరెడ్డి స్నేహితులైన లాయర్ కరుణాకర్‌రెడ్డి,అతని సోదరుడు డాక్టర్ నాగేంద్ర రెడ్డి లాంటి విద్యావంతులను సిబిఐ వారు ఉద్దేశపూర్వకంగానే విచారించలేదు. వారినివిచారిస్తే వైఎస్ భాస్కర్‌రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి,వైఎస్ అవినాశ్ రెడ్డిలపై సిబిఐ వారు చేసే తప్పుడు ఆరోపణలు నిలువవని ≫2

## జనాభాలో చైనాను అధిగమిస్తున్న భారత్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:** ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశంగా ఇన్నాళ్లుగా చైనా కాపాడుకుంటూ వస్తున్న రికార్డు ఇప్పుడు బద్ద లైంది. 142.86 కోట్ల జనాభాకు చేరుకున్న భారత్, చైనా రికార్డును బద్దలు కొట్టింది. తద్వారా ఈ భూమి మీద అత్యధిక జనాభా కలిగినదేశంగా భారత్ ఆవిర్భవించింది. ప్రస్తుతం చైనా జనాభా 142.57 కోట్లుగా ఉంది. దీన్ని భారత్ అధిగమించినట్లు ఐక్య రాజ్య సమితి అధికారికంగా కీలక ప్రకటన చేసింది. 1950ఐక్యరాజ్యసమితి ప్రపంచ జనాభాను గణించడం మొదలు పెట్టింది.
అప్పటినుంచి ఇప్పటి వరకూ భారత్ ≫2



### 1000 కిమీ మైలురాయికి చేరిన

## 'యువగళం'

### లక్ష్యం దిశగా లోకేష్ అడుగులు

### ప్రతి 100 కి.మీకు ఓ వరం

**కె.సురేష్‌బాబు/అమరావతి**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన చారిత్రాత్మక 'యువగళం' పాదయాత్ర 1000 కిలోమీటర్ల మైలురాయి చేరుకుంది. జనవరి 27న చిత్తూరు జిల్లా కుప్పం పుంచి పాదయాత్ర ప్రారంభించిన యువనేత అవిశ్రాంతంగా లక్ష్యందిశగా దూసుకుపోతున్నారు. 77 రోజుల పాటు 27 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో లక్షలాది మంది ప్రజలను చైతన్యవంతం చేయటంలో సఫలీకృత మయ్యారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 14 అసెంబ్లీ నియోజక వర్గాలు, ఉమ్మడి అనంతపురంలో 9 అసెంబ్లీ ≫7




E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership.

AUTHORISED DEALERS: NORTH ANDHRA: VARUN: (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. S.B. MOTORS: (RAJAHMUNDRY) CALL: 0883-2442410. SATTI BABU: (KAKINADA) CALL: 0883-2442410. JAYABHERI: (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. E-OUTLETS: VARUN: (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. JAYABHERI: (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. SATTI BABU: (TUNI) CALL: 0883-2442410. S. B. MOTORS: (AMALAPURAM) CALL: 0883- 2442410.

*Terms and conditions apply. Creative Visualization. Black Glass on the vehicle is due to lighting effect. Features and accessories shown may not be part of standard fitment. Images used are for illustration purposes only. **Fuel efficiency as certified by test agency under Rule 115 of CMVR 1989. For details on functioning of safety features, including air bag, kindly refer to the Owner's Manual.



బుధవారం మూలపేటలో గ్రీన్ ఫీల్డ్ పోర్టుకు శంకుస్థాపన సందర్భంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న సిఎం జగన్

# సిబిఐ విచారణ సక్రమమేనా?

≫ సిబిఐకి తెలుసునని అర్థమవు తోంది. నేరస్థలంలో దొరికిన వివేకానందరెడ్డి రాసిన లేఖను దాచిపెట్ట మని చెప్పడంలో నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి ప్రవర్తన అత్యంత అనుమాన స్పదంగా ఉంది. నేరం జరిగిన మొదటి క్షణంలో మరణించిన వ్యక్తి వైఎస్ వివేకానందరెడ్డి అల్లుడు నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి పోషించిన పాత్ర చాలా విచిత్రంగా,అత్యంత అనుమానాస్పదంగా ఉంది. అందరికంటే ముందుగా నేరస్థలం చేరుకున్న వివేకానందరెడ్డి పిఏ ఎం.వి. కృష్ణారెడ్డి,నేరం జరిగినప్రదేశంలో మరణించే ముందు వివేకానందరెడ్డి రాసిన లేఖను కొనుగొన్నాడు, అందులో 'నేను డ్యూటీకి త్వరగా రావాలని కోరినందుకు నా డ్రైవర్ నన్ను దారుణంగా కొట్టాడు, చాలాకష్టపడి ఈ ఉత్తరం రాశాను. డ్రైవర్ ప్రసాద్‌ని వదలొద్దు, డ్రైవర్‌ను వదిలిపెట్టవద్దు, మీ వివేకానందరెడ్డి' అని ఉంది. వెంటనే ఎం.వి. కృష్ణారెడ్డి హైదరాబాద్‌లో ఉన్న నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డికి ఫోన్ చేసి ఆ ఉత్తరం గురించి తెలియజేసి ఫోన్‌లో చదివి వినిపించారు. కానీ నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి లేఖను ఇతరులకు తెలియకుండా దాచిపెట్టమని,పోలీసులతో సహ ఎవరికీ చూపించవద్దని గట్టిగా ఆదేశించారు. ఆలాచేస్తే పోలీసుల నుంచి సమస్య వస్తుందా కృష్ణారెడ్డి భయాన్ని వ్యక్తపరచగా, తాను పులివెందులకు వచ్చిన తర్వాత ఆ లేఖసంగతి చూసుకుంటానని చెప్పాడు, అయితే ఇనయతుల్లా,వైఎస్ అవినాష్‌రెడ్డి నేరం జరిగిన ప్రదేశానికి రాకముందే ఆయన ఆదేశాలు ఎద్దల ప్రకాశ్‌ద్వారా తన ఇంటికి పంపారు. ఈ విషయం అవినాష్‌రెడ్డికి తెలిసి ఉంటే పోలీసులకు హత్య జరిగిందని సమాచారం ఇచ్చేవారు, వివేకానందరెడ్డి ఇంటి తలుపులను పోలీసులు వచ్చేవరకు మూయించి ఉండేవారు. మొత్తంగా యెర్ర గంగిరెడ్డి, అతని గ్యాంగ్ వివేకానందరెడ్డిని హత్య చేస్తారని నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డికి ముందే తెలుసునని అర్థమవుతోంది. లేఖను దాచి పెట్టడం గురించి, వివేకానందరెడ్డి రెండో వివాహం గురించి,అదే విధంగా రెండో భార్య 'షేక్ షమీమ్' వాంగ్మూలములోని సంగతులను సిబిఐ వారు తమ చార్జిషీట్లలో ఇసుమంత కూడా పేర్కొనక కోర్టుల దృష్టి నుంచి పెట్టారని తెలుస్తోంది. అప్రూవర్‌గా మారిన హంతకుడు షేక్ దస్తగిరి వాంగ్మూలాలలో పరస్పర విరుద్ధ విషయాలు ఉన్నాయి. ఇది రాజకీయ హత్య కాదని, కేవలం నోటరీ చేయించిన వీలునామాలు దొంగిలించడానికి స్వంత అల్లుడే చేయించిన హత్య అని ఆధారాల మేరకుతెలుస్తున్నాయి. నేరస్థలం నుంచి దొంగిలించిన డాక్యుమెంట్స్ బెంగుళూరు లాండ్ సెటిల్మెంట్‌కు సంబంధించినవి కావని, అవి తన రెండో భార్య,తన కుమారుని పేర వివేకానందరెడ్డి రాసిపెట్టుకున్న నోటరీ చేయించబడిన వీలునామాలే, ఉద్దేశపూర్వకంగానే సిబిఐ ఇన్వెస్టిగేషన్ దారి తప్పించిన తెలుస్తోంది. వివేకానందరెడ్డి హార్ట్ ఎటాక్ కథను వైఎస్ అవినాష్‌రెడ్డి సృష్టించారనేది పూర్తిగా అవాస్తవమని, అవినాష్‌రెడ్డికి వ్యతిరేకంగా ఎలాంటి సాక్ష్యము లేకున్నా పదే పదే నోటీసులు ఇస్తున్నారని తెలుస్తోంది. వైఎస్ వివేకానందరెడ్డి హత్యకు కుట్రదారులైన నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి, నర్రెడ్డి సునీతలు హత్య కేసు నుంచి తప్పించుకునేందుకు శంకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి,అవినాశ్‌రెడ్డి,మనోహర్‌రెడ్డిలను ఈ కేసులో ఇరికించేందుకు సిబిఐతో కలిసి కుట్ర పన్నుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అదనపు ఎస్పీ శ్రీరాంసింగ్ విచారణాధికారిగా వచ్చిన తర్వాతే ఈ కుట్ర ప్రారంభించారని, గతంలో సేకరించిన విచారణాధికారులు సేకరించిన సాక్ష్యాలు, ప్రస్తుత విచారణాధికారి వండిపెట్టిన ప్రస్తుత ప్రాసిక్యూషన్ కథనానికి పరస్పర విరుద్ధంగా ఉన్నాయి.

# విశాఖ పాలన

≫ బ్యారేజ్ వద్ద ఎత్తిపోతల పథకం పనులకు శంకుస్థాపన చేశామన్నారు. రానున్న రెండేళ్లలో శ్రీకాకుళం జిల్లా వెనుకబాటు జిల్లా నుంచి అభివృద్ధి చెందుతున్న జిల్లాగా మారనుందని సిఎం జగన్మోహన్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. అత్యధిక మత్స్యకారులు ఉన్న శ్రీకాకుళం జిల్లాలో మూలపేట పోర్టు వారి జీవితాల్లో వెలుగులు రేఖలు నింపుతుందన్నారు. గంగపుత్రుల కళ్లల్లో కాంతులు నింపడానికి రూ.366 కోట్లతో బుడగట్లపాలెంలో ఫిషింగ్‌హార్బర్, మంచినీళ్లపేటలో రూ.85 కోట్లతో ఫిష్ లాండింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసుకుంటున్నామని తెలిపారు. ఇదంతా రానున్న రెండేళ్లలో మత్స్యకారుల జీవితాలల్లో ఆనందం రాబోతుందన్నారు. మనం అధికారంలోకి రాక ముందు ఎంతో మంది ముఖ్యమంత్రులు పాలించారు. అప్పుడు ఈ తీర ప్రాంతం, మత్స్యకారులు వారికి కనబడలేదా అని సిఎం ప్రశ్నించారు. శ్రీకాకుళం జిల్లాలో ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం రూ.700 కోట్లతో కిడ్నీ రీసెర్చ్ సెంటర్‌ను జూన్‌లో పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని తెలిపారు. వచ్చే నెల 3న భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయానికి భూమిపూజ చేస్తున్నానని సిఎం ప్రకటించారు. తాను అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో ప్రతి ఇల్లు అభివృద్ధి చెందాలని దృఢ సంకల్పంతో పని చేస్తున్నామని ప్రతి అక్క చెల్లమ్మ అభివృద్ధి కోసం ఇప్పటి వరకు రెండు లక్షల ఎనిమిది వేల కోట్ల రూపాయలు నేరుగా వారి ఖాతాల్లోకి జమ చేశామన్నారు. ప్రతి ప్రాంతము అభివృద్ధి చెందాలని కమిట్‌మెంట్‌తో పని చేస్తున్నామని ఇది కొంత మంది నాయకులకు నచ్చక మీ బిడ్డపై కక్ష కట్టి పని చేస్తున్నారన్నారు. రాజకీయాలకతీతంగా ప్రతి వ్యక్తి అభివృద్ధి కోరుకునే మనం ఎప్పుడూ అబద్దాలతో ప్రజలు నమ్మించే వారికి రానున్న రోజుల్లో మీరే తగిన బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా ఆయన పిలుపు ఇచ్చారు. రానున్న యుద్ధంలో నా నమ్మకం మీరే నా ఆత్మీయులు మీరే. దేవుని దయ మీ చల్లని దీవెనలు ఉంటే ఆ దుష్ట చతుస్తం ఏమీ చేయలేదని అన్నారు. నాపైమీరు ఎలా చల్లని దీవెనలతో ఆశీర్వదించుతున్నారో అలాగే టెక్కలిలో మీ దువ్వాడ శ్రీను కూడా ఆశీర్వదించి అతనికి అండగా తోడుగా నిలవాలని సిఎం జగన్మోహన్‌రెడ్డి కోరారు. కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం, రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, పశుసంవర్ధకశాఖ మంత్రి అప్పలరాజు, జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, కిల్లి కృపారాణి, మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి లాట్కర్, ఎంపీపీ మేరుగు రాజేశ్వరి, జెడ్పీటిసి పాల వసంతరెడ్డి, వైస్ ఎంపీపీ నక్క చింతామణి, సర్పంచ్ జీరు బాబూరావు, పిలక బృందాదేవి, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# అవినాష్ నుంచి నాకు ప్రాణ హాని ఉంది

## భద్రత పెంచాలని ఎస్పీని కలిసిన అప్రూవర్ దస్తగిరి

**కడప క్రైం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వైఎస్.వివేకా హత్య కేసులో నిందితుడిగా ఉండి, అప్రూవర్‌గా మారిన దస్తగిరి తనకు సిఎం జగన్, ఆయన సోదరుడు ఎంపి అవినాష్ నుంచి ప్రాణ హాని ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ అన్బురాజన్‌ను కలిసి తనకు సెక్యూరిటీ పెంచాలని ఫిర్యాదు చేశాడు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎంపి అవినాష్‌రెడ్డి పదేపదే తనను డబ్బులకు అమ్ముడుపోయాడని ఆరోపించడం సరికాదన్నారు. డబ్బు తీసుకున్నట్లు వారునిరూపిస్తే జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానని నిరూపించలేని పక్షంలో తన పదవికి రాజీనామా చేసి జైలుకు వెళ్తారా అనిప్రశ్నించారు. వివేకా హత్య అవినాష రెడ్డి డైరెక్షన్‌లో జరిగిందని సూత్ర, పాత్రధారుడు అవినాష్ అని తన వరకు వచ్చే సరికి ఆరోపణలు చేస్తున్నారని విచారణ ఏంజరుగుతోందో అర్థం కాని పరిస్థితి ఉందంటున్నార న్నారు. తన ప్రాణానికి ముప్పువాటిల్లితే సిఎం జగన్,అవినాష్‌రెడ్డి బాధ్యత వహించాలని తెలిపారు. తనకు బందోబస్తు పెంచాలని సిబిఐ, కడప ఎస్పీ రిజిస్టర్ పోస్టు ద్వారా వినతిపత్రం పంపిస్తానని పేర్కొన్నారు.

# సిఎం జగన్ యూరప్ పర్యటనకు సిబిఐ కోర్టు అనుమతి

**విజయవాడ,ఏప్రిల్19,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి జగన్ యూరప్ వెళ్లేందుకు హైదారాబాద్ సిబిఐ కోర్టు అనుమతినిచ్చింది.కుటుంబసభ్యులతో కలిసి యూరప్ పర్యటనకు వెళ్లేందుకు అనుమతి నివ్వాలని కోరుతూ ఈ నెల 10న జగన్ సిబిఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేసారు.అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లరాదన్న బెయిల్ షరతులు సడలించి అనుమతించాలని పిటిషన్‌లో కోరారు. జగన్ పిటిషన్‌పై ఈ నెల 17న సీబీఐ కౌంటర్ దాఖలు చేసింది.దీనిపై మంగళవారం వాదనలు ముగిసాయి. దీంతో ఈ నెల 21 నుంచి 29 వరకు యూరప్ పర్యటనకు వెళ్ళేందుకు సీఎం జగన్‌కు సీబీఐ కోర్టు అనుమతినిచ్చింది.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:19/04/23

DAY - SINGAM SERIES Dr No:183
1st Prize Rs.100000/- 389895
2nd Prize Rs.7000/- 64681
3rd Prize Rs.3500/-
00568 13404 24420 46929 48037
72320 79104 84798 86776 93347
4th Prize Rs.200/-
1120 2860 2986 5134 5281 5543 6056
6741 7320 9860
5th Prize Rs.100/-
1290 3478 5137 5780 5979 8204 8723
8761 9265 9367
6th Prize Rs.50/-
0007 1673 2772 4225 5934 7043 9244
0010 1683 2830 4270 6065 7063 9255
0309 1716 2894 4661 6113 7462 9263
0408 1812 2956 4827 6403 7825 9325
0564 1892 3113 4987 6620 8184 9338
0745 1916 3195 4989 6704 8186 9433
0793 1925 3243 5074 6740 8201 9542
1081 2239 3618 5188 6766 8399 9639
1095 2244 3853 5198 6774 8470 9765
1158 2473 3887 5311 6784 8482 9944
1160 2548 3924 5335 6860 8527
1440 2574 3971 5435 6938 8726
1578 2733 3987 5465 6978 9009
1600 2750 4005 5742 6986 9186
1630 2763 4167 5891 7003 9234

DAY - KUIL SERIES Dr No:183
1st Prize Rs.100000/- 154738
2nd Prize Rs.7000/- 15083
3rd Prize Rs.3500/-
08064 17490 32221 55668 55893
74873 86058 88970 89556 97830
4th Prize Rs.200/-
0636 0904 0927 1889 2432 4077 6003
7166 7603 7689
5th Prize Rs.100/-
0563 1360 1402 1730 4383 5421 5936
6532 7205 9243
6th Prize Rs.50/-
0127 1472 2923 5125 6590 7834 8891
0218 1566 2990 5129 6736 7845 8979
0229 1932 3155 5162 6824 8091 9058
0440 2014 3299 5178 6836 8248 9063
0477 2101 3493 5397 7032 8298 9513
0540 2127 3648 5430 7043 8324 9587
0626 2129 3657 5531 7122 8411 9716
0756 2216 3662 5607 7196 8441 9727
0769 2309 4009 5621 7221 8547 9811
0939 2338 4163 5894 7275 8552 9832
1001 2359 4280 6025 7436 8565
1062 2656 4688 6041 7471 8671
1233 2667 4702 6160 7504 8718
1259 2784 4953 6438 7567 8804
1292 2855 4987 6500 7768 8825

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:19/04/23

DAY - ROSA SERIES Dr No:183
1st Prize Rs.100000/- 551356
2nd Prize Rs.7000/- 34024
3rd Prize Rs.3500/-
05077 07913 11787 20568 23578
32966 44599 47278 84620 86254
4th Prize Rs.200/-
0536 0751 1559 2228 2683 3004 4576
7049 8819 9577
5th Prize Rs.100/-
0228 0235 0678 2350 3435 3925 4450
5326 7249 7687
6th Prize Rs.50/-
0289 1846 3151 4980 6598 7905 9196
0379 1864 3442 5039 6723 8060 9406
0382 1869 3532 5190 6818 8124 9460
0399 1906 3736 5219 6854 8235 9478
0458 2263 4096 5323 6868 8365 9542
0651 2302 4277 5334 7156 8497 9724
0982 2547 4389 5467 7218 8606 9799
1205 2727 4458 5621 7349 8608 9807
1329 2793 4459 5778 7532 8637 9854
1365 2848 4532 5833 7605 8670 9970
1421 2895 4698 6035 7644 8804
1564 2961 4891 6448 7723 8852
1668 3046 4893 6483 7757 8960
1727 3122 4898 6527 7861 8992
1845 3128 4950 6559 7867 9030

DAY - DEAR SERIES Dr No:183
1st Prize Rs.100000/- 876249
2nd Prize Rs.7000/- 59265
3rd Prize Rs.3500/-
12236 12626 17325 35646 35946
61468 88262 91649 97373 98600
4th Prize Rs.200/-
0881 1655 2012 3419 4111 6157 6729
7738 8544 9273
5th Prize Rs.100/-
0194 1180 2472 2704 3915 4004 5274
5304 7382 8708
6th Prize Rs.50/-
0104 1540 2839 4377 5558 7389 9176
0157 1613 2894 4428 5585 7473 9197
0251 1736 2901 4479 5901 7577 9378
0319 1831 3162 4681 6207 7618 9396
0372 1924 3194 4734 6222 7693 9407
0491 1969 3243 4853 6335 7809 9488
0693 1992 3280 4863 6656 7815 9618
0982 2029 3453 4942 6743 8052 9688
1016 2088 3644 4986 6790 8235 9771
1018 2104 3739 5050 6866 8360 9950
1163 2418 3875 5132 6930 8523
1270 2612 3938 5156 7044 8665
1339 2618 3984 5333 7126 8682
1465 2679 4252 5359 7342 8815
1537 2700 4283 5465 7347 8836

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:19/04/23

DAY - THANGAM SERIES Dr No:183
1st Prize Rs.100000/- 484122
2nd Prize Rs.7000/- 55517
3rd Prize Rs.3500/-
01667 02102 16623 40237 42540
47630 52635 55265 63416 98933
4th Prize Rs.200/-
1208 1612 1656 2482 3862 3941 5994
6256 6836 7557
5th Prize Rs.100/-
1790 3079 3359 4524 4856 5752 5990
7523 8013 8568
6th Prize Rs.50/-
0043 1133 3535 4864 7007 7795 8936
0142 1317 3679 4964 7022 8003 8976
0275 1350 3788 5042 7242 8070 9137
0316 1370 3962 5296 7243 8139 9217
0354 1398 3979 5722 7274 8141 9365
0359 1399 4065 5819 7378 8184 9568
0444 2525 4128 5941 7379 8229 9635
0560 2644 4233 6216 7395 8370 9684
0591 3034 4263 6234 7438 8494 9687
0641 3207 4503 6300 7533 8543 9903
0696 3273 4514 6304 7578 8606
0791 3358 4543 6479 7605 8609
0882 3408 4609 6612 7636 8764
0900 3482 4652 6946 7656 8780
0903 3516 4828 6985 7768 8824

DAY - VAIRAM SERIES Dr No:42
1st Prize Rs.50000/- 375874
2nd Prize Rs.7000/- 29924
3rd Prize Rs.3500/-
00593 04287 06846 07747 10336
27567 49534 76853 92381 96762
4th Prize Rs.200/-
0542 1578 2799 3598 4734 5629 7085
7373 8289 9245
5th Prize Rs.100/-
1094 2699 2757 3000 3122 5487 6116
8447 8774 9167
6th Prize Rs.50/-
0026 0965 2228 3303 5413 7080 8492
0028 1039 2357 3425 5641 7084 8620
0081 1099 2580 3501 5724 7327 8657
0142 1297 2584 4018 5772 7351 8671
0342 1316 2644 4041 5869 7360 9081
0441 1342 2715 4213 5901 7393 9112
0522 1383 2741 4263 5976 7468 9370
0658 1417 2774 4342 6186 7607 9653
0694 1427 2856 4344 6272 7641 9886
0719 1704 2859 4425 6320 7703 9899
0725 1720 2888 4543 6627 7898
0728 1901 2912 4591 6694 8011
0785 1925 2950 4770 6755 8167
0855 2047 2994 4829 6911 8179
0916 2088 3295 5145 6930 8341

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:19/04/23

DAY - NALLANERAM SERIES Dr No:183
1st Prize Rs.50000/- 554707
2nd Prize Rs.7000/- 76024
3rd Prize Rs.3500/-
00835 02869 40042 40112 59976
61506 72537 74516 94363 96384
4th Prize Rs.200/-
1657 2462 2969 3757 3986 4386 4506
6026 7228 9137
5th Prize Rs.100/-
0809 1090 1222 1955 3143 3818 5240
5965 6122 9275
6th Prize Rs.50/-
0203 1150 2177 3458 5320 6615 8774
0265 1227 2204 3547 5342 7186 8825
0287 1236 2321 3566 5367 7319 8869
0529 1325 2353 3769 5372 7346 9061
0594 1336 2417 3831 5542 7388 9189
0679 1484 2493 3958 5557 7413 9298
0719 1489 2541 3989 5718 7546 9347
0832 1666 2563 4153 5730 7607 9402
0840 1881 2591 4303 5763 7782 9632
0879 1921 2683 4318 5865 7833 9714
0943 1964 2820 4828 5875 8418
1024 2013 2843 4874 5900 8465
1030 2078 3166 4895 6259 8741
1050 2112 3258 4909 6294 8752
1102 2172 3447 5164 6451 8758

DAY - MANI SERIES Dr No:42
1st Prize Rs.50000/- 791999
2nd Prize Rs.7000/- 74378
3rd Prize Rs.3500/-
34648 37064 41680 43502 43550
53144 54847 61273 73898 88886
4th Prize Rs.200/-
1562 2063 3042 3815 5135 5190 7938
8092 8889 9987
5th Prize Rs.100/-
1773 2058 4243 4289 4986 5388 6991
7728 7800 8638
6th Prize Rs.50/-
0047 1502 2970 4347 6613 7953 9358
0119 1524 3049 4354 6687 8241 9377
0139 1557 3065 4406 6688 8246 9580
0186 1612 3157 4462 6940 8342 9609
0187 1664 3365 4549 7206 8450 9619
0412 1703 3376 4657 7268 8480 9742
0446 1836 3395 4799 7342 8594 9758
0497 2068 3719 4881 7384 8864 9864
0588 2108 3721 4982 7419 8887 9877
0592 2126 3730 5154 7590 9005 9941
0772 2351 3927 5907 7713 9102
0818 2590 4095 6040 7876 9109
0954 2596 4101 6064 7888 9233
1171 2656 4177 6257 7898 9235
1253 2751 4329 6425 7940 9266

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:19/04/23

DAY - KUMARAN SERIES Dr No:183
1st Prize Rs.50000/- 332707
2nd Prize Rs.7000/- 57104
3rd Prize Rs.3500/-
01824 03340 17696 23365 24170
26891 36209 54400 57352 82880
4th Prize Rs.200/-
0733 1697 2661 4036 5426 6919 7554
7597 7970 8535
5th Prize Rs.100/-
0390 1890 3143 3762 4409 5724 5833
7188 7899 9935
6th Prize Rs.50/-
0052 1731 2795 4480 6153 7225 9149
0073 1776 3049 4610 6194 7523 9150
0275 1779 3119 4966 6236 7529 9203
0315 1820 3146 5223 6251 7543 9241
0418 1969 3163 5318 6302 7611 9300
0585 2010 3220 5328 6305 7655 9461
0658 2034 3238 5373 6513 7807 9701
0743 2238 3500 5433 6579 8115 9760
0767 2259 3761 5540 6707 8303 9864
0804 2312 3913 5698 6789 8449 9994
1120 2427 4126 5799 6807 8457
1122 2468 4168 5992 7022 8678
1220 2472 4365 5998 7024 8917
1265 2616 4391 6007 7086 9094
1565 2751 4441 6138 7146 9125

DAY - VISHNU SERIES Dr No:183
1st Prize Rs.50000/- 736205
2nd Prize Rs.7000/- 46343
3rd Prize Rs.3500/-
19155 28120 32163 52709 55227
61947 71273 71863 87211 95657
4th Prize Rs.200/-
1392 4043 4702 4866 5120 5918 6761
8606 8659 9562
5th Prize Rs.100/-
2045 4738 5467 5544 5586 5827 6080
6320 7912 8836
6th Prize Rs.50/-
0155 1311 3263 4472 5727 6905 8759
0401 1321 3282 4489 5955 6909 8764
0406 1679 3300 4589 5978 7274 8771
0503 1728 3326 4745 5995 7297 8862
0556 1946 3583 4880 6062 7310 9025
0566 2009 3673 5028 6209 7479 9135
0802 2527 3795 5075 6262 7530 9223
0827 2541 3818 5241 6282 7779 9563
0941 2721 3892 5378 6296 7870 9685
0945 2798 4056 5441 6415 7911 9804
0989 2933 4180 5459 6440 8232
1010 2982 4223 5557 6539 8262
1049 3106 4307 5570 6696 8331
1147 3132 4403 5695 6699 8621
1257 3232 4430 5726 6715 8653

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:19/04/23

SWARNALAXMI SERIES Dr No:183
1st Prize Rs.50000/- 843631
2nd Prize Rs.7000/- 65964
3rd Prize Rs.3500/-
19917 21785 32519 43101 43867
54601 65333 76743 87218 98378
4th Prize Rs.200/-
1633 3926 4109 4185 4366 6647 7140
8248 8418 9332
5th Prize Rs.100/-
2059 3302 4172 4399 5117 5850 6007
7739 8461 9235
6th Prize Rs.50/-
0180 1773 3256 5656 6592 7686 8982
0396 1954 3516 5679 6690 7724 9111
0551 2152 3647 5740 6779 7862 9311
0584 2217 3666 5745 6844 7890 9490
0640 2429 3673 5779 6876 7895 9504
0757 2482 3925 5810 6887 7971 9614
0853 2526 4144 5921 6923 7980 9638
0948 2640 4150 6092 6933 8068 9676
0995 2732 4198 6141 7102 8289 9785
1048 2758 4625 6213 7120 8442 9875
1257 2771 4906 6223 7241 8517
1367 2782 5291 6247 7266 8776
1500 2823 5355 6442 7339 8824
1654 3122 5523 6516 7402 8867
1684 3244 5654 6540 7588 8890

DAY - LION SERIES Dr No:42
1st Prize Rs.50000/- 475949
2nd Prize Rs.7000/- 29430
3rd Prize Rs.3500/-
18345 29202 31452 31771 42312
53921 64217 75412 86515 97270
4th Prize Rs.200/-
0514 0959 1153 1836 3186 3280 7111
7804 8303 9465
5th Prize Rs.100/-
3253 3377 4423 5030 5108 6240 7893
7937 8926 9320
6th Prize Rs.50/-
0026 1256 2605 4265 5544 6882 9173
0084 1329 2637 4281 5589 6946 9176
0132 1542 2898 4291 5798 7216 9197
0247 1597 2913 4456 5835 7328 9259
0258 1934 3101 4672 5857 7616 9274
0306 2018 3115 4708 5917 7628 9593
0324 2029 3151 5038 5950 8075 9614
0369 2031 3196 5070 5984 8086 9839
0650 2060 3222 5127 6094 8088 9864
0696 2090 3226 5189 6097 8210 9996
0722 2244 3265 5210 6130 8369
0733 2262 3681 5434 6227 8563
0874 2409 3726 5490 6284 8650
0888 2481 4159 5495 6558 9045
0910 2510 4177 5535 6602 9110



బుధవారం అమలాపురం పట్టణంలోని షాదీఖానాలో ముస్లిం సోదరుల ఇఫ్తార్ విందులో మంత్రి విశ్వరూప్

# పవిత్ర రంజాన్ ఐక్యతకు నిదర్శనం

## మంత్రి విశ్వరూప్

**అమలాపురం, ఏప్రిల్ 19, (ప్రభాతవార్త):** పవిత్రమైన రంజాన్ ఐక్యతకు నిదర్శనమని, అందరూ సోదరభావంతో ఐకమత్యంతో కలిసి మెలిసి ఉండాలని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పేర్కొన్నారు. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణంలోని షాదీఖానాలో ముస్లిం సోదరుల ఇఫ్తార్ విందులో మంత్రి విశ్వరూప్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులంతా ఉదయం నుండిఎంతోదీక్షతో ఉంటూ అల్లానిప్రార్థిస్తూ ఉంటారని అన్నారు. ఈ సందర్భంగా రంజాన్ పవిత్రతను ఆయనకొనియాడారు. ముస్లిం ప్రజల విశిష్టమైన ఈ మాసం ఎంతో పవిత్ర మైన దని అన్నారు. అమలాపురంలో ఎప్పుడూ విభేదాలు లేకుండా సోదరభావంతో ఉండటం జరుగుతోందని, ఒకరి కొకరు గౌరవించడం వారిఅనుబంధాన్ని చాటుతోందన్నారు. ముందుగా ముస్లింపెద్దలతో కలిసి ప్రార్థనలతో మంత్రి పాల్గొన్నారు. ఇందులో ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యన్నారాయణరావు, బొమ్మి ఇజ్రాయెల్, మున్సిపల్ చైర్మన్ రెడ్డి నాగేంద్రమణి, వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్, నాయకులు సంసాని బులినాని, మట్టపర్తి నాగేంద్ర, వంటెద్దు వెంకన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో మంత్రి చెల్లుబోయిన

**రాజమహేంద్రవరం, ఏప్రిల్ 19, (ప్రభాతవార్త):** స్థానిక ఆర్ట్స్ కళాశాల రోడ్డు మంజీరా కన్వెన్షన్ హాల్‌లో ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించారు. ఎపి ప్రభుత్వం, జిల్లా మైనారిటీస్ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ, ఎంపి మార్గాని భరత్‌రామ్, రుడా చైర్‌పర్సన్ మేడపాటి షర్మిళారెడ్డి, రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, తదితరులు హాజరయ్యారు. అనంతరం మైనారిటీ వైఎస్సార్‌సిపి నేతలతో కలిసి అల్లాని ప్రార్థించారు. అనంతరం వారితో కలిసి ఇఫ్తార్ విందులో అంతా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా జడ్పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే తలారి వెంకటరావు, జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత,మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ కె.దినేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఒక్కరోజులోనే 10వేలు దాటిన కరోనా కేసులు

## మరో 27 మంది మృతి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:** దేశంలో కరోనా కొత్తకేసులు మళ్లీ పదివేలు దాటి నమోదయ్యాయి. గడచిన రెండు రోజులుగా పదివేల లోపే నమోదయిన కొత్త కరోనాకేసులు గడచిన 24 గంటల్లో చూస్తే పదివేలకుపైబడి నమోదయినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ బులిటెన్ విడుదలచేసింది. గత 24గంటల్లో 10, 542 కొత్తకేసులు నమోదయ్యాయి. అలాగే 27 మంది చనిపోయారు. ముందురోజు 7633 మందికి నిర్ధారణ అయిన కేసులు ఇపుడు క్రమేపీ పెరుగుతున్నాయి. దీనితో క్రియాశీలకేసులు 63, 562కి పెరిగాయి. క్రియాశీలకేసులు మొత్తం బాధితుల్లో 0.14శాతంగా ఉన్నట్లు ఆరోగ్యశాఖ వెల్లడించింది. ఇక 27 కొత్తమరణాలతో భారత్‌లో కరోనా మృతులు 5,31,190కి పెరిగాయి. ఇక జాతీయ స్థాయిలో మొత్తం 4.42,50,649 మంది కోలుకున్నట్లు తేలింది. కరోనా రికవరీ రేటు 98.67శాతం ఉంటే మరణాలుకూడా 1.18శాతంగా ఉన్నాయి. రోజువారి పాజిటివిటీరేటు 4.39శాతంగాఉంది. వారం ప్రాతిపదికనచూస్తే 5.14శాతంగా నిలిచింది. ఇప్పటివరకూ 220.66 కోట్లడోసుల కరోనా టీకాలు వేసామని కేంద్రం ప్రకటించింది. అలాగే 92.46 కోట్లమందికి పరీక్షలు నిర్వహించామని, గత 24 గంటల్లోనే 2,40,014 మందికి పరీక్షలు నిర్వహిస్తే 10,542 మందికివైరస్ ఉన్నట్లు నిర్ధారణ అయిందని వెల్లడించింది. కాగా కరోనా దేశంలోని పదిరాష్ట్రాల్లోనే ఎక్కువగా సోకుతు న్నది. మహారాష్ట్ర, ఢిల్లీ, కేరళ,హర్యానా, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో కొత్తకేసులు ఎక్కువగా ఉన్నట్లు తేలింది.

# చైనాను అధిగమిస్తున్న భారత్

≫ అగ్రస్థానంలో నిలవలేదు. కానీ తాజాగా 142.86 కోట్ల జనాభాను చేరుకోవడం ద్వారా భారత్ ఈ లిస్టులో అగ్రస్థానం సాధించింది. అదే సమయంలో 1960 తర్వాత చైనా జనాభాలో భారీగా పతనం చోటు చేసుకోవడం కూడా భారత్‌కు కలిసి వచ్చింది. చైనా మాజీ అధినేత మావో జెడాంగ్ వినాశకర వ్యవసాయ విధానాల కారణంగా ఆ దేశ జనాభాలో తొలిసారిగా భారీగా తగ్గుదల నమోదైంది. మరోవైపు చైనాలో జననాల రేటు పడిపోవడం, దాని శ్రామిక శక్తి వయస్సు తగ్గిపోవడం కూడా జనాభా క్షీణతకు కారణమైందని చెబుతున్నారు. దీంతో చైనాలో అనేక ప్రాంతాలు జననాల రేటును పెంచే ప్రణాళికలను కూడా ప్రకటించాయి. కానీ ఈ ప్రయత్నాలతో జనాభా పెరుగుదల మాత్రం చేయలేకపోయారు. మరోవైపు భారత్‌లో 2011 నుంచి జనాభా లెక్కలు గణించకపోవడంతో మన జనాభా ఎంత అనేది అధికారికంగా లెక్కించలేదు. వాస్తవానికి పదేళ్ల కోసారి చేసే జనగణనకు ఈసారి కరోనా కారణంగా అవాంతరాలు ఎదురయ్యాయి. కరోనా తగ్గినా ఇంకా జనాభా లెక్కల ప్రక్రియ ప్రారంభం కాలేదు. ఈ యేడాది మధ్యలో దాదాపు 3 మిలియన్ల మందితో చైనాను అధిగమించి ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా భారత్ అవతరిస్తుందని ఐక్యరాజ్యసమితి విడుదల చేసిన డేటా వెల్లడించింది. దీంతో భారత్ ఇకపై ప్రపంచంలో బలమైన శక్తితో పాటు జనాభాలోనూ టాప్‌లో నిలిచినట్లయింది. ఈ ఏడాదిమధ్యలోనే చైనాకంటే భారత్‌లో 2.9 మిలియన్ల జనాభా పెరుగుతారని అంచనావేసింది. చైనాలో ప్రస్తుతం 1.4257 బిలియన్ల జనాభా ఉంది. అదేసమయంలో భారత్ 1.4286 బిలియన్లకు ఈ ఏడాదిమధ్యస్తంలో చేరడంతద్వారా ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న దేశంగా మారుతుందని ఐక్యరాజ్యసమితి క్రటించింది. ఆసియా దేశాలు ప్రపంచ జనాభాలో మూడోవంతు జనాభాతో ఉన్నాయి. గడచిన 70 ఏళ్లుగా ఇదే స్థాయి కొనసాగుతోంది. చైనా జననాల రేటు ఇటీవలికాలంలో భారీగా తగ్గింది. గత1961తర్వాత మొట్టమొదటిసారి గత ఏడాది భారీగా తగ్గినట్లు ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. భారత్‌లో పదేళ్లకోసారి నిర్వహించాల్సిన జనాభా సర్వే కొవిడ్ కారణంగా రద్దుచేసారు.

ఆ తర్వాత 2022కి వాయిదాపడింది. ఇపుడు 2024లో జనాభా గణన నిర్వహించాలనినిర్ణయించారు. సమితి జనాభా అంచనాలవిభాగం చీఫ్ పాట్రిక్ గెర్లాడ్ మాట్లాడుతూ భారత్ ఈమధ్యస్తంలోనేచైనాను అధిగమిస్తుందని చెప్పారు. ఈ ఏడాది నవంబరునాటికి ప్రపంచ జనాభా 800 కోట్లకెఉ దాటుతుంది. అయితే ఈ వృద్ధి శరవేగంగా మాత్రం లేదని నిపుణులు అంచనావేస్తున్నారు. 1950నుంచి మందగమనంతోనే జనాభా వృద్ధి ఉందని వెల్లడి అయింది. భారత్, చైనాలు రెండూ కూడా వాటి జననాల రేటు పరంగా ఎంతో తక్కువగా ఉన్నాయి. వచ్చే ఏడాదికూడా జననాల రేటు క్షీణత వల్ల జనాభాపరంగా తక్కువ ఉంటుందని అంచనా. 2016లో అమలుచేసిన ఒకే కుటుంబం ఒకే సంతానం అన్న విధానానిన రద్దుచేసి ఇపుడు ఇద్దరుముగ్గురు పిల్లలున్నవారికి ప్రోత్సాహకాలు కూడాప్రకటిస్తోంది. జీవన వ్యయాలు పెరుగుతుండటంతో ఉద్యోగాల్లో మహిళలు అత్యధికశాతం పాల్గొంటున్నందున వారు పిన్నవయసులోనే సంతానానికి విముఖత చూపిస్తున్నారు.

భారత్‌లోకూడా ఇటీవలి దశాబ్దాల్లో జననాలు క్షీణించాయి. ప్రతి మహిళకు 5.7 జననాలున్న రేటు ఇపుడు 2.2జననాలకు క్షీణించింది. జనాభా పెరుగుదలకు, గర్భందాల్చేందుకు, సంతానోత్పత్తిని పెంచుకునేందుకు విముఖత చూపించడానికి ప్రధాన కారణం ఆర్థిక సమస్యలేనని ఐక్యరాజ్యసమితి వెల్లడించింది. జనాభాలో చైనాను అధిగమించడం పెద్ద ఆందోళన చెందాల్సిన అంశంఏమీ కాదని సమితి ప్రతినిధులే చెపుతున్నారు. ఇదొక ప్రగతికి నిదర్శనమని, అభివృద్ధి,ప్రజల వ్యక్తిగత ఆకాంక్షలు, హక్కులు, వంటివాటికి నిదర్శనమని సమితి నివేదిక స్పష్టంచేస్తోంది.

# గాలిజనార్ధన్‌రెడ్డికి సుప్రీంలో చుక్కెదురు

**బెంగళూరు, ఏప్రిల్ 19:** కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్థన్‌రెడ్డి సొంతంగా కల్యాణ రాజ్యప్రగతిపక్ష పార్టీని స్థాపించిన సంగతి తెలిసిందే. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఆయన పార్టీ పోటీచేస్తోంది. రోవైపు అక్రమ మైనింగ్‌కేసులో నిందితుడిగా ఉన్న ఆయన బెయిల్‌పై ఇపుడు బయటకు వచ్చారు. అయితే బళ్లారికి వెళ్లకూడదనే బెయిల్‌షరతు ఆయనకు ఉంది. ఈనేపథ్యంలో బెయిల్ షరతులను సడలించాలంటూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనను బళ్లారికి వెళ్లేందుకు అనుమతించాలని సుప్రీంను ఆయన కోరారు. ఈ పిటిషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు బెయిల్ నిబంధనలను సడలించడం కుదరదని స్పష్టంచేసింది. అక్రమ మైనింగ్‌కేసులో జనార్థన్‌రెడ్డితోపాటు మరో తొమ్మిదిమందిపై సిబిఐ కేసులు నమోదుచేసింది. 2011 సెప్టెంబరులో ఆయన్ను సిబిఐ అరెస్టుచేసింది. తర్వాత జైలుజీవితం గడిపిన జనార్థన్‌రెడ్డి బెయిల్‌పై విడుదలయ్యారు.

## వారం - వర్జ్యం

20-4-2023 గురువారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
చైత్ర మాసం, కృష్ణ పక్షం, కార్తె అశ్వని
అమావాస్య ఉ.09-37; అశ్వని రా.11-21
వర్జ్యం రా.07-25 ల 08-59
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** విద్యార్థులకు అధిక శ్రమ. ఉద్యోగులకు ఆర్థికంగా బాగుంటుంది.

**వృషభం:** గృహ సౌఖ్యం. ఆరోగ్య సమస్యలుంటాయి. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

**మిథునం:** ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది. వృత్తి వ్యాపారులకు సామాన్యం.

**కర్కాటకం:** శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**సింహం:** ఆర్థిక ఇబ్బందులను అధికమిస్తారు.బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**కన్య:** మానసిక ప్రశాంతత లభిస్తుంది. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**తుల:** సాహిత్య సభల్లో పాల్గొంటారు. విద్యార్థులకు పోటీ పరీక్షల్లో విజయం.

**వృశ్చికం:** ఉద్యోగులకు పనివత్తిడి వుంటుంది. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**ధనుస్సు:** విలువైన వస్త్రాభరణాలు కొనుగోలు. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**మకరం:** రుణాలు తీర్చి మానసిక ప్రశాంతత పొందుతారు. చర్చలు ఫలిస్తాయి.

**కుంభం:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**మీనం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. మానసిక సంఘర్షణకు లోనవుతారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# శ్రీవారి దర్శనం, సేవా టిక్కెట్ల క్యాలెండర్ విడుదల

## నేటి నుంచి ఆన్‌లైన్‌లో జులై నెల సేవా టిక్కెట్లు

### వరుసగా భక్తులకు దర్శన టిక్కెట్ల బుకింగ్‌కు అవకాశం



**తిరుమల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** దేశ విదేశాల్లోని భక్తుల సౌలభ్యంకోసం తిరుమల తిరుపతి దేవస్థానం ఆపదమొక్కులవాడు... అనాథ రక్షకుడు వేంకటేశ్వరస్వామి దర్శనార్థం ఆన్‌లైన్‌లో విడుదల చేసే ఆర్జితసేవలు, లక్కీడిప్, అంగప్రదక్షణ, వర్చువల్‌సేవ,ప్రత్యేక దర్శనాలు కోటా క్యాలండర్‌ను విడుదల చేసింది. ఇది వరకు టిటిడి జారీచేస్తున్న ఈ దర్శనాల టిక్కెట్లు, టోకెన్ల కోసం భక్తులు ఎదురుచూసేవారు. అంతేగాక ఈ తేదీలు తెలియక తికమకపడి టిక్కెట్లు అందుకోని పరిస్థితి వచ్చేది. ఈసారి అందుకు భిన్నంగా టిటిడి విడుదల చేసే దర్శనాల టిక్కెట్లు, టోకెన్లు తేదీలు భక్తులకు అర్థమయ్యేలా క్యాలండర్ విడుదలైంది. ఆర్జితసేవలకు సంబంధించి రానున్న జులైనెల కోటా టిక్కెట్లను ఆన్‌లైన్‌లో గురువారం 20వతేదీ ఉదయం 10గంటలకు టిటిడి విడుదల చేస్తుంది. ఈ సేవా టిక్కెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం ఈనెల 22వతేదీ ఉదయం 10గంటల వరకు ఆన్‌లైన్‌లో భక్తులు నమోదు చేసుకునే సదుపాయం కలుగుతుంది అదేరోజు మధ్యాహ్నం 12గంటలకు లక్కీ డిప్‌లో టిక్కెట్లు విడుదలవుతాయి. ఈ టిక్కెట్లు పొందిన భక్తులు నగదు చెల్లించి ఖరారుచేసుకోవాలి.

అలాగే రోజువారీగా జులైనెలకు సంబం ధించి కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవా టిక్కెట్లు కోటాను 20వతేదీ ఉదయం 11.30గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు.

**శ్రీవాణి బ్రేక్ ఆన్‌లైన్ కోటా:** శ్రీవాణి ట్రస్ట్‌క్రింద విఐపి బ్రేక్ దర్శనాలకు సంబంధించి జులైనెల కోటాను 20వతేదీ గురువారం మధ్యాహ్నం 3 గంటలకు టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేస్తుంది.

**21న అంగప్రదక్షణ టోకెన్లు:** ఏడుకొండల వెంకన్నను భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా వేకువజామున 2.30గంటలకు తడిబట్టలతో పవిత్రంగా భక్తితో అంగప్రదక్షణ చేస్తారు. జులైనెలకు సంబంధించి ఈ ఉచిత టోకెన్లను ఏప్రిల్ 21న శుక్రవారం ఉదయం 10గంటలకు టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేచనుంది.

**వృద్ధులు,దివ్యాంగుల దర్శనం కోటా:** ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో అన్ని దర్శనాల క్యూలైన్లను ఆపివేసి ప్రత్యేకంగా ఎలాంటి ఒత్తిడి లేకుండా టిటిడి అమలుచేస్తున్న ప్రత్యేక దర్శనాల కోటాలో వృద్ధులు, దివ్యాంగుల దర్శన టోకెన్లను మేనెలకు సంబంధించి 21న శుక్రవారం మధ్యాహ్నం 3గంటలకు విడుదల చేస్తున్నారు.

**24న వర్చువల్ సేవా టిక్కెట్లు:** వర్చువల్ సేవలు, వాటి దర్శనస్లాట్లకు సంబంధించి మేనెల కోటాను ఈనెల 24వతేదీ ఉదయం 10గంటలకు, జూన్‌నెల కోటాను 24వతేదీ మధ్యాహ్నం 3గంటలకు విడుదల చేస్తారు.

**25న రూ.300 ఎస్ఇడి టిక్కెట్లు:** దేశంలోని అనేక ప్రాంతాలనుంచి అధికశాతంమంది భక్తులు బుక్‌చేసుకునే ప్రత్యేక ప్రవేశ దర్శనాలు (ఎస్ఇడి)కోటాను 25వతేదీ మంగళవారం ఉదయం 10గంటలకు టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేస్తుంది. ఈ కోటాను వేసవిసెలవుల దృష్ట్యా టిక్కెట్లు కుదించే అవకాశం ఉంది. ప్రస్తుతం రోజుకు 25వేల వరకు టిక్కెట్లు జారీచేస్తారు.

**గదులకోసం 26,27న బుకింగ్:** తిరుమలకు వచ్చేభక్తులు ముందుగానే తమ వసతికి సంబంధించి ఆన్‌లైన్‌లో అడ్వాన్స్ బుకింగ్ క్రింద గదులు బుక్‌చేసుకునే సదూపాయం ఉంది. మే నెలకు సంబంధించి తిరుమలలో గదుల కోటాను 26వతేదీ బుధవారం ఉదయం 10గంట లకు, తిరుపతిలో గదుల కోటకు 27వతేదీ గురు వారం ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లోవిడుదల చేస్తారు. గోవిందుని భక్తులు ఈ సమాచారం తెలుసుకుని తమ దర్శనాలు, వసతి సౌకర్యం ముందుగానే బుక్‌చేసుకుని రావాలని టిటిడి విజ్ఞప్తి చేసింది.

## కమర్షియల్ ప్రయోగానికి

# అంతా రెడీ

## 22న నింగికి ఎగరనున్న పిఎస్ఎల్వి సి-55 రాకెట్

## సిరీస్‌లో ఇది 57వ ప్రయోగం



**శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** అంతరిక్ష ప్రయోగాలలో భారత శాస్త్రవేత్తలకు పలుమార్లు గఘన కీర్తి సాధించిపెట్టిన పిఎస్ఎల్వి రాకెట్ మరోసారి గగనతలానికి గురిపెట్టి ఉంది. ఈ నెల 22న మధ్యాహ్నం 2.19 గంటలకు పిఎస్ఎల్వి సి-55 పేరుతో శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి ప్రయోగించనున్నారు. సింగపూర్‌కు చెందిన టెల్ ఇఓఎస్-02 ఉపగ్రహాన్ని ఈ రాకెట్ అంతరిక్షానికి మోసుకెళ్లనుంది. ఇందుకు సంబంధించి సింగపూర్ దేశ శాస్త్రవేత్తలు గత కొన్నిరోజులుగా షార్‌లోనే ఉండి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. ఈ సారి రాకెట్ నిర్మాణ దశలను కొత్త అనుసంధాన భవనంలో సిద్ధం చేసిన కారణంగా ప్రయోగానికి కొంత సమయం తీసుకున్నారు. ఈ కారణం చేత ఈ రాకెట్‌ను సరికొత్త ప్రయోగంగా ఇస్రో అభివర్ణిస్తోంది. ఇక నుంచి వడివడిగా పిఎస్ఎల్వి రాకెట్లను ప్రయోగించడానికి మార్గం చూపించే ఈ రాకెట్ ప్రయోగ విజయం కోసం శాస్త్రవేత్తలు తుది ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే రెండుచోట్ల అనుసంధానం పనులు పూర్తి చేసుకున్న పిఎస్ఎల్వి రాకెట్ ఉపగ్రహం కాకుండా ప్రయోగ సమయంలో 321 టన్నుల బరువు కలిగి ఉంది. 44.4 మీటర్ల పొడవుతో నాలుగు దశలతో దీన్ని నిర్మించారు. పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో ఇది 57వ ప్రయోగం. వరుస విజయాలతో స్వదేశీ, విదేశీ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టడం ద్వారా పిఎస్ఎల్విలు ఇప్పటికే మనకు వాణిజ్య లాభాలు తెచ్చిపెట్టి ఉన్నాయి. ఆ కోవలో పిఎస్ఎల్వి సి-55 కూడా చేరుతుందని శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు. అన్నీ అనుకూలిస్తే శుక్రవారం నుంచి షార్‌లో కౌంట్‌డౌన్ ప్రారంభించనున్నారు. శనివారం మిట్టమధ్యాహ్నం ప్రయోగం జరగనుంది. సందర్శకులను కూడా అనుమతిస్తున్నారు. షార్‌లోని విజిటర్స్ గ్యాలరీ నుంచి ఈ రాకెట్ ప్రయోగాన్ని వేలమంది వీక్షించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆధ్వర్యంలో ఈ రాకెట్ ప్రయోగం జరగనుండగా షార్ డైరెక్టర్ ఎ.రాజరాజన్‌తో పాటు సీనియర్ శాస్త్రవేత్తలు, వివిధ ఇస్రో కేంద్రాల డైరెక్టర్లు షార్‌కు ఒక్కొక్కరుగా చేరుకుంటున్నారు.



## భక్తుల లగేజీల అందజేతకు

# మరిన్ని కేంద్రాలు

**తిరుమల,ఏప్రిల్ 19ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు కాలినడకన వస్తున్న భక్తుల లగేజీని స్వీకరించి ఆ లగేజీని భద్రపరిచే సామర్థ్యం పెంచేందుకు యాంత్రీకరణ చేయాలని తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. తిరిగి భక్తులకు లగేజీలను అప్పగించేందుకు మరిన్ని డెలివరీ కేంద్రాల సంఖ్యను పెంచేందుకు యోచిస్తున్నారు. కాలినడక మార్గం భక్తుల లగేజీ స్వీకరణ, తిరిగి అందజేయడం పారదర్శకంగా ఉండేలా చూసేందుకు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అధికారులతో సమీక్షించారు. అలిపిరి నడకమార్గం,శ్రీవారిమెట్టుమార్గం ద్వారా నడిచి వచ్చే భక్తుల లగేజీని మరింత సులభంగా తిరుమలలో అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఇఒ ఆదేశించారు. ప్రస్తుతం కంప్యూటర్ అప్లికేషన్‌తో ప్రయోగాత్మకంగా పనిచేస్తున్న కేకెసి, సుపథం కేంద్రాల వద్ద రోజువారీ లగేజీ డెలివరీల సంఖ్య పెంచేందుకు భక్తుల నుంచి అభిప్రాయాలు తీసుకోవాలన్నారు. లగేజీ డెలివరీ కేంద్రాల్లో అవసరమైనన్ని ట్రాలీలు ఏర్పాటుచేయాలని, సివిల్ పనులు పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఇఒ ఆదేశించారు.

# ఇక కొండపై రాగి, స్టీల్ మంచినీళ్ల సీసాలు!

## భక్తులకు అందుబాటు ధరల్లో టిటిడి విక్రయం



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ మంచినీటి సీసాలను పూర్తిగా మూడేళ్లుగా నిషేధించిన తిరుమల తిరుపతి దేవస్థానం ఇప్పుడు వాటిస్థానంలో రాగి,స్టీల్ మంచి నీటి సీసాలను భక్తులకు అందుబాటులోకి తీసుకు వచ్చింది. ఈ సీసాలను భక్తులకు మరింత సులభంగా విక్రయించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. భక్తుల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, సూచనల మేరకు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అధికారులతో లోతుగా సమీక్షించి తిరుమలకు చేరుకున్న వారికి తాగునీటికి ఇబ్బంది లేకుండా సౌలభ్యంగా నీటిసీసాలను విక్రయిస్తే,పలుచోట్ల ఉన్న శుద్ధిచేయబడిన స్వచ్ఛమైన జలప్రసాదిని నీటిని భక్తులు పట్టుకుని సేవించేందుకు వీలుకలుగుతుంది. ప్లాస్టిక్‌నీటి సీసాలను పూర్తిగా నిషేధించిన టిటిడి వాటి స్థానంలో భక్తులకు గాజుసీసా నీటిని అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ నీటిసీసాల ధర అమాంతంగా 60రూపాయల వరకు విక్రయిస్తుండటం, నీటిని సేవించిన తరువాత ఖాళీబాటిల్‌ను ఏ దుకాణంలో అయినా వెనక్కు ఇస్తే 30 రూపాయలు తిరిగి భక్తులకు ఇస్తున్నారు. ప్రమాదవశాత్తు గాజుసీసా భక్తులచేతిలోనుంచి జారిక్రిందపడితే 30రూపాయలు నష్టపోవాల్సిందే.

ఇన్ని సమస్యలతో కొండకు చేరుకున్న పెద్ద సంఖ్యలో సామాన్యభక్తులు గాజుసీసా నీటిని కొనుగోలుచేసేందుకు వెనుకడుగు వేస్తున్నారు. తిరుమలకు రోజువారీగా లక్షమందివరకు భక్తులు వస్తున్నారు. భక్తుల అవసరాలకు తగ్గట్లు దుకాణాలు, హోటళ్ళు, ఫాస్టుఫుడ్ కేంద్రాలు, టీదుకాణాలు, ఇతరత్రా దుకాణాల్లో మంచినీటి గాజు సీసాల విక్రయాలు ఉన్నాయి. లక్షవరకు మంచినీటి గాజుసీసాలు తిరుమలకు సరఫరా అవుతోంది. అయితే హోటళ్లు,ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల్లో భోజనం చేయడానికి వస్తున్న భక్తులు,యాత్రికులు మాత్రమే గాజునీటి సీసాలపై ఆధారపడుతున్నారు. మిగిలిన సామాన్యభక్తులు తమ వెంట తెచ్చుకుంటున్న స్టీల్, ప్లాస్టిక్ రహిత మంచినీటి సీసాల్లో జలప్రసాదిని నీటిని పట్టుకుని సేవిస్తున్నారు. ఈ నేపధ్యంలో భక్తులకు సరసమైన ధరలకు రాగి, స్టీల్ మంచినీటి సీసాలు టిటిడినే విక్రయించేందుకు ముందుకు వచ్చింది.

వీటి ధరలు కూడా సామాన్యులకు అందూబాటులోనే ఉన్నాయి. రాగినీటిసీసాలు ధర 450 రూపాయలుగా, స్టీల్ సీసాలను 200 రూపాయలకు విక్రయిస్తున్నారు. తొలిదశలో తిరుమలలోని పద్మావతి విచారణ కార్యాలయం వద్ద ఈ సీసాలు అందుబాటులో ఉన్నాయి. భక్తుల నుంచి వచ్చే స్పందనబట్టి మిగిలిన అన్ని గదుల విచారణ కార్యాలయాలు, విశ్రాంతి గృహాల వద్ద అందుబాటులో ఉంచాలని ఆలోచన. ఈ నేపథ్యంలో తిరుమలలో భక్తులకు సౌకర్యంగా స్వచ్ఛమైన పరిశుభ్ర తాగునీటిని జలప్రసాదిని పై అధికశాతం భక్తులు ఆధారపడుతున్న వారి సంఖ్య పెరిగిందని టిటిడి వర్గాల సమాచారం. రానున్న వేసవి సెలవుల్లో మరింత మంది భక్తులు జలప్రసాదిని నీటి వినియోగం పెరిగే అవకాశం ఉంది.

# మూలపేటలో ముఖ్యమంత్రికి ఘనస్వాగతం

## ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు ఛైర్మన్ కాయల వెంకటరెడ్డి



**సంతబొమ్మాళి/కోటబొమ్మాళి, ఏప్రిల్ 19 ప్రభాత వార్త:** ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డికి మూలపేట హెలిప్యాడ్ వద్ద ఘనస్వాగతం లభించింది. జిల్లా పర్యటనలోభాగంగా సంతబొమ్మాళి మండలం మూలపేట గ్రామంలో నిర్మించనున్న గ్రీన్‌ఫీల్డ్ పోర్టు శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యమంత్రి బుధవారం విచ్చేశారు. ఈ సందర్భంగా మూలపేటకు విచ్చేసిన ముఖ్యమంత్రికి రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పుష్ప గుచ్ఛాలు అందించి ఘన స్వాగతంపలికారు. అనంతరం ముఖ్యమంత్రి గ్రీన్ ఫీల్డ్ పోర్టుకు భూమిపూజ చేసి గంగమ్మతల్లికి చీర సారే సమర్పించారు. అలాగే పోర్టు పైలాన్ ఆవిష్కరించి మూలపేట వద్దకు చేరుకున్న మండల ప్రజాప్రతినిధులు, ఎంపీపీ మేరుగు రాజేశ్వరి, జెడ్పీటిసి వసంతరెడ్డి, వైస్ ఎంపీపీ ప్రతినిధి, ఎంపీటీసీ నక్క భీమారావు, సర్పంచ్ జీరు బాబూరావు, భూములిచ్చి త్యాగాలు చేసిన మూలపేట యువతతో సీఎం కొంత సమయం ముచ్చటించారు. స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర శాసనసభాపతి తమ్మినేని సీతారాం, రాష్ట్ర రెవెన్యూ శాఖామంత్రి ధర్మాన ప్రసాదరావు, రాష్ట్ర పశుసంవర్ధక శాఖమంత్రి డాక్టర్ సీదిరి అప్పల రాజు, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి బాబూరావు, రాష్ట్ర మాజీ ఉప ముఖ్య మంత్రి మరియు శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్, ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు ఛైర్మన్ కాయల వెంకటరెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ పిరియా విజయ, శాసన మండలి దువ్వాడ శ్రీనివాస్, వరుదు కల్యాణి, శాసనసభ్యులు గొర్లె కిరణ్ కుమార్, రెడ్డి శాంతి, రాష్ట్ర కళింగ కార్పోరేషన్ ఛైర్మన్ పేరాడ తిలక్, మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, పిరియా సాయిరాజ్, కిల్లి రామ్మోహన్‌రావు, జిల్లా కలెక్టర్ శ్రీకేష్‌లాఠకర్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఆర్‌పి రాధిక, సంయుక్త కలెక్టర్ ఎం.నవీన్, టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపితోనే బిసిలకు సామాజిక న్యాయం

## వైఎస్సార్సీలో కబ్జా తప్ప అభివృద్ధి శూన్యం

## రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తాం

### బిసిలతో ముఖాముఖిలో నారా లోకేష్



బిసిల ముఖాముఖీలో మాట్లాడుతున్న నారా లోకేష్

**ఆస్పరి,ఏప్రిల్ 19,ప్రభాతవార్త:** నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీతోనే బిసిలకు సామాజిక న్యాయం జరిగిందని టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. బుధవారం యువగళం పాద యాత్రలో భాగంగా 75వ రోజు ఆస్పరి మండలం వలగొండ క్రాస్ నుంచి పుప్పాలదొడ్డి,కైరిప్పుల, కారుమంచి మీదుగా ములుగుందం వరకు 14కి.మీలు నడిచారు. ఇప్పటివరకు 974కి.మీలు పూర్తి చేసుకున్నారు. ఆలూరు టిడిపి ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ,టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, మాజీ మంత్రి అఖీలప్రియ, రాష్ట్ర కార్యదర్శి వైకుంఠం మల్లికార్జున, టిడిపి మాజీ సభ్యులు వీరభద్రగౌడ్,వైకుంఠం శివప్రసాద్, వ్యాపారవేత్త వైకుంఠం జ్యోతి,మాజీ జడ్‌పిటిసి బుజ్జమ్మ,మాజీ ఎంపిపి రామచంద్ర నాయుడు, లోకేష్‌తో కలిసినడిచారు. ప్రజలను ఆప్యాయతతో పలకరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ యాత్ర ముందుకు సాగింది. కారుమంచి గ్రామ సమీపంలో జరిగిన బిసి సామాజిక వర్గం ప్రతినిధులతో ఏర్పాటు చేసిన బిసిల ముఖాముఖీలో నారా లోకేష్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం బిసిలకు తీవ్ర అన్యాయం చేసిందని,బిసిల శ్రేయస్సు టిడిపితోనే సాధ్యమన్నారు. వైసిపి ప్రభుత్వంలో బిసిలపై దాడులు,అక్రమ కేసులు పెరిగాయన్నారు. స్థానిక సంస్థల్లో బిసిలకు 34శాతం రిజర్వేషన్లను తెలుగుదేశం ప్రభుత్వం కల్పిస్తే వైకాపా ప్రభుత్వం 10శాతానికి కోత పెట్టి 16,500మంది బిసిలకు పదవులు దక్కకుండ చేశారని ఆరోపించారు. బిసి కార్పొరేషన్ ఏర్పాటు చేసి చిల్లిగవ్వ డబ్బులు కూడా ఇవ్వలేదన్నారు. బిసిలకు ఎవరి పాలనలో న్యాయం జరిగిందో వైఎస్సార్సీ నాయకులు బహిరంగ చర్చకు సిద్ధమేనా అని సవాల్ విసిరారు. నియోజకవర్గంలో రోడ్లు అద్వాన్నంగా ఉన్నాయని, అనేక గ్రామాల్లో తాగునీటి సమస్య వేధిస్తుందని ఇలా ఎన్నో సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోవడం లేదని ఆరోపించారు. బోయలను ఎస్‌టిలలో కలపడానికి సత్యపాల్ కమిటీ సిఫారసు మేరకు టిడిపి ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపడం జరిగిందని కేంద్రం అడిగిన ప్రశ్నలకు జగన్ ప్రభుత్వం సమాధానం చెప్పకుండ ఆ ప్రక్రియను మళ్లీ మొదలు పెట్టిందని ఆరోపించారు. ఇటినా ప్లాంటేషన్ కంపెనీ భూములుపై చాలెంజ్ చేశా..ప్రభుత్వ ధర చెల్లిస్తే భూములు రైతులకు రాసిస్తా అని బెంజ్ మంత్రి అన్నారు ఆ డబ్బులు మేము చెల్లిస్తాం అని చెప్పా ఆ భూములు రైతుల పేరిట రాయడానికి బెంజ్ మంత్రి సిద్ధమేనా అన్నారు. నియోజకవర్గంలో కర్ణాటక మద్యం లెక్కలు, పేకాట, ఇసుక, మైనింగ్ లెక్కలు తెలియాల్సి ఉందని,టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే లెక్కలు తేలుస్తామన్నారు. దమాషా లెక్కల ప్రకారం బిసి సంక్షేమానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# రైలు కింద పడి దంపతులు ఆత్మహత్య

### అప్పుల బాధ తాళలేక ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం

### కనుమలోపల్లెలో ఘటన



**కడప క్రైం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** వివాహమైన ఏడాదికే ఓ జంట రైలు కింద ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కడప జిల్లాలోని భాకరాపేట సమీపంలోని కనుమలోపల్లె వద్ద మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. ఈ ఘటనలో మృతురాలు 8 నెలల గర్భవతికూడా. విషాదకరమైన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. చెన్నూరు మండలం రామనపల్లెకు చెందిన సాయికుమార్ రెడ్డి(29), హేమామాలిని (28) లకు ఏడాది క్రితం వివాహమైంది. వీరిరువురు కడప నగరం విజయ దుర్గా కాలనీలో ఓ ఇంట్లో అద్దెకు తీసుకొని నివాసం ఉంటున్నారు. సాయికుమార్ ఈకాం వాటర్ డిస్ట్రిబ్యూటర్‌గా పని చేస్తూ జీవించేవాడు. హేమా మాలిని మరియాపురంలోని ఓ రియల్ ఎస్టేట్ సంస్థలోపనిచేస్తోంది. అయితే కొంతకాలంగా భార్య భర్తలు ఆర్థిక సమస్యలతో సతమవుతున్నారు. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెంది భార్యభర్తలు ఇరువురు మంగళవారం రాత్రి కడప శివార్లలోని కనుమలోపల్లె సమీపంలో రైలు కింద ఆత్మహత్య చేసుకున్నారు. బుధవారం ఉదయం రైల్వే పోలీసులకు సమాచారం అందడంతో రైల్వే ఎస్పై రారాజు ఘటనా స్థలానికి చేరుకొని చెల్లా చెదురుగా పడిన మృతదేహాలను పరిశీలించి శవ పరీక్ష నిమిత్తం రిమ్స్‌కు తరలించి వారి బందువులకు సమాచారం అందించారు. దంపతులు ఆర్థిక సమస్యలతోనా లేక వేరే కారణాలున్నాయా అని రైల్వే పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్పై రారాజు తెలిపారు.

# ఐఐటిలతో భారతదేశానికి మహోజ్వల భవిష్యత్తు

## కేంద్ర కమ్యూనికేషన్ శాఖ మంత్రి : చౌహాన్



తిరుపతి ఐఐటిలో పర్యటించిన కేంద్రమంత్రిని సత్కరిస్తున్న ప్రతినిధులు

**శ్రీకాళహస్తి/శ్రీకాళహస్తి రూరల్,ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** భారతదేశ మహోజ్వల భవిష్యత్తుకు ఐఐటిలను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనాఉందని కేంద్ర కమ్యూనికేషన్ శాఖామాత్యులు దేవసిన్హ చౌహాన్ అన్నారు. బుధవారం ఏర్పేడులోని తిరుపతి ఐఐటిను పర్యటించారు. కేంద్రమంత్రికి బిజెపి నాయకుడు కోలా ఆనంద్‌కుమార్ సారథ్యంలో ఘన స్వాగతం పలికారు. నిర్మాణం దాదాపు పూర్తి కావస్తున్న సందర్భంగా కేంద్ర మంత్రి విస్తృతంగా పర్యటించారు. ఏర్పాట్లు,విద్యార్థులకు సదుపాయాల్ని కల్పించారు. ఇక్కడ విద్యార్థులతో మమేకమయ్యారు. ఇప్పటి వరకు అందించిన సదుపాయాలు ఇంకా కావాల్సిన సదుపాయాల గురించి విద్యార్థులతో చర్చించారు. ఇక్కడ డైరెక్టర్ సత్యనారాయణను మంత్రి పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. తిరుపతి పేరుతో మంజూరుఅయిన ఐఐటిని ఏర్పేడులో అన్ని సదుపాయాలు వాతావరణం బాగుండటంతో ఏర్పాటు చేసారన్నారని మంత్రి చౌహాన్‌కు డైరెక్టర్ సత్యనారాయణ వివరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ దేశంలోని అన్ని కేంద్ర విద్యాసంస్థలను ఆధునాతనంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. విద్యార్థులను అంతర్జాతీయ ప్రమాణాలతో తయారుచేసి, మేక్‌ఇన్ ఇండియాలో భాగంగా స్వదేశీకరణతో భారత దేశమును అగ్రగామిగా నిలపాలనే ఉద్దేశ్యంతో కేంద్ర విద్యాసంస్థలను అభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటుందని మంత్రి వివరించారు. ఈనేపథ్యంలోనే నేడు ఐఐటిని సందర్శించుటకు ప్రధాని ఆదేశాలతో వచ్చానని మంత్రి చౌహాన్ వివరించారు. తిరుపతి ఐఐటి దేశంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుటకు అవసరమైన అన్ని సదుపాయాల్ని కల్పించుటకు ప్రభుత్వం సిద్ధంగాఉందని అయితే ఇక్కడ మౌలిక సదుపాయాలకు సంబంధించి తమ దృష్టికి తీసుకురావాలని సహాయం అందించుటకు సిద్ధంగా ఉందని వివరించారు. ఏర్పేడులోని ఐఐటి విద్యాసంస్థను ఆకస్మికంగా బుధవారం తనిఖీ చేసిన కేంద్ర కకమ్యూనికేషన్ మంత్రి చౌహాన్ బిజెపి నాయకుడు కోలా ఆనంద్ కుమార్, డైరెక్టర్ సత్యనారాయణ రాగా బాలుర బ్లాకులు,బాలికలవసతిగృహాలు, క్లాసురూంలు, లాబ్స్,గ్రంధాలయాలు, ఆటస్థలం ప్రతిఅంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. మంత్రితోపాటు రాష్ట్ర మీడియా, నియోజకవర్గ ఇన్‌చార్జి కోలా ఆనంద్ కుమార్, రాష్ట్ర పార్టీనేతలు భానుప్రకాష్‌రెడ్డి, నాగోతు రమేష్‌నాయుడు,సామంచి శ్రీనివాసులు, ఎస్మునిసుబ్రమణ్యం, మేళగారంసుబ్రమణ్యం రెడ్డి, కూనాటి నాగరాజు,వేడాం కృష్ణయ్య,బొబ్బిలి రెడ్డి,వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిర్‌పోర్ట్ శంకుస్థాపనకు చురుకుగా ఏర్పాట్లు

## విద్యా మంత్రి బొత్స సత్యనారాయణ



**విజయనగరం, ఏప్రిల్ 19 (ప్రభాత వార్త) :** మే నెల 3వ తేదీన భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారని, అందుకు అవసరమైన ఏర్పాట్లను వెంటనే చేపట్టాలని రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ అధికారులకు ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో బుధవారం మంత్రి బొత్స పరిశ్రమలు, మౌలిక వసతుల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల వలెవన్, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాస రావు, శాసన సభ్యులు బడ్డుకొండ అప్పలనాయుడు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ దీపికా పాటిల్‌తో కలసి ఏర్పాట్లపై సమీక్షించారు. ఎయిర్‌పోర్ట్‌తో పాటు చింతపల్లి వద్ద ఫ్లోటింగ్ జట్టికు కూడా శంకుస్థాపన చేస్తారని తెలిపారు. శంకుస్థాపన అనంతరం బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడతారని, అందుకు అనువైన వేదికను రెండు రోజుల్లో గుర్తిం చాలని జిల్లా పరిషత్ ఛైర్మన్‌కు, శాసన సభ్యులకు సూచించారు. శంకు స్థాపనకు అవసరమగు శిలాఫ లకం ఏర్పాటుకు, వాహనాల పార్కింగ్‌కు అనువైన స్థలాన్ని గుర్తించి ఏర్పాట్లను గావించాలన్నారు. విఐపిల వాహనాలకు, అధికారులకు, సాధారణ ప్రజలకు బహిరంగ సమావేశానికి వేర్వేరు రూట్లు ఉండే స్థలాన్ని గుర్తించాలన్నారు. వాహనాలకు, ప్రజలకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ నియంత్రణలో ఉండేలా చూడాలని, బందోబస్తు ఏర్పాట్లు చేయాలని ఎస్పీకు సూచించారు. శంకుస్థాపన జరిగే నాటికి ఆర్ అండ్ ఆర్‌లో ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని జెసి మయూర్ అశోక్‌కు సూచించారు. అందరికీ గృహాలు, అన్ని సౌకర్యాలతో ఉండేలా చూడాలని ఆర్‌డిఓ సూర్యకళకు ఆదేశించారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ డిపార్టుమెంట్
నెం.216/డి.బి/2022-2023 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన తేదీ:17.04.2023
కాకినాడ జిల్లా, కార్యనిర్వాహక ఇంజనీరు, పంచాయతీరాజ్ డివిజన్, కాకినాడ శాఖలో 1 పని, అంచనా విలువ: రూ.10.00 లక్షలు వివిధ నిధుల క్రింద టెండర్లు ఆహ్వానించడమైనది. టెండర్లు: 24.04.2023 సా.4.30గం. నుండి ఇ-మార్కెట్ ప్లేస్ నందు చూడవచ్చును.
సం/-.కార్యనిర్వాహక ఇంజనీరు, పి.ఆర్.ఐ. డివిజన్, కాకినాడ.
DIPR.No.9221/CL/Advt/1/1/2022-23 తేదీ: 19.04.2023

వార్త

ఈ ప్రపంచాన్ని సరిదిద్దాలని కృషి చేయడాన్ని మించిన మూర్ఖత్వం మరొకటి ఉండదు.

-మోలియర్

# బాలకార్మిక వ్యవస్థకు మూలం పేదరికమే!

సూదిపోయిందని సోదికిపోతే ఉన్న సంగతంతా బయటకు వచ్చినట్లు ఉంది మొన్న కరోనా రక్కసి విజృంభించిన సమయంలో సమాజంలో జరుగుతున్న లొసుగులు, అక్రమాలు,పాలకుల వైఫల్యాలు, వైద్యఆరోగ్యవ్యవస్థ ఎంతటి పతనావస్థలో ఉందో వీటన్నింటికంటే మించి బాలకార్మిక వ్యవస్థఎంత వేళ్లానుకపోయిందో వెలుగుచూసింది. బాలకార్మిక వ్యవస్థను చాలావరకు నిర్మూలించామని గొప్పలు చెప్పుకునే పెద్దలు ఒకరుకాదు, ఇద్దరు కాదు ఆనాడు దేశవ్యాప్తంగా లక్షలసంఖ్యలో బాలకార్మికులు వెట్టిచాకిరిలో మగ్గుతున్న విషయం బయటపడింది.వారిని వారి వారి స్వగ్రామాలకు పంపడం ప్రభుత్వాలకు తలకుమించిన భారంగా తయారైంది. ఏదిఏమైనా బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన విషయంలో పాలకులు మాటనిలబెట్టుకోలేకపోతున్నారనేది కరోనా కాలంలో మరొకసారి రుజువు అయింది. చట్టాల మీద చట్టాలు చేస్తున్నారు. అధికారుల మీద అధికారులను నియమిస్తున్నారు. అవేమీ ఆశించిన ప్రయోజనాలు చేకూర్చడం లేదు.ఇందుకు ప్రధానకారణం అమలులో చిత్తశుద్ధి లేకపోవడమే అనేదివాస్తవం.చట్టాలు చేసేటప్పుడు నిబంధనలు విధించేటప్పుడు ఉన్న శ్రద్ధ ఆచరణకు వచ్చేసరికి ఉండటం లేదు. ఇప్పటి ప్రభుత్వాలే కాదు ఏ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నా ఇదే తంతు జరుగుతున్నది.ఫలితంగా ఆటపాటలు, చదువుసంధ్యలతో ఆనందంగా గడపాల్సిన కోట్లాది మంది బాలల జీవితాలు కళ్లముందే బుగ్గిపాలవుతున్నాయి. పాలకుల మాటలు, చట్టాలు నీటిమూటలవుతున్నాయి. పాత చట్టాలకు మరింత పదును పెట్టి కొత్త చట్టాలు తీసుకువచ్చామని ఎన్నిసార్లు నేతలు ప్రకటించుకుంటున్నా శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఏదోఒక మార్గం ద్వారా ఏదోఒక రూపంలో ఈ వ్యవస్థ కొనసాగుతూనే ఉన్నది.కరోనా సమయంలో హోటళ్లు, వ్యాపారసంస్థలు, పరిశ్రమలు లాక్‌డౌన్ కారణంగా మూతపడడంతో పెద్ద ఎత్తున కార్మికులతోపాటు బాలకార్మికులు బయటకు వచ్చారు. సొంత గ్రామాలకు వెళ్లి తల్లిదండ్రులను కలుసుకునేందుకు వారు పడిన ఆరాటం ఆనాడు అంతా ఇంతా కాదు. తిరిగి లాక్‌డౌన్ సడలించిన తర్వాత కరోనా శాంతించిన పిదప ఆ పసిపిల్లలు పనిచేస్తున్న సంస్థలలో పనులు ప్రారంభంకావడంతో వారి స్వగ్రామాల నుంచి వారిని మళ్లీ తీసుకువచ్చారు. మళ్లీ ఈ వ్యవస్థ యధాతథంగా కొనసాగడమేకాదు పాఠశాలలు నెలలతరబడి మూతపడడంతో బడులకు వెళ్లే లక్షలాది మంది చిన్నారులు పనుల బాట పట్టారు.దీంతో వ్యవస్థ అంతకుముందు కంటే పెరిగిందనే చెప్పొచ్చు. ఎన్ని చట్టాలు తీసుకువచ్చినా, ఎంత మంది అధికారులను నియమించినా దీన్ని నిరోధించలేక పోతున్నారు. అన్నింటికంటే ప్రధానంగా ఈ కూపం నుంచి బయటకు వచ్చిన బాలకార్మికులకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయడంలో పాలకులు విఫలమవుతున్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఈ వాస్తవాలను పరిగణనలోకి తీసుకొని నిర్దిష్ట చర్యలవైపు అడుగులు వేయలేకపోతున్నారు. చాలా మంది అధికారులకు ఈవాస్తవం తెలిసినా పాలకుల వద్ద మన్ననలు పొందేందుకు కాగితాల మీద ఏదో రాసుకొని కాలం గడుపుతూ నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి అప్పటిప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నుంచి నేటి ప్రధాని నరేంద్రమోడీ వరకు రాష్ట్రపతులు సర్వేపల్లి రాధాకృష్ణ, అబ్దుల్ కలామ్ తదితర పెద్దలెందరో బాలల పట్ల అత్యంత ప్రేమాభిమానాలు చూపినవారే. ఎన్నో కార్యక్రమాలు, మరెన్నో పథకాలు పెట్టి ప్రోత్సహించిన వారే. రాజ్యాంగ నిర్మాతలు కూడా ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. రాజ్యాంగంలోని 24వ అధి కరణ బాలకార్మికవ్యవస్థను సమూలంగా వ్యతిరేకిస్తున్నది. పద్నాలుగు సంవత్సరాల లోపు వయసు గల పిల్లలను వ్యక్తులు కానీ, సంస్థలు కానీ వారి వయసుకు మించిన పనుల్లో పెట్టకూడదని రాజ్యాంగ నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. దేశవ్యాప్తంగా ఇళ్లలో పనిచేసే కోట్లాదిమంది బాలకార్మికుల భవిష్యత్తుకు భరోసా కల్పించి వారికి అక్షరాలు నేర్పించి చైతన్యవంతులుగా చేయాలని నడుం బిగించి చట్టానికి మరింత పదును పెట్టారు.ఈ చట్టం ప్రకారం హోటళ్లు, ఇళ్లు, రెస్టారెంట్లు, బార్‌లు, ఇటుక బట్టీలు ఇలా వివిధ చోట్ల పనిచేసే బాలకార్మికులందరికి విముక్తి కల్పించి ప్రత్యామ్నాయం చూపాలని నిర్దేశించారు. అలాగే చట్టానికి విరుద్ధంగా బాలలను పనిలో నియమించుకునేవారిపై క్రిమినల్ కేసులు పెట్టి జరిమానా లతోపాటు జైలుశిక్ష విధించేలా చర్యలు తీసుకోనున్నట్లు ప్రకటించారు.అయినా ఇవేమీ ఈవ్యవస్థను రూపు మాపలేకపోయాయి. చట్టాలు తెచ్చామని సంబరపడితే సరిపోదు. ఈ వ్యవస్థకు మూలకారణం పేదరికమే. లేత వయసులో చదువు సంధ్యలతో ఆడుతూపాడుతూ కళ్లముందు ఉండాల్సిన పిల్లలు ఎక్కడో కన్పించని ప్రాంతాలకు పనికోసం పంపుతున్న ఆ తల్లిదండ్రులు ఎంతటి మానసిక వేదనకు గురవుతున్నారో ఒక్కసారి మనసుపెట్టి ఆలోచించాలి. ఏ తల్లిదండ్రులు తమ పిల్లలను మనస్ఫూర్తిగా అలాంటి పనులకు ఆ వయసులో పంపరనేది వాస్తవం. అయినా పేగుతెంచుకొని పుట్టిన కన్న బిడ్డలను పదిరాళ్లకోసం పరాయిపంచకు పంపడానికి కేవలం వారి ఆర్థిక పరిస్థితులనేది నగ్న సత్యం. ఆ కుటుంబాన్ని పట్టిపీడిస్తున్న దారిద్ర్యమే ఏకైక కారణం. ఆ కోణంలో ఆలోచిస్తే కొంతమేరకైనా సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. అంతేకాని మూలాలు వదిలి చట్టాలు తెచ్చుకొని కార్మికవ్యవస్థ నిర్మూలకు పెద్ద ఎత్తున కృషిచేస్తున్నామని ప్రకటించుకుంటుంటే మనలం మనం మోసం చేసుకోవడమే.

తప్పనిసరి లేదా లాభదాయకమైతే తప్ప, ప్రభుత్వాలు తమ వాగ్దానాలు నిలబెట్టుకోవు.




నెపోలియన్

ఎదురుగా నీకు భయపడినవాడు చాటుగా నిన్ను అసహ్యించుకుంటాడు.



థామస్ ఫుల్లర్

## ప్రజావాక్కు



### రాష్ట్ర భవిష్యత్తు అంధకారమే!

వివేకానందరెడ్డి హత్యచేసుమరోవైపు కోడికత్తి కేసులతో ముఖ్యమంత్రి అధికార,అనధికార, వ్యక్తిగత పర్యటనలను రద్దు చేసుకొని ముఖ్యులతో సమావేశాలు నిర్వహించడం, ఎవరో విఐపి బ్రోకర్లను ప్రత్యేక విమానంలో రప్పించడం వంటి వార్తలు పత్రికల్లో పతాక శీర్షికల్లో వస్తున్నాయి. నిజంగా ముఖ్యమంత్రి అంతగా ఆందోళన చెందడం ఆశ్యర్యంగా ఉంది. నిందితులకు శిక్షపడితే ముఖ్యమంత్రి వచ్చినా ఇబ్బంది ఏమిటి? నిన్నటికి నిన్న నిందితున్ని అరెస్ట్ చేసి తీసుకువెళుతుంటే ముఖ్యమంత్రి నియోజకవర్గంలో వైకాపాశ్రేణులు అడ్డుపడటం,నిరసన వ్యక్తం చేయడం చూశాం. ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తే ముఖ్యమంత్రి గారు నిందితులను కాపాడే ప్రయత్నం, కోడికత్తి డ్రామా నుంచి గౌరవంగా బయటపడడం గురించి ఆందోళన పడుతున్నట్లు స్పష్టమవుతున్నది. పాలకులే హంతకులను కాపాడటమా?ఈపరిస్థితుల్లో రాష్ట్రంలో ఏ పెట్టుబడిదారుడైనా పెట్టుబడులు పెట్టగలరా? ఇక మన రాష్ట్ర భవిష్యత్తు అంధకారమే అని చెప్పకతప్పదు.

-జి.ఆర్.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ఎవరీ కొత్త స్వామీజీ!

**మన** ప్రియతమ ముఖ్యమంత్రి గారికి ఆశీస్సులు ఇవ్వడానికి ప్రత్యేకవిమానంలో ఓ ఖరీదైనస్వామిజీ రావడం రాష్ట్ర ప్రజలందరికీ సంతోషదాయకం. ప్రత్యేక విమానాల్లో పెట్టుబడిదారులే వస్తారు అనుకుంటున్న తరుణంలో ఇలా స్వామీజీలు రావడం రాష్ట్రప్రజలు చేసుకున్న అదృష్టంగా భావించాలి. ముఖ్యమంత్రి గారు కూడా ముందుగా నిర్ణయించిన అన్ని కార్యక్రమాలు రద్దు చేసుకుని స్వామి వారి ఆశీస్సుల కోసం తన నివాసంలోనే ఉన్నారంటే స్వామి వారు చాలా శక్తివంతులని భావించాలి. అయితే వీరు ఏ పీఠాధిపతులో తెలియరాలేదు. ఇకపై ముఖ్యమంత్రి గారి బటన్ నొక్కుడుకి ఉద్యోగుల బకాయిలు, చెల్లింపులకు ఎటువంటి ఆటంకాలు ఉండవని ఆశిద్దాం.

-జి. భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### గతం మర్చిపోయారా?

**ఉత్తరాంధ్రకు** మీరేం చేశారు అంటూ మంత్రి బొత్స సత్యనారాయణ చంద్రబాబుని ప్రశ్నించడం హాస్యాస్పదంగా ఉంది.గతంలో చంద్రబాబు నాయుడు ఉత్తరాంధ్రకు వోక్స్ వాగన్ వాహన కర్మాగారాన్ని తీసుకువస్తే ఏమి జరిగిందో మంత్రిగారు గుర్తుకు తెచ్చుకోవాలి.చంద్రబాబు చేసిన అభివృద్ధి చెప్పాలంటే పెద్ద గ్రంథమే అవుతుంది. చంద్రబాబుని ప్రశ్నించే నైతిక అర్హత బొత్సగారికి లేదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### అభివృద్ధి దిశగా కీలకమైన అడుగులు

**ఆంధ్రప్రదేశ్** ముఖ్యమంత్రి జగన్ నేడు శంకుస్థాపన చేయనున్న భావనపాడుపోర్టు రాష్ట్రపారిశ్రామిక అభివృద్ధికికీలకం కానుంది. దశాబ్దాల ఉత్తరాంధ్ర వాసుల కలకు సాకార రూపం అందించడంద్వారా రాష్ట్రప్రగతి చిత్రాన్నే ఆవిష్కరించనున్న ముఖ్యమంత్రి అభినందనీయులు. దేశంలో రెండో పొడవైన తీర ప్రాంతం ఉన్న ఆంధ్రప్రదేశ్ నూతన వాణిజ్య అవకాశాల కోసం దాన్ని పూర్తిగా వినియోగించుకోవాలి. ఇంతవరకూ తూర్పు తీర ప్రాంతానికి విశాఖపట్నం ఒక్కటే పోర్టు కలిగి ఉంది మూలపేట పోర్టుగా నామకరణం గావించబడ్డ భావన పాడు పోర్టు నిర్మాణం త్వరితగతిన పూర్తయితే మత్స్య సంపద, గ్రానైట్ ఇతర ముడిసరుకుల ఎగుమతులు, దిగుమతులు సులభతరమై విదేశీ మారకద్రవ్యం నిల్వలు పెరుగుతాయి. రాష్ట్రానికి, కేంద్రానికి అదనపు ఆదాయం పెరగడమే కాకుండా స్థానికంగా ఉద్యోగ అవకాశాలు,ఉపాధి అవకాశాలు భారీగా అందివస్తాయి. మిగతా పరిశ్రమలు, పర్యాటకం రంగాలకు ఊతం దొరుకుతుంది.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### మండు వేసవిలో మంచు వర్షం

ఓవైపు సూర్యుడు రోజురోజుకు తన ఉగ్రరూపాన్ని ప్రదర్శిస్తున్నాడు. ఏప్రిల్ నెలలోనే పగటి ఉష్ణోగ్రతలు కొన్ని ప్రాంతాల్లో 45డిగ్రీలకు పైగా నమోదవుతున్నాయి. ఎండ వేడికి వృద్ధులు, పిల్లలు,వ్యవసాయ కూలీలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 10 గంటలు దాటితే జనం బయటకు వెళ్లేందుకు జంకుతున్నారు. మధ్యాహ్నం వేళల్లో రోడ్లన్నీ నిర్మానుష్యంగా ఉంటున్నాయి. మూగజీవాల వేదన వర్ణనాతీతం. మరోవైపు తెల్లవారుజామున మూడుగంటల నుంచి మంచు వర్షం తెరలు తెరలుగా కురుస్తుంది. ఉదయం ఏడు గంటల వరకు శీతాకాలం తలపించేలా ఉంటుంది. ఈ మంచులో రోడ్లు సరిగా కనిపించక వాహక చోదకులు ఇబ్బందిపడుతున్నారు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెలూర్లుజిల్లా

### కోర్టుల జోక్యం ప్రశ్నార్థకం?

**వివేకానంద** రెడ్డి హత్యకేసు దర్యాప్తు ఇప్పటికీ పలు కారణాలతో ఆలస్యం అయితే సుప్రీంకోర్టు దర్యాప్తును వేగవంతంచేయాలని ఆదేశించడం జరిగింది. నిందితులు ఉద్దేశపూర్వకంగా పిటిషన్లు వేస్తూ దర్యాప్తు ప్రక్రియ ముందుకు సాగకుండా అడ్డుపడుతున్న వైనంసామాన్యులకుసైతం అవగతం అవుతుంది. ఈ దశలో తెలంగాణ హైకోర్టు దర్యాప్తు ప్రక్రియలో జోక్యంచేసుకుంటూ ఆదేశాలివ్వడం దర్యాప్తులో మరింత కాలహరణం జరగడం అనివార్యం అవుతుంది.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పారిశుధ్యకార్మికుల జీవితాలు మెరుగుపడేనా?

**రాష్ట్ర ప్రభుత్వశాఖల్లో పనిచేసే పర్మినెంట్ ఉద్యోగులు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు,పార్ట్‌టైమ్, ఫుల్‌టైమ్, కంటింజెంట్ సిబ్బందితో పాటు స్కీమ్‌వర్కర్లకు కూడా2021లో రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంచింది.కానీ 11వ పిఆర్సీ ఛైర్మన్ సిఫారసు చేసిన కేటగిరీలవారీగా నిర్ణయించిన వేతనాలు19వేలు, 22,900,రూ.31,040 ఇవ్వాలని డిమాండ్‌ఉంది. గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికులు కనీసంవేతనాలులేక శ్రమదోపిడీకి గురవుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రప్రభుత్వం ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్నప్పటికీ మున్సిపల్, పంచాయతీ కార్మికులపట్ల ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నదని ప్రశ్నిస్తున్నారు.స్వచ్ఛభారత్ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా, విధానపరంగా చేయూతనిస్తేనే మానవ వ్యర్థాలను ఎత్తిపోస్తున్న వారి జీవితాల్లో వెలుగురేఖ కనిపిస్తుంది.**



మన్నారం నాగరాజు

పల్లెలైనా, పట్టణాలైనా వారి కష్టం లేకపోతే దుమ్ము, దుర్వాసన, దుర్గంధానికి నెలవే అన్నట్టు పారిశుధ్య కార్మికుల కష్టం ఈ నాగరిక సమాజానికి ఎంతో అవసరం,అనివార్యంకూడా. శుభ్రపరుచువానికి సమాజంలో గౌరవ స్థానంలేదు. వాళ్లకు కనీసం నీళ్లు కూడా పొయ్యరు. మన ఇండ్లలో పనిచేసినా కూడా కనీసం టీ కూడా ఇవ్వడానికి సంకోచిస్తారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విస్తరిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో డ్రైనేజీలను, సెప్టిక్ ట్యాంకులను, మ్యాన్‌హోల్స్‌ను మనుషులతో పరిశుభ్రం చేయకూడని పని. మ్యాన్‌హోల్స్ లోపలికి ఎలాంటి రక్షణ పరికరాలు లేక చొచ్చుకుపోయి ఊపిరాడక ప్రాణాలు కోల్పోవడం మరీఘోరం.ఈ కర్మచారీ వ్యవస్థను ప్రభుత్వం నిషేధించినా నగరాల్లో ఎక్కడో ఒకచోట ఈ విధానం కొనసాగి పారిశుధ్య కార్మికుల బతుకులను కూల్చివేస్తోంది. పారిశుధ్యవృత్తిలో దాదాపురెండు కోట్ల మంది ఉన్నారని గణాంకాలు చెబుతున్నాయి. దేశవ్యాప్తంగా పారిశుధ్య వృత్తిలో అంటే కర్మచారీ వ్యవస్థలో దాదాపు రెండు కోట్ల మంది బతుకుతున్నారు. వీరిలో చాలా మంది మహిళలే. వీరికి కర్మచారీ వ్యవస్థను నిషేధించే చట్టం అమలులో ఉందని తెలియకపోవడం గమనార్హం. అయినా వీరికి ఈ వృత్తి నుంచి విముక్తి కలిగించి వేరే పునరావాసం ఎందుకు కల్పించకపోతున్నారో పాలకులకు అర్థం కావడం లేదు. ఏదేశంలో చూసినా, మన రాష్ట్రంలో చూసినా ప్రపంచమంతా పారిశుధ్య కార్మికుల పనులను ప్రభుత్వాలు ప్రజలు విపరీతంగా పొగుడుతున్నారు. నిజంగా వీరి రెక్కల కష్టం లేకపోతే ఏ ఒక్కరూ శుభ్రంగా ఉండలేరు.వేలకు వేలు జీతం ఇచ్చినా మనుషులలో 90శాతం మంది ఇలాంటి పనిచేయడానికి ఏమాత్రం ఇష్టపడరు. అయినా ఏమాత్రం కష్టపడక, ఇష్టంతో మురికితీసేసి దేశాన్ని స్వచ్ఛంగా ఉంచుతున్న నిజమైన స్వచ్ఛ మనసుగల స్వచ్ఛమైన భారతీయులు పారిశుధ్యకార్మికులు. ప్రతి రోజు ఉదయం ఐదుగంటల నుండి 11వరకు వీరు పనిచేయవలసి ఉంటుంది. మధ్యాహ్నం రెండు నుండి ఐదువరకు రెండవసారి పనికి వెళ్లవలసి ఉంటుంది. ఒక్కోసారి ఆలోచిస్తే మనలో చాలా మంది చాలా ఆలస్యంగా లేస్తాం. అలా ఆలస్యంగా లేస్తే వారికి జీవనమే లేదు. సూర్యోదయానికి ముందే వీరి జీవనం ప్రారంభమవుతుంది. సూర్యాస్తమయం తర్వాత వీరి విధి నిర్వహణ పూర్తవుతుంది. అత్యవసరమైతే సమయం,సందర్భంలో ఎప్పుడు పిలిచినా వెళ్లాల్సి ఉంటుంది. ఉదయం ఐదున్నరగంటలకే లేచి వెళ్లడం వలన ఏంజరుగుతుందో ఎప్పుడైనా ఆలోచించారా? తన కుటుంబ జీవితాన్ని పారిశుధ్య కార్మికులు పూర్తిగా మర్చిపోయినట్లే కదా. సమయానికి ప్రతి ఇంటికి వెళ్లి గడపగడపలో ఉన్న చెత్తను సేకరించి ఎక్కడో ఊరి చివర వేస్తుంటారు. కాలువలను శుభ్రం చేస్తూ రోడ్డుపైఉన్న కసువు ఇండ్లలో ఉన్న కసువు ఎత్తకుండా అదికూడా కాలువలో నెట్టే తీవ్రమైన మనుషుల వికృతచేష్టలను కూడా సహనంతో భరిస్తూ, తమ బాధ్యతలు నిర్వర్తిస్తారు. పరిశుభ్రతే తమ పనిగా భావించి, శుభ్రం చేసే వీరిని మించిన నిష్కళంకమైన మనసుతో ఇంకెవరున్నారు? కొంచెం వాసన వస్తేనే ముక్కు మూసుకుని మాట్లాడే మనుషులం మనం.అలాంటిది ఆ దుర్వాసనతో సహజీవనం చేస్తూ అశుభ్రమైన అవతారాలుగా కనిపిస్తున్న స్వచ్ఛమైన భారతీయులు కూడా వీరు. కాదంటారా? ఇకమానవ విసర్జితాలను సాటి మనుషులే ఎత్తిపోసే అత్యంత దుర్భరమైన వ్యవస్థను నిర్మూలించేందుకు 2013లో కేంద్ర ప్రభుత్వం చట్టం తెచ్చింది.రెండేళ్ల కిందట దానికి సవరణలూ చేపట్టింది. ఈ నేపథ్యంలో గతంలో పార్లమెంటులో బిఎస్పీ సభ్యుడు అడిగిన ప్రశ్నకు కేంద్ర సామాజిక న్యాయ, సాధికారతశాఖ మంత్రి రాందాస్ అరవాలే సమాధానమిచ్చారు. దేశంలో మానవ వ్యర్థాలను శుభ్రపరచే వృత్తిలో ఎవరూ లేరని ప్రకటించారు. అయితే సెప్టిక్ ట్యాంకులు, మురుగుకాలువలను శుభ్రం చేసే క్రమంలో గత అయిదేళ్లలో దేశవ్యాప్తంగా 330మంది ప్రాణాలు కోల్పోయినట్లు ఆయనే వెల్లడించడం గమనార్హం. మానవ విసర్జితాలను ఎత్తివేసే దుర్భరమైన వృత్తిలో సమాజంలో అణగారిన వర్గాలు కొన్ని దశాబ్దాల పాటు మగ్గిపోయాయి.తదనంతర కాలంలో సెప్టిక్ ట్యాంకులు, మురుగు కాలువలు, మ్యాన్‌హోళ్లలో దిగి వాటిని శుభ్రం చేసే పనులన్నీ వీరే నెత్తికెత్తుకోవాల్సి వచ్చింది. ఈపనిలో యేటా వందల మంది ప్రాణాలు కోల్పోతూనేఉన్నారు. 2018లో 68 మంది, 2019లో 119 మంది కార్మికులు ఈ పనిలో ప్రాణాలు కోల్పోయారని కేంద్ర ప్రభుత్వమే 2020లో రాజ్యసభలో ప్రకటించింది. ఆ రెండేళ్లలోనే దాదాపు 200మంది ఈ శుద్ధిప్రక్రియలో ప్రాణాలుకోల్పోతే 2017 నుంచి 2022వరకు అయిదేళ్లలో 330మంది మృత్యువాత పడ్డారని చెప్పడం కాకిలెక్కలేనని స్వచ్ఛంద సంస్థలు, సఫాయి కర్మచారుల సంక్షేమ సంఘాలు విమర్శిస్తున్నాయి. ఇవన్నీ ఠాణాల్లో నమోదైన కేసుల సంఖ్య మాత్రమేనని, ఇలా ప్రాణాలు కోల్పోయినవారు ఇంతకు ఎన్నోరెట్లు ఉంటారని వీరి జీవన స్థితిగతులను మార్చే లక్ష్యంతో దశాబ్దాలుగా పోరాడుతున్న స్వచ్ఛంద సంస్థ సఫాయి కర్మచారీ ఆందోళనఆవేదన వ్యక్తం చేస్తోంది. పార్లమెంటు చట్టం ద్వారా ఏర్పడిన జాతీయ సఫాయీ కర్మచారీ కమిషన్ (ఎన్సీఎస్‌కె)2017జనవరి నుంచి ఆగస్టువరకు దేశవ్యాప్తంగా సెప్టిక్ ట్యాంకులు, మురుగుకాలువలు,మ్యాన్‌హోళ్లను శుభ్రంచేసే పనిలో 127మంది చనిపోయినట్లు ప్రకటించింది. అదే సమయంలో ఒక్క జాతీయ రాజధాని ప్రాంతం పరిధిలోనే 429 మంది పారిశుధ్య కార్మికులు ప్రాణాలు కోల్పోయినట్లు ఎస్కేఏ లెక్క తేల్చింది. మృతుల సగటు వయసు 37 సంవత్సరాలేనన్న గణాంకాలు, వారిపై ఆధారపడ్డ కుటుంబాలు రోడ్డునపడ్డాయన్న కఠోరసత్యాన్ని కళ్లకు కడుతున్నాయి. 2013చట్టంలోని కొన్ని క్లాజులు ఇబ్బందికరంగా ఉన్నాయి.అత్యవసర పరిస్థితుల్లో కార్మికులు మ్యాన్‌హోల్‌లోకి ప్రవేశించవచ్చని చట్టంలో వివరణ ఇచ్చారు.కానీ 44 రకాల రక్షణ పరికరాలతోనే మ్యాన్‌హోల్‌లోకి కార్మికులు ప్రవేశించవలసి ఉంటుంది.చట్టంలోని రెండవ అధ్యాయంలో నిబంధన 3లో ఏ ఒక్క కార్మికుడు డ్రైనేజీని కానీ మ్యాన్‌హోల్స్‌లో కానీ పరిశుభ్రం చేయడానికి వీలు లేదు. నిబంధనల ప్రకారం రక్షణ సాధనాలు ఉంటేనే ఆ పనిచేయాలి. నిబంధన 'ఇ' ప్రకారం మనుషులచే ఈ పనులు చేయవలసిన తప్పనిసరి పరిస్థితి ఏర్పడితే స్థానిక అధికారిక సిఇఒ వద్ద లిఖితపూర్వక వివరణ సమర్పించి అనుమతిని పొందక తప్పదు. అయితే సుప్రీంకోర్టు మాత్రం అత్యవసర పరిస్థితుల్లోనైనా సరే మనుషులను మ్యాన్‌హోల్‌లోకి దింపరాదని ఆదేశించింది. మునిసిపల్ కార్పొరేషన్లు ప్రమాదకరమైన ఈపనులన్నిటినీ కాంట్రాక్టు వర్కర్లకు అప్పగించడం పరిపాటిగా వస్తోంది. కాని భద్రత విషయం పట్టించుకోవడం లేదు. ముఖానికి మాస్కు, చేతులకు గ్లోవ్స్,హెడ్లైట్, గమ్బుట్లు వంటివి ముందుగా అందచేసిన తరువాతనే కార్మికులచే పనిచేయించాలి. అయితే ఇవన్నీ అందించే దాఖలాలు కనపడడం లేదని పారిశుధ్య కార్మికవర్గాలు, ఆరోపిస్తున్నాయి. ఈ రోజుల్లో మనుషులకే ఈ పనులు చేయించవలసిన అవసరం లేదు.అన్నిటికీ యంత్రాలు వచ్చేశాయి.ఒక్కొక్కసారియంత్రాల వల్ల పూడికతీత పూర్తిగా తొలగించడం సాధ్యం కాకపోవచ్చు. అలాంటి సందర్భాల్లో మనుషులచే పనులు చేయించవలసి వస్తుందని మునిసిపల్ అధికారులు కొందరు పేర్కొన్నారు. కొన్ని చోట్ల ఈ మురికి పనివల్ల కార్మికులు చర్మవ్యాధులకు గురవుతున్నారు. కొన్ని నగరాల్లో రోజు 10నుంచి 15 మంది ఇఎస్ఐ ఆస్పత్రికి వైద్యచికిత్స పొందవలసి వస్తోంది. చాలామంది శ్వాసకోశ వ్యాధి కోసం మందులు తీసుకుంటున్నారు. ఇక తెలంగాణ విషయానికి వస్తే తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీలు 12,751 గ్రామ పంచాయతీలు అయితే దాదాపు45వేల మంది కార్మికులు పనిచేస్తున్నారని కార్మిక సంఘాలు తెలియచేస్తున్నాయి. ప్రభుత్వం మాత్రం గారడితో 35వేల మందికార్మికులు పనిచేస్తున్నారు చెబుతుంది. కనీసం కార్మిక చట్టం ప్రకారం వారికి సమానపనికి సమాన వేతనం అనే సుప్రీంకోర్టు ఆదేశించినా ఈపాలకులు విస్మరిస్తున్నారనేది నగ్నసత్యం.రాష్ట్ర ప్రభుత్వశాఖల్లో పనిచేసే పర్మినెంట్ ఉద్యోగులు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, పార్ట్‌టైమ్, ఫుల్‌టైమ్, కంటింజెంట్ సిబ్బందితో పాటు స్కీమ్ వర్కర్లకు కూడా2021లో రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంచింది. కానీ 11వ పిఆర్సీ ఛైర్మన్ సిఫారసు చేసిన కేటగిరీల వారీగా నిర్ణయించిన వేతనాలు19వేలు, 22,900, రూ.31,040 ఇవ్వాలని డిమాండ్ ఉంది. గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులు కనీసం వేతనాలు లేక శ్రమదోపిడీకి గురవుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్నప్పటికీ మున్సిపల్, పంచాయతీ కార్మికులపట్ల ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నదని ప్రశ్నిస్తున్నారు.స్వచ్ఛభారత్ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా, విధానపరంగా చేయూతనిస్తేనే మానవ వ్యర్థాలను ఎత్తిపోస్తున్న వారి జీవితాల్లో వెలుగురేఖ కనిపిస్తుంది. ●



# మితిమీరిన వేగం యువత పాలిట శాపం!

బి.మధుసూదన రెడ్డి

ఈ మధ్యకాలంలో యువత బైక్‌లపై మితిమీరిన వేగంతో ప్రయాణిస్తూ అనేక ప్రమాదాలకు కేంద్ర బిందువుగా నిలుస్తుండడం అత్యంత ఆందోళనకరమైన విషయం. ఉడుకు రక్తం నరనరాన ఉప్పొంగే యువతలో తాము బైక్‌ను నడపడం అనేది ఎంత ప్రమాదకరమో, ఒక్కొక్కసారి అది తమ ప్రాణాల మీదకు తెస్తుంది అనే విషయాన్ని గ్రహించలేకపోతున్నారు. ముఖ్యంగా అతివేగం అనర్థదాయకం వంటి బోర్లును రాష్ట్ర రవాణా శాఖ వారు ఎన్ని పెట్టినా వాటిని పెడచెవినపెడుతూ యువత అత్యంత వాయువేగంతో తమ మోటార్ బైక్‌లను దౌడు తీయించడమే పనిగాపెట్టుకున్నారు. పైగా యువత ఒకే బైక్‌పై ఒకరు కాదు, ఇద్దరు కాదు ఏకంగా ముగ్గురు ప్రయాణం చేస్తూ తమ ఇష్టం వచ్చిన రీతిలో బైక్‌లలో కటింగులు కొడుతూ, సర్కస్ ఫీట్లు చేస్తూ అత్యంత వేగంతో ముందుకు దూసుకుపోతూ అటు వారి ప్రాణాలను ప్రమాదపు అంచుల్లోకి తీసుకుపోవడమే గాక ఇటు రోడ్డుమీద నడిచే పాదచారులను వాహనాలపై ప్రయాణించే ఇతర వాహనదారుల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెట్టివేస్తుండడం కడుశోచనీయం. పోలీసుశాఖ వారు ఎంతో నిఘా పెట్టి ఈ యువత వేగానికి చెక్‌పెట్టేలా వారి నుంచి జరిమానాలు వసూలు చేస్తున్న వారిపై క్రమశిక్షణ చర్యలు ఎన్ని తీసుకుంటున్నా పరిస్థితిలో పెద్దగా మార్పు కానరావడం లేదు. అదేవిధంగా యువత తల్లిదండ్రులు సైతం తమవంతుగా బైక్‌లపై వేగంగా వెళ్లడం వల్ల



ఎన్నో అనర్థాలు ఉన్నాయి అని పదేపదే హెచ్చరిస్తున్నప్పటికి ఇవి చెవిటోడి ముందు శంఖం ఊదినట్లు ఇలాంటి మాటలను సైతం బేఖాతర్ చేస్తూ యువత వేగంగా వెళ్లడమే తమ అభిమతం అనే మొండి వైఖరితో ముందుకు వెళుతూ అనేక ప్రమాదాలను కొని తెచ్చుకుంటూ వారి తల్లిదండ్రులకు తీవ్ర ఆవేదనను, ఎనలేని గర్భశోకాన్ని మిగుల్చుతున్నారు అనే మాట సత్యదూరం కాదు. ఏదిఏమైనా ఈమితిమీరిన వేగంఅనే విషనాగుకుఅత్యంత అనారోగ్యపు అలవాటుకు పాదాక్రాంతం, బానిస అవ్వడమేగాక వేగంగా వెళ్లడం అనేది ఒక వెలంవెర్రిగా భావి స్తున్న యువత కోరికోరి పులి బోనులో అడుగుపెట్టినట్టుగా వీరి జీవితాలను వీరే సర్వనాశనం చేసుకుంటున్నారు. ఏమైన ప్రతియేడాది దేశ,రాష్ట్ర వ్యాప్తంగా ఏదో ఒక సందర్భంలో వేలాది మంది యువత ఈ అదుపు తప్పినవేగంకారణంగా తమవిలువైన ప్రాణాలనుమృత్యు కూపంలోకి నెట్టి వేసుకుంటుండటం అత్యంత దిగ్భ్రాంతికరం. ఇప్పటికైనాయువత తామువివేకంతో వ్యవహరించి తమ వేగానికి ముకుతాడు వేయకపోతే, కాస్త ఒళ్లు దగ్గర పెట్టుకొని నిదానమే ప్రదానం అనేపెద్దల నానుడికి కట్టుబడి యువతవ్యవహరిస్తే అది మీకు, ఈ సమాజానికి ఎంతో ఆరోగ్యకరం.కాబట్టి నేటియువత రేపటి మనదేశబంగారు భవిష్యత్‌కు ఆశాకిరణాలు అనే అత్యంత ప్రధానమైన విషయాన్ని నేటియువత ఎల్లవేళలా గుర్తుపెట్టుకొని మసలుకుంటూ మితిమీరినవేగం అనే గుర్రానికి సంకెళ్లు వేయక తప్పదు.అలాచేస్తే అటు మిమ్మల్ని నమ్ముకున్న మీ తల్లిదండ్రులకు, ఇటు ఈ దేశానికి ఎంతో మేలు చేసిన వారవుతారు. ●

# పచ్చనాకుల నెత్తుటి గాయానికి 43యేళ్లు!

ఏబూసి ఆగయ్య

అది వసంత రుతువు ముగిసి వేసవి మరింత ముదురుతున్న కాలం.అక్కడరాలిపడ్డవి ఎండుటాకులు, రాలకులు కాదు అడవి నుంచి వరుసబెట్టి వచ్చిన పచ్చనాకులు తమహక్కుల కోసం జీవనం కోసం అడవి ఉత్పత్తులపై ఆధిపత్యం కోసం పోడు వ్యవసాయం కోసం నినదించిన పాపానికి గుండ్ల వర్షంకురిపించగా అడవి అంత నెత్తురుమయమై ఎందరో ఆదివాసులు నేలకొరిగారు. మూగజీవులైన ఆదివాసులపై తూటాల వర్షం కురిసి ఎంతో మంది గిరిజనులు తమ ప్రాణాలుకోల్పోయినారు. ఈ గిరిజన పోరాటం ఖండాంతర ఖ్యాతిని పొంది ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన పోరాటంగా చరిత్రకెక్కింది. అనేక దశాబ్దాలుగా ఆదిలాబాద్ జిల్లాలోని ఆదివాసులు కూడు లేక కనీస సౌకర్యాలు లేక జల్ జంగిల్ జమీన్ అనే అటువంటి నినాదం మీద సమీకృతం అవుతున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో 52 శాతం భూభాగం అడవులతోటి నిండి ఉంటుంది. ఆదివాసీలపై ఒకవైపు ఫారెస్ట్ సిబ్బంది దౌర్జన్యాలు అణచివేత ఉండగా మరొకవైపు షావుకార్ల దోపిడీ విపరీతంగా కొనసాగేది. తిండిలేక వారు విషపు గడ్డలు, కందలు తిని బతికే పరిస్థితులు. స్వాతంత్య్రం రాకపూర్వం పరిస్థితులు ఎలా ఉండెనో 1981 నాటికి కూడా ఆదిలాబాద్ జిల్లా గిరిజనుల దుస్థితి అలాగే ఉంది. అభివృద్ధి లేక దారులు లేక గూడాలలో వాగులు వంకలు దాటుకొని ఇప్పపువ్వు, బంక, తేనె లాంటి అటవి ఉత్పత్తులపై ఆధారపడి బతికేవారు. అడవిలో గోండు కొలాం, కొయితూర్, కోయ తదితర ఏడుజాతుల ఆదివాసులు జీవిస్తుంటారు. గిరిజనులలో ఒక హక్కుల కోసం అలజడి మొదలైంది. గిరిజనుల గూడాలలోకి పోరకల దొరలు రంగ ప్రవేశం చేశారు. శ్రీకాకుళం పోరాటానంతరం 1978లో జగిత్యాల, సిరిసిల్ల, రైతాంగ పోరాటాల నిప్పురవ్వ క్రమంగా ఆదిలాబాద్ జిల్లా గిరిజన గూడాలలోకి పాకింది. జిల్లాలోని తూర్పు ప్రాంతానికి చెందిన విప్లవ నాయకులు గిరిజన గ్రామాల్లోకి వెళ్లి గోండు భాషను, వారి సంస్కృతిని నేర్చుకొని వారి సమస్యలపై వారిని చైతన్యపరచడం మొదలుపెట్టారు. గిరిజనులు పోడు వ్యవసాయం చేసుకుంటే ఫారెస్ట్ అధికారుల, చౌకీదారుల దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేయబడింది. ఈ క్రమంలో ఉట్నూరు సమీపంలోని పలు గోండు గ్రామాలైన పిప్పల్‌దరి, కేస్లీ గూడ, దస్నాపూర్, తిప్పిరి, పిట్టబొంగారం తదితర గ్రామాలలో గిరిజనులు చేసుకుంటున్న పోడు వ్యవసాయాన్ని ఫారెస్ట్ అధికారులు అడ్డుకొని కేసులు బనాయించారు. అయినా ఆది వాసులు తమ పోడు వ్యవసాయం కోసం గుట్టలపైన, కొండలపైన కొనసాగిస్తూ ఉండేవారు. జొన్నలు, మక్క, కందులు, పత్తి, సోయ తదితర పంటలను పండించేవారు. ఈ క్రమంలో ఫారెస్ట్ వారు గిరిజనుల పోడు వ్యవసాయాన్ని అడ్డుకోవడానికి పోలీసులకు ఫిర్యాదు చేసివారిని గోండు గ్రామాలపై ఉసికొల్పారు. ఇలాంటి సమయంలో ఉట్నూరు సమీప గ్రామాలలో పోడు చేసుకుంటున్న గిరిజనులను



అడ్డుకోవడానికి వచ్చిన పోలీసులను ఎదురించి ఏడుగురు పోలీసులను అడ్డుకొని తరిమికొట్టారు. దీనితో ఈ ప్రాంతంలో గ్రామాలపై గిరిజనులపై పోలీసుల వేధింపుల నిఘా పెరిగింది. గిరిజనులలో అన్నల సంబంధాలు, కార్యకలాపాలు మరోవైపు విస్తృతమైనవి. ఆకుల రేట్లు,కూలి రేట్లు ఇతర వారి హక్కుల కోసం వారుపోరాట కార్యక్రమాలు మొదలు పెట్టినారు. పీపుల్స్‌వారుకు చెందిన జిల్లాలోని అగ్రనాయకులు గిరిజన హక్కుల కోసం పోరాడేందుకు గిరిజన రైతు కూలీసంఘాన్ని 1981 ఆరంభంలోనే ఏర్పాటు చేసి మొట్టమొదటి సభను ఉట్నూరు తాలుకలోని ఇంద్రవెల్లిలో 1981 ఏప్రిల్ 20న నిర్వహించ తలపెట్టినారు. అయితే ఈ సభను విజయవంతం చేయాలనే సంకల్పంతో వార్ నాయకులు నెల రోజుల ముందునుండే సన్నాహక కార్యక్రమాలు ప్రారంభించారు. అప్పటికే జిల్లాలో నలుదిశల వారి కార్యక్రమాలు వ్యాపింపచేస్తున్న నాయకులలోఇరువురు ప్రధానఅగ్రనాయకులైన గజ్జెల గంగారాం, ఆనంద్‌లు ఈకార్యక్రమం విజయవంతానికి పూర్తిగా పూనుకున్నారు.వీరిని అనుసరిస్తూ సాగర్‌బందెల రాములు, పులి మధునయ్య అజ్ఞాతంగా గిరిజనుల్లో పట్టు సాధిస్తూ గిరిజనుల్లో సంఘాన్ని బలోపేతం చేస్తున్నారు. ఇంద్రవెల్లి సభ కొరకు దాన్ని అన్ని విధాలుగా సక్సెస్ చేసేందుకు 20 మంది వరకు యువకులను 20 రోజుల ముందే ఆదిలాబాద్‌కు పంపించి అక్కడ ఆదిలాబాద్, ఉట్నూర్, నిర్మల్, జయనూర్ ఏరియాలలో పలు కార్యక్రమాలను చేపట్టారు. అయితే సభకు పోలీసులు అనుమతిని నిరాకరించారు. నాలుగు రోజుల ముందునుండే ఆదిలాబాద్,ఉట్నూరు చుట్టుపక్కల ప్రాంతాలలో నిర్బంధం, నిఘాను పెంచారు. ఆదిలాబాద్ గిరిజన నేత కటియాతోపాటు కొందరిని ముందుగానే అదుపులోకి తీసుకున్నారు. పట్టణంలో వాల్‌పోస్టర్లు వేస్తున్నవారిని సభకు రెండు రోజుల ముందే అరెస్టుచేశారు. గదిపైన దాడి చేసి 15మంది పైగా యువకులను తీసుకువెళ్లినారు. మొత్తం సభ జరగకుండా 144 సెక్షన్‌ను విధించి నిషేధాజ్ఞలను ప్రకటించారు.అయినా ఈవిషయం తెలియని గిరిజనులు 1981 ఏప్రిల్ 20 ఇంద్రవెల్లి సభకు భారీ ఎత్తున తరలిండ్రు. దీంతో ఇంద్రవెల్లి పట్టణం కోలాహాలంగా మారింది. పోలీసులు ఒకవైపు హెచ్చరిస్తున్నారు.సభాస్థలి నిండుకుండడంతో చెదరగొట్టే ప్రయత్నం చేశారు. అయినా గిరిజనులు వెనుదిరగకపోవడంతో అక్కడే ఉన్న ఆర్.డి.ఓ గిరిజనులపైకి ఫైరింగ్ ఆర్డర్ ఇచ్చినారు. దీనితో ఆదివాసులపైన పోలీసులు తూటాల వర్షం కురిపించారు. గిరిజనులు ఎక్కడికక్కడ చెల్లాచెదురుగా పరుగెత్తినారు.అనేక మంది తూటాలకు నేలకొరిగినారు. 63మంది గిరిజనులు అక్కడ నెలకొరిగినారు. ఇది దేశంలో మరో జలియన్‌వాలా బాగ్ ఘటనగా మారినది. హక్కుల కోసం ఐక్యతను ప్రకటించిన మూగజీవాలపై తుపాకులతో ప్రభుత్వం సమాధానం చెప్పడంతో ఒక్కసారిగా దేశంలోని ప్రజాస్వామిక శక్తులు నివ్వెరపోయాయి. కేవలం13మందే చనిపోయినట్లుగా ప్రభుత్వంప్రకటించింది. గిరిజన సంఘాలు20మంది పేర్లను సేకరించి ప్రకటించింది. ఆదిలాబాద్ జిల్లాలో జరిగిన ఈమహాత్తర తిరుగుబాటు పాలకవర్గాలను కుదిపివేసినది.గిరిజనుల సమస్యలను ఏనాడూ గుర్తించని ప్రభుత్వాలు ఒక్కసారిగా వారు వారిహక్కులకోసం నినదించడంతో వారిని కాల్చి చంపినఘటన భారతదేశంలో ప్రజాస్వామిక శక్తులను ఆలోచింపచేసింది.42 సంవత్సరాలు గడిచినప్పటికి ఇంద్రవెల్లిపోరాట నెత్తుటి గాయం అక్కడి ప్రజలు, గిరిజనులు ఇంకా మరిచిపోలేదు. ●

వాటర్ ట్యాంక్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన

## ఆర్డీవో

...వసంతారాయుడు



7 లో..



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

అక్రమాల లోగిళ్లు

# సబ్ రిజిస్టర్ కార్యాలయాలు

- లేఖరి, సబ్ రిజిస్టర్ భాయి భాయి.
- అంబాజీపేట రిజిస్ట్రేషన్ ఆఫీస్‌లో బయట పడ్డ భూ బాగోతం

**కోనసీమ బ్యూరో, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :**

అక్రమ రిజిస్ట్రేషన్లు చేయడంలో సబ్ రిజిస్టర్ కార్యాలయాలు పోటీ పడుతున్నాయి. డబ్బే ప్రధానంగా భావించే సబ్ రిజిస్టర్లకు డాక్యుమెంట్ రైటర్స్ వారిదిగా నిలుస్తున్నారు. ఆస్తిపై హక్కు లేని వారికి కూడా రిజిస్ట్రేషన్ చేస్తూ దొంగ దారులు వెతుకుతున్నారు. కోర్టులో ఉన్న వివాదాలను సైతం తమకు అనుకూలంగా మార్చుకుంటూ అక్రమార్కుల వద్ద నుంచి భారీగా దండుకుంటున్నారు. అమలాపురం సబ్ రిజిస్టర్ కార్యలయంలో ఈ భోగాతలు ఎన్నో ఎన్నో.. ఆస్తి మీద అయినా ఆన్లైన్ కాకపోతే అంతే సంగతులు అన్న రీతిలో సబ్ రిజిస్టర్ వ్యవహరిస్తున్న తీరు హక్కుదారులను భయబ్రాంతులకు గురిచేస్తుంది. ఇదిలా ఉంటే అంబాజీపేట లోని భూభాగతం కొత్త మలుపులు తిరుగుతోంది..

- తరువాయి 7లో..






# పరి 'మితి' మీరుతున్నారు.!

- ఇసుక ర్యాంపులో ఇష్టారాజ్యం..
- పరిమితికి మించి ఇసుక ఎగుమతులు
- జొన్నాడ, వేమగిరి, బుర్రిలంక లో ఇదే తంతు
- చోద్యం చూస్తున్న అధికారులు.?

**ఉమ్మడి తూర్పుగోదావరి బ్యూరో, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:**

పరిమితికి మించిన ఇసుక లోడులు.. అత్యంత వేగంగా దూసుకుపోయే భారీ వాహనాలు.. కనీసం ఏమాత్రం నిభందనలు పాటించక అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.. దీనికితోడు ర్యాంపు నిర్వాహకుల ఇష్టారాజ్యం.. పర్యవేక్షించాల్సిన అధికారుల ఉదాసీనత వెరసి లారీ యజమానులకు కాసులు కురిపిస్తోంది..
అటు రవాణాశాఖ అధికారులు కానీ, ఇటు పోలీసులు కానీ పట్టించుకోకపోవడంతో వీరి ఆగడాలు మితిమీరుతున్నాయి... డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని కొత్తపేట నియోజకవర్గంతోపాటు, తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని రాజమహేంద్రవరం రూరల్, వేమగిరి, బుర్రిలంక తదితర ప్రాంతాల్లోని ఇసుక రీచ్‌ల నుంచి ఇసుక లోడుతో

- తరువాయి 7లో..



## కొణిదల నాగబాబుతో బత్తులమర్యాదపూర్వక భేటీ

**కోరుకొండ ఏప్రిల్ 19 (ప్రభాతవార్త) :** జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన, పి.ఎ.సిసభ్యులు కొణిదలనాగబాబుని హైదరాబాద్ లో ఆయన ఆఫీసుకి వెళ్లి రాజానగరం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు బత్తుల బలరామకృష్ణ గౌరవపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలుతెలియజేసారు. ఈ సందర్భంగా బత్తుల బలరామకృష్ణ ఒక ప్రకటన ద్వారా తెలియజేస్తూ, నాగబాబుఎప్పుడూ చిరునవ్వులు చిందిస్తూ, అప్పుడప్పుడు ఎంతో గంభీరంగా ఉంటూ తమ్మునికిసేనానివలేరక్షణ కవచంలా ఉంటూ వర్తమాన రాజకీయాలు, సామాజిక అంశాలను, చారిత్రాత్మకకోణాలను వాస్తవిక దృక్పథంతో అవగాహన పరుచుకుంటూ ఉంటారని, జనశ్రేణులకు రాజకీయ విలువలను, లక్ష్యాలను, బోధిస్తూ సందర్భాన్ని బట్టి ప్రత్యర్థులకు ఛలోక్తులు,పంచ్ లు విసురుతూ తనదైన శైలిలో

- తరువాయి 7లో..





## రాజోలులో విద్యుత్ షాక్..

స్తంభం పై వేలాడిన విద్యుత్ సిబ్బంది..

7 లో..

పవిత్ర రంజాన్ ఐక్యతకు

## నిదర్శనం

మంత్రి విశ్వరూప్



7 లో..



విత్తు నుంచి విక్రయం వరకు ప్రతి దశలోనూ రైతులకు

# అండగా నిలుస్తున్న ప్రభుత్వం

- మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ
- లక్ష్యాల మేరకు ఆర్‌బీకేల ద్వారా మద్దతు ధరకు బోండాలు రకం ధాన్యం కొనుగోలు

**కాకినాడ బ్యూరో ,ఏప్రిల్ 19 (ప్రభాతవార్త) :** రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి నేతృత్వంలో రైతుల సంక్షేమానికి, వ్యవసాయ రంగ అభివృద్ధికి విశేష కృషిచేస్తోందని రాష్ట్ర బీసీ సంక్షేమంబీ సమాచార, పౌర సంబంధాలుబీ సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. బుధవారం కాకినాడ జెడ్పీ కార్యాలయ సమావేశ మందిరంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జెడ్పీ ఛైర్‌పర్సన్ విప్పర్తి వేణుగోపాలరావు అధ్యక్షతన జరిగింది. మంత్రి దాడిశెట్టి రాజా, పార్లమెంటు సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి, కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా, డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ హెచ్‌ఎం ధ్యానచంద్, జెడ్పీ ఉపాధ్యక్షులు బుర్రా అనుబాబు, ఎమ్మెల్సీలు తోట త్రిమూర్తులు, చిక్కాల రామచంద్రరావు, ఐ.వెంకటేశ్వరరావు, అనంత ఉదయ్ భాస్కర్, బి.ఇజ్రాయేలుబీ అనపర్తి, జగ్గంపేట, రాజానగరం, రంపచోడవరం

- తరువాయి 7లో..



## ఘనంగా విద్యార్థుల వార్షికోత్సవ వేడుకలు

**ఏప్రిల్ 19 (ప్రభాతవార్త ):** పి. గన్నవరం మండలంలోని ఆర్. ఏనుగుపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద విద్యార్థులు వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన వివిధ నృత్య ప్రదర్శనలు, నాటకాలు, తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్, మండల విద్యాశాఖ అధికారి కోన హేలీన పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.చిరంజీవి రావు, స్కూల్ మానిటరింగ్ కమిటీ చైర్మన్ చప్పిడి శ్రీరామ్ శెట్టి, గ్రామ సర్పంచ్ దొమ్మేటి పార్వతి శివ రామన్, ఎంపీటీసీ యాండ్ర విజయ లక్ష్మి నాగేశ్వర రావు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కరోనా పాజిటివ్ కేసులు నమోదు

**అంబాజీపేట, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** మండలంలో రెండు కోవిడ్ పాజిటీవ్ కేసులు నమోదు అయినట్లు అంబాజీపేట పీహెచ్సీ వైద్యాధికారి కె.ఎస్.శ్రీనివాస్ బుధవారం తెలిపారు. వీరు ఇరువురు అమలాపురం ఏరియా ఆస్పత్రిలో కరోనా పరీక్షలు చేయించుకున్నారన్నారు. మాచవరం, ఇసుకపూడి గ్రామాల్లో ఒక్కొక్క కేసు నమోదు అయ్యిందన్నారు. ప్రస్తుత వాతావరణంలో కోవిడ్ కేసులు పెరుగుతున్నాయని, వీటితో పాటు జ్వరాలు అధికంగా ఉన్నాయన్నారు. జ్వరం, రొంప ఉంటే తక్షణమే వైద్య పరీక్షలు చేయించుకుని వారం రోజులు పాటు విశ్రాంతి తీసుకోవాలన్నారు. ఇప్పటికే గ్రామాల్లో ఫీవర్ సర్వే ప్రారంభించామన్నారు.

## రాముకు రాపాక పరామర్శ

**సఖినేటిపల్లి, ఏప్రిల్ 19,ప్రభాత వార్త:** మండలంలోని అప్పనరాముని లంక గ్రామ శాఖ వైకాపా అధ్యక్షుడు బర్రె రాముని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు బుధవారం పరామర్శించారు.బర్రె రాము తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట వైకాపా నాయకులు కే ఎస్ ఎన్ రాజు,అశోక్,వెంకట్ తదితరులు ఉన్నారు.

## ఓషధీకృత రాగిజావ పంపిణీ



**అమలాపురం,ఏప్రిల్19,ప్రభాతవార్త :** అమలాపురం నల్లవంతెన ఎర్రవంతెన మధ్య గల కాలభైరవ శక్తిస్థల్ నందు ఓషధీకృత రాగిజావ,చల్లని మజ్జిగను పంపిణీ చేస్తున్నారు.బాటసారులు,వాహన చోదకులు సేద తీరేందుకు చలువపందిరి నీడలో గౌతమ మహర్షి అక్షయపాత్ర ఆధ్వర్యంలో గత ఆరు రోజుల నుండి ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. నల్లా హరిప్రియ 2వేలు, భక్తుడు 3వేలు, విస్సు శిరీష 3వేలు, కడియం భైరవస్వామి 3వేలు,నామన శేఖర్ విరాళం అందించారని నిర్వహకులు పోతురాజు రామకృష్ణారావు తెలిపారు.



## మట్టి నమూనా సేకరణ పై శిక్షణ

**మలికిపురం ఏప్రియల్ 19 ప్రభాత వార్త :** మల్కిపురం మండలం రైతు భరోసాల కేంద్రంలో మట్టపర్రు ప్రాంతములు వ్యవసాయ భూములు మట్టి నమూనాలను సేకరణ పై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారి రాకేష్ విలేజ్ అగ్రికల్ అసిస్టెంట్లు నమోనాలను సేకరించడం జరిగింది. వ్యవసాయ భూముల నుంచి 50% నమూనాలు సేకరించి వాటి ఫలితాలు రైతులకు అందజేసేలా ప్రణాళికలు తయారు చేయడం భూముల పోషక విలువల శాతాన్ని అంచనా వేయటం తద్వారా రైతులు ఏమొతదులో ఎంత ఎరువులు వినియోగించాలి అనేది తెలియజేయబడుతుంది. మలికిపురం మండలంలో ఉన్న అన్ని ఆర్.బి.కె పరిధిలో ఈ కార్యక్రమాలు ప్రారంభించడం జరిగిందని వ్యవసాయ సలహా మండలి ఛైర్మెన్ నల్లి శివమర్ అన్నారు.

## రాష్ట్రంలో వైసీపీ దుష్ట పరిపాలన అంతం చేయాలి..

### గంటి హరీష్ మాధుర్


**అల్లవరం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైసీపీ దుష్ట పరిపాలన సాగుతుందని, రాబోయే ఎన్నికల్లో ఓటు ద్వారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సుపరిపాలన అందించే ప్రభుత్వాన్ని తెచ్చుకోవలసిన బాధ్యత అందరిపై ఉందని అమలాపురం పార్లమెంటరీ నియోజకవర్గం ఇంచార్జ్ గంటి హరీష్ మాధుర్ బాలయోగి అన్నారు. అల్లవరం మండలం ఎస్.పల్లిపాలెంలో పార్టీ మండల అధ్యక్షులు దెందుకూరి సత్తిబాబు రాజు ఆధ్వర్యంలో ఎస్.పల్లిపాలెం గ్రామ కమిటీ అధ్యక్షులు కొల్లు నిర్గనరావు అధ్యక్షతన ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హరీష్, అమలాపురం అసెంబ్లీ నియోజవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో ఆనందరావు మాట్లాడుతూ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ వారి సమస్యలు తెలుసుకుంటూ సమస్యకు తగిన పరిష్కారం చూపుతానని తెలిపారు. గ్రామంలో తీవ్రంగా నీటి కొరత ఉందని, గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంకును నేటి ప్రభుత్వం రద్దు చేసిందని, మరలా నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవ్వగానే గ్రామంలో నీటి



సమస్యను తీరుస్తామని మంచినీటి వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సి సెల్ కార్యదర్శి బత్తుల ప్రసాద్,రాష్ట్ర తెలుగు మహిళా ఉపా అధ్యక్షురాలు చిల్లా జగదీశ్వరి,నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు వేగిరాజు వెంకట రాజు,జిల్లా అగ్నికుల క్షత్రియ సంఘం అధ్యక్షులు లంకే భీమరాజు,రాష్ట్ర ఐటిడిపి కార్యదర్శి కాట్రు శ్రీను బాబు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొప్పానాతి తాతాజీ,అమలాపురం పార్లమెంట్ టీఎన్ టీయుసీ అధికార ప్రతినిధి కాశీన జయనాధ్,అమలాపురం నియోజకవర్గం తెలుగు యువత ప్రధాన కార్యదర్శి ఆవుపాటి గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చిన వైస్సార్సీపీ ప్రభుత్వం

**• మీ భవిష్యత్ మా బాధ్యతలో జ్యోతుల నెహ్రూ**



**కిర్లంపూడి(గండేపల్లి): ఏప్రిల్ 19:** కిర్లంపూడి మండలం వీరవరంలో మీ భవిష్యత్తు మా బాధ్యత కార్యక్రమంలో ఇంటింటికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రభుత్వ పాలనను ఎండగట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్థాయిలో రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చిన ప్రభుత్వం వైసీపీ అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం అని, గ్రామాల కలయకతోనే భారత దేశం ఏర్పడిందని, గ్రామ పంచాయితీ లకు రాజ్యాంగ పరంగా నిధులు ఇవ్వాల్సిన బాధ్యత రాష్ట్రానికి, కేంద్ర ప్రభుత్వానికి ఉందని అందులో భాగంగా మన రాష్ట్రానికి కేంద్రం ఇచ్చిన నిధులను పక్కకు మళ్ళించి గ్రామీణాభివృద్ధి ని నిర్వీర్యం చేసిందన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ సమయంలో పంచాయితీ రాజ్ వ్యవస్టలో అనేక అవార్డులను గెలవడం జరిగిందని అటువంటిది ఈ ప్రభుత్వం లో ఒక్క అవార్డ్ ను గెలవలేక పోవటం రాష్ట్రానికి అవమానం అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి 13 అవార్డులు వచ్చినవని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరచి మీ పరిపాలన పరిస్థితి ఏంటో తెలుసుకోవాలని నెహ్రూ అన్నారు. రాష్ట్రంలో దళితులకు భద్రత లేకుండా పోయిందని ఈ ప్రభుత్వానికి రాజ్యాంగం పట్ల గౌరవం లేదు, రాజ్యాంగ వ్యవస్థల పట్ల అవగాహన లేదని అన్నారు. మళ్లీ గ్రామ స్వరాజ్యం రావాలంటే తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇచ్చి రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా నన్ను గెలిపించండి ముఖ్యమంత్రిగా చంద్రబాబుని గెలిపించండి అని నెహ్రూ కోరారు. ఈ కార్యక్రమంలో జంపన సీతారామచంద్ర వర్మ, కంచుమర్తి రాఘవ, గొల్లపల్లి సూరిబాబు, గోడే బాల, సూరిశెట్టి శివ, ఇంటి తమాజీ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## జీర్ణవ్యవస్థలో కాలేయం కీలక అవయవం..

### మెడికవర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ ఉమామహేశ్వరరావు

**కాకినాడ రూరల్,ఏప్రిల్19(ప్రభాతవార్త):** స్థానిక అచ్చంపేట జంక్షన్ లో అత్యాధునిక వైద్య సదుపాయాలతో సేవలందిస్తున్న మెడికవర్ హాస్పిటల్ లో ప్రపంచ కాలేయ దినోత్సవం పురస్కరించుకొని బుధవారం కాలేయం పనితీరుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మానవుని శరీరంలోని జీర్ణవ్యవస్థలో కాలేయం కీలకమైన అవయువంగా పరిగణిస్తామని పేర్కొన్నారు.ఇది జీవక్రియ, రోగనిరోధక శక్తి, జీర్ణ క్రియ వంటి వాటికి దోహదం చేస్తు శరీరంలో అతిపెద్ద గ్రంధిగా పనిచేస్తుందని తెలిపారు. శరీర జీర్ణవ్యవస్థలో కాలేయం పనితీరు పూర్తిగా భిన్నంగా ఉంటుందని కాలేయం పూర్తిగా నాశనం అయ్యే వరకు ఎలాంటి సంకేతాలను ఇవ్వదు కాబట్టి ఎటువంటి సమస్యలు లేవని కాలేయాన్ని శ్రద్ధ చూపకపోవడం కచ్చితంగా ముప్పే వస్తుందన్నారు. కాలేయ సంబంధిత



వ్యాధి బారిన పడిన వారికి కాళ్లు ,చీలమండలలో వాపు, ఆకలి లేకపోవడం, వికారం, వాంతులు, జ్వరం, కామెర్లు, కడుపు నొప్పి, మూత్రం రంగులో మార్పు, పొట్ట చుట్టూ దురద, ఎరుపు చర్మం, మలంలో రక్తం మొదలైన లక్షణాలు కనిపిస్తాయి అని వ్యాధి లక్షణాలు ప్రబలంగా ఉన్నట్లయితే తక్షణం వైద్యుల్ని సంప్రదించాలని సూచించారు. అతిగా మద్యం సేవించడం వల్ల కాలేయానికి ఇన్ఫెక్షన్స్ లోకి సిర్రోసిస్ రావడం జరుగుతుందని , హెపటైటిస్ బీ, సి వంటి వైరల్ ఇన్ఫెక్షన్స్ కాలేయానికి వచ్చే ఇన్ఫెక్షన్స్ అన్నారు . ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని, మనం తీసుకునే ఆహారంలో ఆకుకూరలను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు

## ఎండలు మండుతున్నాయి.. చలివేంద్రాలు ఏర్పాటు చేయండి



**ప్రత్తిపాడు ఏప్రిల్ 19, ప్రభాత వార్త :** ఎండలు మండుతున్నాయి కాబట్టి స్వచ్ఛంద సంస్థలు చలివేంద్రాల ఏర్పాటుకు కృషి చేయాలని ప్రత్తిపాడు సిఐ కె కిషోర్ బాబు పిలుపునిచ్చారు. ప్రత్తిపాడు ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద శ్రీ ఉదయ్ కిరణ్ ఆటో యూనియన్ ఓనర్స్ అండ్ డ్రైవర్ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన చలివేంద్ర శిబిరాన్ని ప్రారంభించారు. ప్రత్తిపాడు సిఐ కె.కిషోర్ బాబు,ప్రత్తిపాడు ఎస్ఐ ఎమ్.పవన్ కుమార్ లు ముఖ్య అతిథులుగా హాజరై శిబిరం పెట్టిన యూనియన్ ని అభినందించారు. ఆర్టీసీ బస్ కాంప్లెక్స్ ప్రక్కన మేరీ మాత విగ్రహం ఆటో స్టాండ్ వద్ద చలివేంద్రం ప్రారంభోత్సవం చేసి ఉన్నారు .ఈ కార్యక్రమంలో శ్రీ ఉదయ్ కిరణ్ ఆటో యూనియన్ సభ్యులు ప్రముఖ న్యాయవాది బి మధు బాబు, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బండి అబ్బాయి, మాల మహానాడు జిల్లా ప్రెసిడెంట్ మాత బాపిరాజు రిక్షా కార్మికులు తదితర సభ్యులు పాల్గొన్నారు



## యూనివర్సిటీ క్రీడల్లో కిమ్స్ విద్యార్థుల ప్రతిభ

**అమలాపురం,ఏప్రిల్19,ప్రభాతవార్త :** డా.వైఎస్ఆర్ యూనివర్సిటీ అఫ్ హెల్త్ సైన్సెస్ విజయవాడ నిర్వహించిన ఇంటర్ కాలేజీ పురుషుల క్రీడా పోటీలలో కిమ్స్ మెడికల్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈనెల12వ తేదీ నుండి16వతేదీ వరకు నెల్లూరు నారాయణ మెడికల్ కాలేజ్ ప్రాంగణంలో నిర్వహించిన 2022-23 ఇంటర్ కాలేజీ పురుషుల క్రీడా పోటీలలో కిమ్స్ మెడికల్ కళాశాల విద్యార్థులు ఫుట్ బాల్ పోటీలలో కిమ్స్ మెడికల్ కళాశాల విద్యార్థులు తృతీయ స్థానం పొంది కప్ మరియు ప్రశంసా పత్రాలు పొందారు.విద్యతో పాటు క్రీడలలో కూడా అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులను కిమ్స్ చైర్మన్ కె.వి.వి. సత్యనారాయణ రాజు,ఎం.డి. రవి కిరణ్ వర్మ, కిమ్స్ కళాశాల డీన్ డా.ఆనంద్ ఆచార్య, జనరల్ మేనేజర్ రమేష్ అభినందించారు.

## న్యాయవాదుల నిరసన

**ముమ్మిడివరం ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** హైకోర్టు సీనియర్ న్యాయవాదులు సుంకర రాజేంద్రప్రసాద్ జడ శ్రావణ్ కుమార్ గొట్టిపాటి వెంకట రామకృష్ణ ప్రసాద్ లను విజయవాడ ప్రొఫెషనల్ ఫోరం రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరైనందుకు సిఐడి పోలీసులు కేసు నమోదు చేయడం పట్ల ముమ్మిడివరంలో న్యాయవాదులు బందా వెంకట సుబ్రహ్మణ్యేశ్వర రావు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు సిఐడి పోలీసుల దౌర్జన్య చర్యలకు నిరసనగా ఆల్ లాయర్ అసోసియేషన్ (అలా)ముమ్మిడివరం అధ్యక్ష కార్యదర్శులు ముమ్మిడివరం బార్ అసోసియేషన్ న్యాయవాదులు ధోనిపాటి ఆంజనేయులతోపాటు పలువురు విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు ఇప్పటికైనా పోలీసులు న్యాయవాదులు పట్ల వేధింపు చర్యలు మానుకోవాలని ప్రభుత్వానికి పోలీసులకు వారు విజ్ఞప్తి చేశారు

## ఫ్లెక్సీల ధ్వంసం ముగ్గురు అరెస్ట్

**ముమ్మిడివరం ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫ్లెక్సీల ధ్వంసం కేసులో బుధవారం ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు ముమ్మిడివరం ఎస్సై కే సురేష్ బాబు తెలిపారు ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు దీనిపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు చిగురు మల్లి సాయి ప్రకాష్ గంటి రమేష్ మట్టా శ్రీనివాసరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా పెట్ట వారి పేట పెద్ద వంతెన వద్ద ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను గేదెలంకకు చెందిన దొంగ నాగకృష్ణ తానేలంకకు చెందిన బొక్క మనోహర్ ముమ్మిడివరం పెద్ద వంతెన సమీపానికి చెందిన ఒక మైనర్ బాలుడు ధ్వంసం చేసినట్లు పోలీసులు విచారణలో తేలింది దీంతో ముగ్గురిని బుధవారం అరెస్టు చేసి మేజర్ యువకులను ముమ్మిడివరం కోర్టుకు హాజరపరచగా మైనర్ బాలుడును రాజమండ్రి జువైనల్ కోర్టుకు హాజరుపరిచినట్లు ఎస్సై కే సురేష్ బాబు తెలిపారు

## వ్యక్తి అదృశ్యం పై కేసు నమోదు

**మామిడికుదురు.ఏప్రిల్19 ప్రభాతవార్త :** మామిడికుదురు మండలంలోని ఈదరాడ గ్రామానికి చెందిన లింగోలు శ్రీనివాసరావు(34)అదృశ్యం పై భార్య గంగాభవానీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు నగరం ఎస్.ఐ. షేక్ జానీబాషా బుధవారం తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శ్రీనివాసరావు కాకినాడ కు చెందిన లారీ పై గత ఆరు నెలల నుండి క్లినర్ గా పనిచేస్తున్నాడని అయితే డ్యూటీకి వెళ్లిన అతను ఈనెల13వ.తేదీ నుండి కనిపించడం లేదని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ. తెలిపారు.

## చిన్నారులకు ఆధార్ తప్పని సరి

**అంబాజీపేట, ఏప్రిల్ 19, ప్రభాత వార్త..** అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు ఆధార్ నమోదు తప్పనిసరిగా చేయాలని సీడీపీఓ కేబీఎల్డీ కుమారి అన్నారు. అంబాజీపేట మండల పరిషత్ కార్యాలయ సమావేశపు హాలులో అంగన్వాడీ టీచర్లతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రం పరిధిలో ఉన్న చిన్నారులను గుర్తించి వారికి ఆధార్ నమోదు చేయించాలన్నారు. అనంతరం వైఎస్సార్ యాప్లో ఆధార్ను అప్లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఈఓపీఆర్డీ బి.మమత, సూపర్వైజర్లు ఎం.రమాదేవి, వీఎస్వి మహాలక్ష్మి, ఎస్.వెర్నియ తదితరులు పాల్గొన్నారు.



# పరి'మితి' మీరుతున్నారు.!

వెళ్తున్న లారీలు పరిమితికి మించి ఇసుకను లోడ్ చేసుకుని రోడ్లపై అరచాకాన్ని సృష్టిస్తున్నాయి. రీచ్ నిర్వాహకులతో లాలూచీ పడి మరీ అధిక లోడులతో పరిమితి మించి ఇసుకను రవాణా చేస్తుండగా రోడ్లపై రాకపోకలు సాగించే ప్రజలు మాత్రం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు మితిమీరిన వేగం, టిప్పర్లపై భాగంలో ఎటువంటి బరకాలు కప్పకుండా ఇసుకను రవాణా చేస్తుండగా కొన్ని లారీలు అయితే పేరుకే చిన్న బరకం కానీ, మెస్ కానీ కట్టి మమ అనిపించేస్తున్నారు. దీంతో రోడ్లపై ద్విచక్రవాహనాలపై ప్రయాణాలు చేస్తున్న వందాది మంది ప్రమాదాలబారిన పడుతున్నారు. ఉన్నఫళంగా ఇసుక కళ్లల్లోకి పడడంతో ఈ హఠాత్‌పరిణామానికి వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటీవల కాలంలో ఈ తరహా ప్రమాదాలు ఎక్కువయ్యాయి..

**అధికారులేంచేస్తున్నారు..** జన్నాడ ఇసుక రీచ్ నుంచి నిత్యం వందల సంఖ్యలో లారీలు ఇసుక లోడుతో తిరుగుతున్నాయి. ముఖ్యంగా జన్నాడ నుంచి మండపేట రోడ్డుమీదుగా పదుల సంఖ్యలో టిప్పర్లు వెళ్తుండగా ఏ వాహనాన్ని పరిశీలించినా వాటిపై పరిమితికి మించి లోడు కనిపిస్తుంది. అత్యధికంగా ఇసుకను ఎగుమతి చేసి అపై దానిపై కనీసం బరకం కట్టకుండా ఒక వేళ కట్టినా కట్టామన్న చందంగా చిన్న పాటి బరకాన్ని లేదా మెస్‌ను కట్టి టిప్పర్లును పోనిస్తున్నారు. అదికూడా మితిమీరిన వేగంతో ఈభారీ లారీలు నిత్యం తిరుగుతూ ప్రజలను భీతావహులను చేస్తున్నాయి.. ఆలమూరు మండలం మీదుగా కూడా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. ఈ రోడ్డు మార్గంలో రాత్రి, పగలు అన్న తేడా లేకపోవడంతో రోడ్డు చెంతన నివసిస్తున్న ప్రజలు ఈ ఇసుక బాధలు వర్ణనాతీతంగా కనిపిస్తున్నాయి. ఇక్కడ జాతీయ రహదారిపై ఇసుక ఉండడంతో వాహన చోదకులు స్కిడ్ అయ్యి ప్రమాదాలకు గురవుతున్నారు. ఇదిలా ఉంటే ధవళేశ్వరం ప్రధాన రోడ్డు మార్గంలోనూ ఈ బాధలు తప్పడం లేదని అక్కడి ప్రజలు వాపోతున్నారు. వేమగిరి నుంచి రావులపాలెం వరకు, ఇటు రావులపాలెం నుంచి కొత్తపేట వైపు నిభందనలు తుంగలో తొక్కి టిప్పర్లు ఇష్టారాజ్యంగా రోడ్లపై తిరుగుతున్నాయని, గతంలోనూ, ఇటీవలకాలంలోనూ వీటి వల్ల అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టిశారించి పరిమితికి మించి ఇసుక లోడుతో రోడ్లపై దౌడు తీస్తున్న టిప్పర్లును కట్టడి చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పవిత్ర రంజాన్ ఐక్యతకు నిదర్శనం...మంత్రి విశ్వరూప్

**అమలాపురం, ఏప్రిల్19,ప్రభాతవార్త :** పవిత్రమైన రంజాన్ ఐక్యతకు నిదర్శనమని ,అందరూ సోదరభావంతో ఐకమత్యం తో కలిసిమెలిసి వుండాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పేర్కొన్నారు. అమలాపురం పట్టణంలోని షాదీఖానా లో ముస్లిం సోదరుల ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులంతా ఉదయం నుండి ఎంతో దీక్షతో వుంటూ అల్లాని ప్రార్థిస్తూ వుంటారని అన్నారు.ఈసందర్భంగా రంజాన్ పవిత్రతను,దీక్షాదారులను ఆయన కొనియాడారు. ముస్లిం ప్రజల విశిష్ట మైన ఈమాసం ఎంతో పవిత్రమైన దని అన్నారు. అమలాపురం లో ఎప్పుడూ విబేధాలు లేకుండా సోదరబావంతో వుండటం జరుగుతోందని, ఓకరికొకరు గౌరవించడం వారి అనుబంధం ని చాటుతోందన్నారు.ముందుగా ముస్లిం పెద్దలతో కలిసి ప్రార్థనలలో మంత్రి పాల్గొన్నారు. ఇందులో ఎంఎల్సీ లు కుడుపూడి సూర్యన్నారాయణ రావు ,బొమ్మి ఇజ్రాయెల్ ,మున్సిపల్ చైర్మన్ రెడ్డి నాగేంద్ర మణి ,వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ ఖాధర్,నాయకులు సంసాని బులినాని, మట్టపర్తి నాగేంద్ర,, వంటెద్దు వెంకన్నాయుడు,యండమూరి గంగ శ్రీను,కుడుపూడి త్రినాథ్,చిట్టూరి పెదబాబు,కొల్లాటి దుర్గాభాయి తదితరులు పాల్గొన్నారు.

# విత్తు నుంచి విక్రయం వరకు ప్రతి దశలోనూ రైతులకు అండగా నిలుస్తున్న ప్రభుత్వం

శాసనసభ్యులు డా. సత్తి సూర్యనారాయణ రెడ్డి, జ్యోతుల చంటిబాబు, జక్కంపూడి రాజా, నాగులాపల్లి ధనలక్ష్మి, జెడ్‌పీ సీఈవో ఎన్‌వీవీ సత్యనారాయణ తదితరులు హాజరయ్యారు. రబీ సీజన్‌కు సంబంధించి ఆర్‌బీకేల ద్వారా ధాన్యం కొనుగోళ్లు, మూడో పంట కింద అపరాలు, పచ్చిరొట్ట సాగు, ఇరిగేషన్‌కు సంబంధించిన భవిష్యత్ కార్యాచరణ, వైద్య, ఆరోగ్య శాఖ పరిధిలో అమలవుతున్న పథకాలు, కార్యక్రమాల అమలు, వేసవిలో తాగునీటి సరఫరా ప్రణాళిక తదితర అజెండా అంశాలపై సమావేశంలో చర్చ జరిగింది. ఆయా శాఖలకు సంబంధించి జెడ్‌పీటీసీలు తమ ప్రాంత అంశాలను లేవనెత్తగా అధికారులు వివరాలు అందించారు. ఈ అంశాలపై భవిష్యత్ కార్యాచరణను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విత్తు నుంచి విక్రయం వరకు ప్రతి దశలోనూ రైతులకు అండగా ఉంటోందన్నారు. రబీ పంటకు సాగునీటి పరంగా కొంత ఇబ్బంది ఎదురైనా ప్రభుత్వం తక్షణం స్పందించి ఏలేరు నుంచి అదనపు నీటిని తీసుకొని ఎక్కడా సమస్య అనేది లేకుండా చూసినట్లు వివరించారు. దీంతో రెండో పంట సీజను విజయవంతంగా ముగుస్తున్నట్లు తెలిపారు. గతేడాది జూన్ 1కే ఖరీఫ్‌కు నీరు విడుదల చేయడంతో ముందే పంట వేయడం వల్ల తుపాన్లకు దొరక్కుండా చూడగలిగామని వివరించారు. రబీ వరికి సంబంధించి జరిగిన పంట కోత ప్రయోగాలనుబట్టి చూస్తే మంచి దిగుబడులు నమోదయ్యాయని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని అమలుచేస్తోందని..

దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను పూర్తిస్థాయిలో నింపుతున్నట్లు తెలిపారు. ప్రజలకు తాగునీటి పరంగా ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషిచేయాలని సూచించారు. రబీ సీజన్‌కు సంబంధించి రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని లక్ష్యాలకు అనుగుణంగా రైతు భరోసా కేంద్రాల ద్వారా బోండాలు రకం ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయనున్నట్లు స్పష్టం చేశారు. అవసరం మేరకు లక్ష్యాన్ని పెంచేందుకు కృషిచేయనున్నట్లు మంత్రి వేణుగోపాలకృష్ణ సూచించారు.

**ముఖ్యమంత్రికి ధన్యవాదాలు :**
**-జెడ్‌పీ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు**

జెడ్‌పీ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు మాట్లాడుతూ గతంలో ఎన్నడూలేని విధంగా రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని గౌరవ ముఖ్యమంత్రి చేసిన చరిత్రాత్మక ఆలోచన మేరకు గత ఖరీఫ్ సీజన్‌కు జూన్ 1 నుంచి నీరు ఇవ్వడం జరిగిందని.. నవంబర్‌లో భారీ వర్షాలు, వరదల కారణంగా రైతులకు నష్టం వాటిల్లకుండా చూసేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అదే విధంగా ఈ ఏడాది రబీకి సాగునీటి ఎద్దడి లేకుండా సీలేరు నుంచి అదనపు నీటిని తీసుకొని పూర్తి ఆయకట్టుకు నీరు ఇవ్వడం జరిగిందన్నారు. ఇందుకు గౌరవ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ తీర్మానం ప్రవేశపెడుతున్నట్లు తెలపగా.. అందుకు సభ్యులు ఆమోదం తెలిపారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు లేవనెత్తిన అంశాలను క్షుణ్నంగా పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకోనున్నట్లు కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా, డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ హెచ్.ఎం. తెలిపారు. లక్ష్యాల మేరకు ఆర్‌బీకేల ద్వారా మద్దతు ధరకు బోండాలు రకం ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయనున్నట్లు స్పష్టం చేశారు. కార్యక్రామానికి ప్రజా ప్రతినిధులు, జిల్లా పరిషత్ పరిపాలన అధికారి ఎం.బుజ్జిబాబు తదితరులు హాజరయ్యారు.

# అక్రమాల లోగిళ్లు సబ్ రిజిష్టర్ కార్యాలయాలు..

అంబాజీపేట మండలం మాచవరం గ్రామానికి చెందిన పిచ్చుక సత్యవతి కి అదే గ్రామంలో సర్వే నెంబర్ 320 లో 161 గజాల స్థలంలో బిల్డింగ్ ఉంది. ఈ ఆస్తిని సత్యవతి భర్త నమశ్శివాయ తన రెండవ కుమార్తె కనక దుర్గ కు 35/2002 లో వీలు నామా రిజిస్ట్రేషన్ ద్వారా దఖలు పరిచారు. ఈ ఆస్తి విలువ ఇప్పుడు బాగా పెరగడంతో పెద్ద కుమార్తె సత్య పార్వతి రంగంలోకి దిగింది. అంబాజీపేట కు చెందిన డాక్యుమెంట్ రైటర్ రాంబాబును సంప్రదించారు. భారీ మొత్తం సబ్ రిజిస్టర్ కు ఆఫర్ చేయడంతో కథ మొదలు అయ్యింది. 79 సంవత్సరాల వయసు కలిగిన సత్యవతి ని ఆసుపత్రికి అని తీసుకువచ్చి అంబాజీపేటలో పెద్ద కుమార్తె పేరున రిజిస్ట్రేషన్ చేయించారు.

ఒక అంగీకార పత్రం తగిలించి కొత్త పేట కోర్టులో 37/2006 దావా కింద సక్రమించినట్లు డాక్యుమెంట్ లో ఒక కథ సృష్టించారు. అయితే ఆ కథ వారి మెడకు చుట్టుకుంది. విషయం తెలుసుకున్న చిన్న కుమార్తె సబ్ రిజిస్ట్రార్ తో వాదనకు దిగింది. ఆయన నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో 2006 లో కొత్తపేట కోర్టు లో ఏమి జరిగిందన్న విషయాన్ని తెలుసుకునే ప్రయత్నం వారిని షాక్ కు గురిచేసింది. వారు డాక్యుమెంట్ లో రాసిన 37/2006 దావా బూసి విష్ణు మూర్తికి చెందినది. తమ కుటుంబానికి సంబంధించిన దావాలు ఆ రోజుల్లో ఏమీ లేవని ఆమె నిర్ధారించుకున్నారు.ఇది విష్ణుమూర్తి అనే అసామి ప్రామిసరీ నోట్ దావా. ఈ ఆస్తికి ఎటువంటి సంబంధం లేదు. దాంతో రెండవ కుమార్తె సబ్ రిజిస్టర్ పై పోరాటానికి దిగడంతో డాక్యుమెంట్ కాన్సల్ కు సబ్ రిజిస్టర్ అంగీకరించారు. తల్లి సత్య వతి తో ఏప్రిల్ 10 వతేదిన దస్తావేజు రద్దు పరిచారు. ఆధారం ఉంది కాబట్టి తమ ఆస్తిని కాపాడుకున్నామని సత్యవతి, దుర్గ లు మీడియా ను ఆశ్రయించారు. తమకు జరిగిన అన్యాయం మరొకరికి జరగకూడదనే ఈ విషయాన్ని బయటకు తెస్తున్నామని వారు తెలిపారు. ఇటువంటి సంఘటనలు సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో కోకొల్లలు. ఆస్తి తో పాటు రికార్డు కూడా కాపాడుకోవలసిన అవసరం కక్షిదారుల్లో ఉంది. తస్మాత్ జాగ్రత్త.

**రాజోల్లో తెల్గి..**

స్టాంప్స్ కుంభకోణం లో గుర్తు వచ్చే వ్యక్తి తెల్గి.. ఏకంగా స్థాంపులను ముద్రించి దొంగ నోట్ల మాదిరిగా అమ్మి జైలు పాలయ్యడు. అయితే రాజోల్లో అభినవ తెల్గి అవతరించాడు. ప్రభుత్వ స్టాంప్ పేపర్స్ ఏ రోజు డేట్ ఆ రోజే రాసి ఆ వివరాలు ప్రభుత్వానికి అందించే పుస్తకం లో నమోదు చేస్తారు. రెండు రోజుల ముందు డేట్ తో స్టాంప్ కావాలంటే కుదరదు. అయితే రాజోల్లో ఉన్న అక్రమార్కుడు కొత్త విధానానికి తెర తీశాడు. ప్రతి రోజు రెండు స్టాంప్స్ ఖాళీగా తీసుకుని వేరే వ్యక్తులు పేరిట ఖర్చు రాస్తాడు. కోర్టు లిటిగేషన్ కోసం ఈ వ్యక్తిని సంప్రదిస్తారు. అవసరాన్ని బట్టి వంద రూపాయల స్టాంప్ ను రెండు నుంచి అయిదు వేలుకు అమ్ముతాడు. లేఖర్లు ఈ వ్యక్తి పై ఆధారిపడి తప్పుడు స్టాంప్స్ తో పలు వివాదాలకు కేంద్ర బిందువు అవుతున్నారు.

# వన్నెచింతలపూడిలో చలివేంద్రం



**అమలాపురం రూరల్, ఏప్రిల్ 19, (ప్రభాతవార్త):** జేజే రావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అమలాపురం రూరల్ మండలం వన్నెచింతలపూడి ముంగండవారి పేటలో బుధవారం మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు జంగా రాజేంద్ర కుమార్, సెక్రటరీ శెట్టిబత్తుల వెంకటరమణిల సౌజన్యంతో ఏర్పాటు చేసిన వేసవి మజ్జిగ చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ నక్కా రాజారత్న నాగవేణి కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు రాజేంద్ర కుమార్ మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేయాలన్న నాన్న గారి కోరిక మేరకు ఇటువంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నానని వివరించారు. భవిష్యత్తులో కూడా మరెన్నో సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎర్రంశెట్టి వీరభద్రం, శెట్టిబత్తుల బాలకృష్ణ, బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు దాకే వెంకటరావు, మంగం ఈశ్వరరావు, ఇంజే సత్యనారాయణ, మొల్ల నాగరాజు, కారెం వెంకటరావు, మంగం వీర్రాజు, ఉల్లింగి అయ్యప్ప, ఏసు తదితరులు పాల్గొన్నారు. అలాగే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని జేజేరావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సాహిత్య వేత్త సరెళ్ల వెంకటరత్నం, హెడ్ పోస్ట్ మాస్టర్ మద్దెల వెంకటేశ్వరరావులను ఘనంగా సన్మానించారు.

# నేరెళ్ళమ్మ తల్లికి వెండి కిరీటం, మంగళ సూత్రాలు బహుకరణ



**కాకినాడ రూరల్,ఏప్రిల్ 19(ప్రభాతవార్త):** సర్పవరం గ్రామంలో గ్రామ దేవతగా వేంచేసిన నేరెళ్ళమ్మ తల్లి జాతర మహోత్సవం పురస్కరించుకుని సర్పవరం గ్రామం లో ల్కెన్‌మేన్‌గా పనిచేస్తున్న ఒబిలిశెట్టి సత్యనారాయణ, శ్రీదేవి పద్మావతి దంపతులు అమ్మ వారి మూలవిరాట్‌కు వెండి కిరీటం, కళ్ళు, నత్తు, మంగళ సూత్రాలు తయారు చేయించి ఆలయ నిర్వాహకులకు అందజేసారు. బుధవారం ఆలయంలో వారి తల్లిదండ్రులు ఒబిలిశెట్టి నాగేశ్వరరావు, వెంకటలక్ష్మి చేతుల మీదుగా ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి అలంకరించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ అమ్మవారికి వస్తువులు చేయించే మహాద్భాగ్యం కల్పించినందుకు నేరేళ్ళ తల్లికి భక్తితో కృతజ్ఞతలు తెలుపుచున్నామన్నారు. అమ్మవారి అనుగ్రహం గ్రామస్తులకు పరిపూర్ణంగా ఉండాలని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొణిదల నాగబాబుతో బత్తులమర్యాదపూర్వక భేటీ

సమాధానం ఇస్తారని తెలిపారు.అలాగేవిభిన్నమైన వ్యక్తిత్వంతో రాజకీయాల్లో తనదైన ప్రత్యేకమైన ముద్ర వేసుకున్న వ్యక్తి మెగా బ్రదర్ నాగబాబు అని అన్నారు.పార్టీకి వారు చేస్తున్న విశేషమైన సేవలకుగానుచిరుసత్కారం అందజేస్తూ అభినందనలు తెలియజేసారు. అలాగే జనసేన పార్టీలో జాయిన్ అయి 300 రోజులు అయిన సందర్భంగా బత్తుల బలరామకృష్ణ జనహితమే తన అభిమతంగా నియోజవర్గ ప్రజలతో మమేకమవుతూ, వారి కష్టనష్టాల్లో తోడుగా ఉంటూ,పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం, నియోజకవర్గంలో జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో అభివృద్ధి పరచి, తద్వారా జనసేనపార్టీనినియోజకవర్గ ప్రజలకు చేరువ చేయాలనే సదుద్దేశంతో తలపెట్టిన జనం కోసం జనసేనమహాపాదయాత్రవిజయవంతంగా 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా,అలాగే నియోజకవర్గంలో పలు సందర్భాల్లోప్రజాసమస్యలపై చేసిన పోరాటాలు, కష్టాల్లో బాధల్లో ఉన్న బాధిత కుటుంబాలను ఆదుకున్న తీరు, పలు సందర్భంలో బాధిత, పీడిత,కుటుంబ సభ్యులకు అందించినఆర్థికసహాయసహకారాలు, క్షేత్రస్థాయిలో జనసేన పార్టీని అభివృద్ధి పరిచిన తీరు,ఇతర పార్టీలకు చెందిన నేతలను, కార్యకర్తలను, జనసేన వైపు ఆకర్షించేలా చేసి స్పీడు, జనసేన పార్టీలో జాయిన్ చేసిన వివరాలు, అనేక పార్టీ అభివృద్ధి విషయాలతో కూడిన (ముద్రించిన) పుస్తకమును ఈసందర్భంగా పార్టీ ప్రధాన కార్యదర్శికొణిదలనాగబాబుకి బత్తులబాలరామకృష్ణ బహుకరించారని తెలిపారు. ఈ సందర్భంగా నాగబాబు,బత్తుల బలరామకృష్ణతో చర్చిస్తూ నియోజకవర్గ క్షేత్రస్థాయిలో చేస్తున్న కార్యక్రమాలకు నాగబాబు అభినందనలు, శుభాకాంక్షలుతెలియజేస్తూ,జనశ్రేణులసమన్వయంతో వ్యవహరిస్తూ,సమిష్టిగా గెలుపే లక్ష్యంగా పనిచేయాలని,రాబోవు రోజుల్లో పార్టీ పటిష్టతకు తీసుకోవాల్సిన చర్యలను, రాబోవు ఎన్నికలకు ప్రత్యర్థులను ఎదుర్కోవడానికి వ్యూహాలను దిశానిర్దేశం చేశారన్నారు.

# వాటర్ ట్యాంక్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన ఆర్డీవో... వసంతారాయుడు

**మామిడికుదురు.ఏప్రిల్19 ప్రభాతవార్త :** మామిడికుదురు మండలం లోని పాసర్లపూడి గ్రామంలో రైల్వే లైన్ సంబంధిత నిర్వాసితుల కాలనీ లో మంచినీటి ట్యాంకు నిర్మాణ స్థలాన్ని ఆర్డీవో ఎన్.ఎస్.వి.బి.వసంతరాయుడు బుధవారం పరిశీలించారు.అనంతరం మామిడికుదురు తహశీల్దార్ కార్యాలయంలో విఆర్వో, సర్వేయర్లు, కార్యాలయ సిబ్బందికి కొన్ని సూచనలు చేశారు. ప్రస్తుతం జరుగుతున్న రీ సర్వే గెద్దాడ గ్రామంలో పూర్తి అయ్యిందని, కొమరాడ,మాకనపాలెం గ్రామాల్లో కూడా త్వరితగతిన రీ సర్వే పూర్తి చేసి శాశ్వత భూహక్కు పత్రాలను అందించాలన్నారు. దీనిలో రైతులు ఎవరూ నష్టపోకుండా చూడాలని సూచించారు. రైల్వేలైను నిర్మాణ పనుల్లో ఇళ్ళు కోల్పోయిన 68 మంది బాధితులకు ఆర్,ఆర్ కాలనీలో ఇళ్ల స్థలాలు కేటాయించా మన్నారు.స్థానిక తహశీల్దార్ సి.హెచ్.నాగలక్ష్మమ్మ,డిప్యూటీ తహశీల్దార్ కె.శరణ్య,రెవెన్యూ అధికారి ఆలీ తదితరులు ఆర్డీవో వెంట ఉన్నారు.

# రాజోలులో విద్యుత్ షాక్..

**అమలాపురం(రాజోలు), ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** రాజోలు ఘోరమైన సంఘటన చోటు చేసుకుంది.. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా విద్యుత్ స్తంభంపై వర్క్ చేస్తుండగా ఒకసారిగా విద్యుత్ రావడంతో ప్రమాదం జరిగింది.. షాక్ తగలటంతో వైర్లు పై వేలాడటంతో కింద ఉన్న లైన్మెన్, స్థానికులు సహకారంతో శంకర్ అనే ప్రైవేట్ లైనమెన్ ను కాపాడారు.. ట్రాన్స్ఫర్ ఫీజు నిమిత్తం వేస్తుండగా ఎల్ టీ లైన్ నుంచి విద్యుత్ రావడంతో షాక్ గురైనట్లు తెలుస్తోంది.. ఈ సంఘటనలో లైన్మెన్ సింహాద్రి కూడా తీవ్ర గాయాలకు గురయ్యాడు.. ఇద్దరిని స్థానికులు, ఫైర్ సిబ్బంది కాపాడటంతో ప్రాణాపాయం నుంచి బయటపడినట్టు తెలుస్తుంది.. వెంటనే దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు... తరువాత కాకినాడ ప్రభుత్వాసుపత్రి తరలించినట్టు విద్యుత్ అధికారులు తెలిపారు. కేవలం విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని తెలుస్తుంది... సరైన అవగాహన లేకుండా ప్రైవేట్ వ్యక్తిని ఎక్కించడంతో ఈ ప్రమాదం జరిగింది.. ఎల్ సి తీసుకోకపోవడంతో కరెంటు వచ్చిందని తెలుస్తుంది..

# జగన్ రాకపోతే పథకాలు ఆపేస్తారు

## పథకాలు కొనసాగాలంటే జగన్ సీఎం కావాల్సిందే



**అమలాపురం రూరల్, ఏప్రిల్ 19, (ప్రభాతవార్త):** పథకాలన్నీ కొనసాగాలంటే జగన్ మరోసారి సీఎం కావాల్సిందే...ఆయన రాకపోతే పథకాలు ఆపేస్తారు.. ఇది పచ్చి నిజం.. ఈ విషయాన్నీ గుర్తించి వైఎస్‌ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మరోసారి అధికారంలోకి తీసుకువచ్చేందుకు మహిళలంతా సిద్ధంగా ఉండాలంటూ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు పినిపే శ్రీకాంత్ పిలుపునిచ్చారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన అధికారులతో కలిసి అమలాపురం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ స్థానిక పాత్రికేయులతో మాట్లాడారు... మహాత్మ జ్యోతిరావు పూలే,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో మహిళలకు సేవ చేసి ఆర్థిక అభివృద్ధి చేస్తేనే రాష్ట్రం తద్వారా దేశం అభివృద్ధి చెందుతుందన్న ముందుచూపుతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నో అద్భుతమైన పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని వివరించారు. ప్రతి ఇంటిలో జగనన్న నమ్మకాన్ని గెలుచుకుంటున్నారన్నారు. అందుకు నిలువెత్తు నిదర్శనం 60 లక్షల మిస్డ్ కాల్స్ రావడమేనన్నారు. ఈ లబ్ధి పొందిన వారంతా ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సరే జగన్ ను మరోసారి సీఎంగా చూడాలనుకుంటున్నారని శ్రీకాంత్ చెప్పారు. జగన్ రాకపోతే పథకాలన్నీ ఆగిపోతాయని ఆయన తేల్చి చెప్పారు. అలా కాకుండా పథకాలన్నీ యధావిధిగా కొనసాగాలంటే ఆయన్ను రాను ఎన్నికల్లో మరోసారి సీఎంగా గెలిపించాలని సూచించారు. ఈ విషయాన్ని మహిళలంతా గుర్తించి జగన్ కు మరోసారి సీఎంగా అధికారం కట్టబెట్టేందుకు ఎదురుచూస్తున్నారన్నారు. యావత్ రాష్ట్ర ప్రజలంతా వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకువచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని మంత్రి తనయుడు పినిపే శ్రీకాంత్ చెప్పారు. ఎందుకంటే పథకాలన్నీ కొనసాగించాల్సిన బాధ్యత జగన్ పైనే ఆధారపడి ఉందని శ్రీకాంత్ చెప్పుకొచ్చారు. తొలుత సచివాలయ కాలనీలో శ్రీకాంత్ ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తూనే వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆ కాలనీలో రోడ్డు సదుపాయాలు లేకపోవడంతో స్థానికుల కోరిక మేరకు శ్రీకాంత్ తక్షణమే స్పందించారు. ఎంపీడీవో విజయ ప్రసాద్, మండల పరిషత్ ఏఈ రాధాకృష్ణలతో చర్చించారు. వేరే నిధులతో త్వరలోనే కాలనీలో రోడ్లు నిర్మిస్తామని శ్రీకాంత్ భరోసా కల్పించారు. అనంతరం మెయిన్ విలేజ్ లో ఇంటింటికి వెళ్లారు. ప్రభుత్వం అందించే మంచినీరు వాసన వస్తుందంటూ కరాటం సుందరి అనే మహిళ శ్రీకాంత్ ముందు వాపోయారు. ఆ సమస్యను తక్షణమే క్లియర్ చేయాలంటూ అధికారులకు శ్రీకాంత్ సూచించారు. ఇదిలా ఉంటే మండుటెండలను సైతం లెక్కచేయకుండా డాక్టర్ శ్రీకాంత్ గడపగడపకు కార్యక్రమంలో చురుకైన పాత్ర పోషిస్తూ ముందుకు సాగుతున్నారు. దాంతో ఇటు ప్రజల్లోనూ అటు అధికారుల్లోను మంచి ఇమేజ్ సంపాదించారు. యువ ప్రజా నాయకుడు అంటే ఇలా ఉండాలంటూ మొదలైన చర్చ కాస్త చర్చాంశనీయంగా మారింది. సమస్యను గుర్తించడం...ఆ సమస్యకు తక్షణ పరిష్కారం చూపించడమే ప్రధాన కారణం. ఏదేమైనా డాక్టర్ పినిపే శ్రీకాంత్ స్పీడ్ చూస్తుంటే మంచి రాజకీయ భవిష్యత్తు కనిపిస్తోంది. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ కరెళ్ల రమేష్ బాబు, గోదావరి సెంట్రల్ డెల్టా బోర్డు చైర్మన్ కుడుపూడి బాబు, వైస్ ఎంపీపీ పాలమూరి బాలకృష్ణ, గ్రామ సర్పంచ్ కరాటం ప్రసన్న ప్రవీణ్, వైకాపా సీనియర్ నాయకులు సరెళ్ళ రామకృష్ణ, వైకాపా రూరల్ అధ్యక్షులు బొంతు గోవింద్ శెట్టి, నాయకులు నక్కా చంద్రశేఖర్, సర్పంచ్ రేలంగి దుర్గారావు, కోఆప్షన్ సభ్యులు మొసలి స్పర్జన్ రాజు, దంగేటి రుద్ర, తోట శ్రీను,రేవు ప్రసాద్, నల్లా సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## వెంకన్న ఆలయానికి 10వేలు విరాళం

**అమలాపురం, ఏప్రిల్19,ప్రభాతవార్త** : అమలాపురం శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులు చూసి ఎన్నడూ లేనివిధంగా దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యమవుతున్నారని, దాతల సహకారం మరువలేనిదని, దాతలవల్లే ఆలయంలో నిర్మాణాలు చేపడుతున్నామని ఆలయ చైర్ పర్సన్ దూడల విరీతదేవి అన్నారు. బుధళవారం అమలాపురంకి చెందిన శ్రీకామాక్షి హాల్మర్కింగ్ యజమాని వీర్ని మోహన వెంకట సత్య సాయి, లలిత శివ సాయి దంపతుల తల్లిదండ్రుల పెళ్లిరోజు పురస్కరించుకుని రూ10116లు విరాళంగా ఇచ్చారు. ఈచెక్ ను ఆలయ చైర్మన్ దూడల విరీతదేవికి అందచేసారు.ఈ విరాళాన్ని ఆలయ అభివృద్ధి పనులకు వినియోగిస్తున్నామని అన్నారు.ఈఏడాది వెంకన్న కళ్యాణోత్సవాలను కనీవినీ ఎరుగని రీతిలో అత్యంత వైభవోపేతంగా న్నిర్వహించినందుకుగాను మోహన్ కుటుంబ సభ్యులు ఆలయ ఛైర్పెర్సన్ దూడల విరీతదేవి ఫణి దంపతులను దుశ్శాలువతో సత్కరించారు.

## జర్నలిస్టుల హెల్త్ ఇన్స్యూరెన్స్ పథకం పొడిగింపు

**రాజమహేంద్రవరం ఏప్రిల్ 19, ప్రభాతవార్త** : జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణ కోసం జర్నలిస్టు హెల్త్ ఇన్స్యూరెన్స్ పథకాన్ని 2023-24 వరకు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 18 న జీ వో విడుదల చేయడం పై రాజమండ్రి ప్రెస్ క్లబ్, మీడియా ప్రతినిధులు రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాల్ కృష్ణ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టు, వారి కుటుంబ సభ్యులకు చెందిన హెల్త్ ఇన్స్యూరెన్స్ పథకం ఈ ఆర్థిక సంవత్సరం చివరి వరకు వర్తింపు చెయ్యడం ద్వారా మా జర్నలిస్ట్ కుటుంబాలకు ఆరోగ్య భరోసా కల్పిస్తూ జీ వో విడుదలను స్వాగతీస్తున్నట్లు మంత్రికి తెలియచేసి, ఘనంగా సత్కరించారు. మంత్రిని కలిసిన వారిలో కే. పార్ధ సారథి, ఎమ్. శ్రీరామ మూర్తి,శ్రీను, గణేష్, జె. రమేష్ రాజా, కే.దుర్గ ప్రసాద్ తదితరులు ఉన్నారు.



## జగ్గంపేటలో మజ్జిగ పంపిణీ.

**జగ్గంపేట ఏప్రిల్ 19 ప్రభాతవార్త** : స్థానిక కాకినాడ రోడ్ లో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం మజ్జిగ పంపిణీ చేశారు ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షులు కొత్త కొండబాబు మాట్లాడుతూ ఎండలో తీవ్రతగా ఉండటంతో ప్రజలకు దాహార్తి తీర్చాలని ముఖ్య ఉద్దేశంతో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఈ చలివేంద్రంలో ప్రతిరోజు మజ్జిగ మంచినీరు ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు మానేపల్లి రామానుజన్ మాత్రం శెట్టి గోపాల్, విజయ్ కుమార్ ప్రసాద్ తత్తర సభ్యులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం

**యు.కొత్తపల్లి, ఏప్రిల్ 19 (ప్రభాతవార్త)**: మండలంలోని ప్రతి గ్రామంలోనూ వైయస్సార్ సిపి నాయకులు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు ఆధ్వర్యంలో బుధవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని జోరుగా నిర్వహించారు. వాకతిప్పలో గ్రామ సచివాలయ కన్వీనర్ ఆనాల జయకుమారీ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా పొందిన, పొందుతున్న లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు ఆనాల సుదర్శన్, గృహ సారథులు చందక అప్పలరాజు, చందక లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# కబళించిన మృత్యువు

- చర్చి పునః నిర్మాణంలో గోడ కూలి ఇద్దరు,మృతి ఇద్దరికీ తీవ్ర గాయాలు

**కాకినాడ సిటీ,/సామర్లకోట ఏఫ్రిల్ 19,(ప్రభాతవార్త)** : కాకినాడ జిల్లా సామర్లకోట బలుసుల పేటలో చర్చ్ పునఃనిర్మాణ పనుల్లో గోడ కూలి ఇద్దరు కూలీలు మృతి చెందగా మరో కూలి తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సామర్లకోట పట్టణంలో హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చ్ పునఃనిర్మాణంలో భాగంగా చర్చ్ ముందున్న గోడ కూల్చుతుండగా షెడ్ భీం ఒక్కసారిగా పనిచేస్తున్న కూలీలపై పడటంతో శిధిలాల కింద ఇరుక్కుని పిట్టా అర్జునరావు, మచ్చా నాగేశ్వరరావు యడగల అబ్రహాంలు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు అతి కష్టం మీద గాయపడ్డ వారికి సామర్లకోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ముగ్గురి పరిస్థితి విషమంగా



ఉండటంతో మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పిట్టా అర్జునరావు, మచ్చా నాగేశ్వరరావు చికిత్స పొందుతూ మృతి చెందారు. దింతో బలుసుల పేటలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుల కుటుంబాలను పెద్దాపురం ఎమ్మెల్యే చినరాజప్ప, వైసీపీ ఇంచార్జ్,రాష్ట్ర హౌసింగ్ కార్పోరేషన్ చైర్మేన్ దవులూరి దొరబాబు, జనసేన ఇంచార్జ్ తుమ్మల బాబు పరామర్శించి బాధిత కుటుంబాలకు ధైర్య చెప్పారు ప్రభుత్వం దృష్ఠికి తీసుకువెళ్ళి మృతుల కుటుంబాలను ఆదుకుంటామని హామి ఇచ్చారు.ఈ సందర్భంగా జనసేన నాయకులు తుమ్మల బాబు మాట్లాడుతూ మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు..అలాగే చర్చి నిర్మాణానికి సంబంధించి ఎటువంటి జాగ్రత్తలు తీసుకోకుండా పనులు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# బడుగుల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న..

## రెడ్డి సుబ్రహ్మణ్యం

**కొత్తపేట ఏప్రిల్ 19 (ప్రభాత వార్త)** : బలహీనవర్గాల కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన పేదల ఆశాజ్యోతి గౌతు లచ్చన్న అని శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. దేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తర్వాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి లచ్చన్న అన్నారు. స్వతంత్ర సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న వర్ధంతి సందర్భంగా స్థానిక ఆర్ ఎస్ బి సి కన్వెన్షన్ ప్రాంగణమునందు గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలు వేసి రెడ్డి సుబ్రహ్మణ్యంనివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన ప్రతి మనిషి మరణించక తప్పదు. కొందరు మాత్రమే చిరస్థాయిగా నిలుస్తారు ..అటువంటివారు మన మధ్య భౌతికంగా లేకపోయినా మన హృదయాలలో నిలిచిన వ్యక్తులుగా వారి విగ్రహాలు పెట్టుకుని వారిని స్మరిస్తూ ఉంటాం.అటువంటి వారిలో అగ్ర గన్యులలో సర్దార్ గౌతు లచ్చన్న ఒకరుగా నిలుస్తారని సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.. మండల శెట్టి బలిజ సంఘం అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కడలి పెరుమాళ్ల, కముజు వెంకటేశ్వరరావు గుబ్బల మూర్తి ,గుబ్బల సత్తిపండు , వాసంశెట్టి లక్ష్మణరావు, వాసంశెట్టి సత్యనారాయణ( దత్తుడు) , వాసంశెట్టి సత్యనారాయణ. కుడుపూడి సత్యనారాయణ, జక్కంశెట్టి ఓం ప్రకాష్, కముజు గంగాధరం తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు



# విలువలతో కూడిన చదువు అవసరం

## తిరుమల విద్యాసంస్థల చైర్మన్ తిరుమలరావు



**రాజమండ్రి ,ఏప్రిల్ 19,(ప్రభాతవార్త)**: ప్రస్తుత పోటీ ప్రపంచంలో తమ పిల్లలు విజయం సాధించాలంటే విలువలతో కూడిన చదువు అవసరమని అది తిరుమల కే సాధ్యమని తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు అన్నారు. బుధవారం రాజమహేంద్రవరం తిరుమల విద్యాసంస్థల ప్రాంగణంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు, తల్లిదండ్రులకు జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్, నీట్ పై అవగాహన సదస్సు తిరుమల రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు మంచి భవిష్యత్ నిర్మాణంలో తల్లిదండ్రులు, విద్యాసంస్థలు ప్రముఖ పాత్ర వహిస్తాయన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో తమ పిల్లలు విజయం సాధించాలంటే విలువలతో కూడిన చదువు అవసరమని వారి లక్ష్యం ఉన్నతమైన జీవన విధానం కావాలన్నారు. డబ్బు సంపాదనే మాత్రమే వారి లక్ష్యం కాకూడదని తెలిపారు. పిల్లలను ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ కు దూరంగా ఉంచాలని సూచించారు. తిరుమల విద్యాసంస్థల డైరెక్టర్ నున్న సరోజినీదేవి మాట్లాడుతూ తల్లితమ పిల్లల ఎదుగుదలలో ముఖ్య పాత్ర పోషించాలని సహనంతో మంచి విలువలను పిల్లలకు నేర్పాలని తెలిపారు.

తెలుగు రాష్ట్రాల్లోనే జెఇఇ మెయిన్స్, అడ్వాన్స్,నీట్ పరీక్ష లలో జాతీయ స్థాయి ర్యాంకులు సాధిస్తూ, ఉత్తమ విద్యార్థులను తీర్చిదిద్దడంలో అగ్రగామిగా తిరుమల విద్యాసంస్థ నిలుస్తుండటంతో తెలుగు రాష్ట్రాల నుండి వేలాది సంఖ్యలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈ అవగాహన సదస్సుకు.హాజరయ్యారు.దీంతో తిరుమల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొనడంతో పాటు రోడ్లు వాహనాలతో కిక్కిరిసి పోయాయి. ఈ సదస్సులో అకడమిక్ డైరెక్టర్ జి సతీష్ బాబు, ప్రిన్సిపాల్ బి శ్రీహరి, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రోడ్ ఎక్కి అన్నదాత దెబ్బకు దిగివచ్చిన అధికారులు

**గోకవరం ఏప్రిల్ 19 ప్రభాత వార్త** : గోకవరం రైతే వెన్నెముక అని చెప్పడం కాదు ఆచరణలో చూపించాలి గోకవరం మండలం రైతుల విభాగపు జేఏసీ కన్వీనర్ చింతల రామకృష్ణ అన్నారు. ఈ క్రాప్ట్ చేయించుకుని వేసిన 1156 రకం దాన్యం కొనుగోలు చేయమని గోకవరం మండల వ్యవసాయ శాఖ అధికారులు చెప్పడంతో రోడ్డుకి ధర్నా చేపట్టిన రైతులు దీనితో దిగివచ్చిన అధికార యంత్రాంగం ప్రతి గింజ కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు అని రైతు సంఘ నాయకుడు చింతల రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ రైతులకు మొండి చేసి చూపించిన వ్యవసాయ శాఖ అధికారులపై మండలానికి చెందిన రైతులు అధ్వర్యంలో నిరసన చేపట్టారు అంతేకాకుండా తక్షణం నిర్ణయం ప్రకటించక పోతే ఆత్మహత్య లు చేసుకుంటామని ప్రకటించడంతో అధికారులు దిగివచ్చినట్లు రైతు సంఘ నాయకుడు తెలిపారు. దీనితో ధాన్యం రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తామని జిల్లా మేనేజర్ సరఫరాల శాఖ వారు ఆదేశాల ప్రకారం కొనుగోలు చేస్తామన్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు రామకృష్ణకు తెలిపినట్లు ఆయన ప్రకటించారు. 11 56 రకం దాన్యం ఎవరు కూడా నష్టపోకుండా ప్రతి గింజ ఆర్బికే ద్వారా కొనుగోలు చేస్తారని ఆ విధంగా రైతులందరూ చేసిన ఉద్యమానికి ఫలితం వచ్చిందని అలాగే నిన్నటి రోజున చేపట్టిన రైతు ఉద్యమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి మరియు రైతుకు రైతు నాయకుడు చింతల రామకృష్ణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## రాష్ట్ర ప్రతిష్ట ను దిగజార్చిన వైస్సార్సీపీ

# ప్రభుత్వం మాజీమంత్రి గొల్లపల్లి

**మల్కిపురం ఎప్రిల్ 19, ప్రభాత వార్త** :

గ్రామశాఖ అద్యక్షులు జంపన సత్యనారాయణ రాజు అద్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథి మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ దేశ స్థాయిలో రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చారని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. రాష్టంలో అభివృద్ధి సూన్యం అని, గ్రామాల కలయక తోనే భారత దేశం ఏర్పడిందని, గ్రామ పంచాయితీ లకు రాజ్యాంగ పరంగా నిధులు ఇవ్వాల్సిన బాధ్యత రాష్టానికి, కేంద్ర ప్రభుత్వానికి ఉందని అందులో భాగంగా మన రాష్టానికి కేంద్రం ఇచ్చిన నిధులను పక్కకు మళ్లించి గ్రామీణ అభివృద్ధి ని నిర్వీర్యం చేసిందన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ సమయంలో పంచాయితీ రాజ్ వ్యవస్థలో అనేక అవార్డులను గెలవడం జరిగిందని అటువంటిది ఈ ప్రభుత్వం లో ఒక్క అవార్డ్ ను గెలవలేక పోవటం రాష్టానికి అవమానం అన్నారు. తెలంగాణ రాష్టానికి 13 అవార్డులు వచ్చినవని, ఇప్పటికైనా రాష్ట ప్రభుత్వం కళ్ళు తెరచి మీ పరిపాలన పరిస్థితి ఏంటో తెలుసుకోవలని మాజీమంత్రి గొల్లపల్లి అన్నారు. రాష్టంలో దళితులకు భద్రత లేకుండా పోయిందని ఈ ప్రభుత్వానికి రాజ్యాంగం పట్ల గౌరవం లేదు, రాజ్యాంగ వ్యవస్థ ల పట్ల అవగాహన లేదని అన్నారు. రాజోలు నియోజకవర్గంలో ఇదేమిఖర్మ కార్యక్రమంలో 35వేల కుటుంబాలను కలసి లక్షా నలభై వేల మందిని కలవడం జరిగిందని ప్రతీ కుటుంబం ఈ దరిద్ర గొట్టు ప్రభుత్వాన్ని ఎప్పుడు ఇంటికి పంపుదామా అన్న ఆలోచనలో ప్రజలు ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అడబాల సాయిబాబు, అడబాల యుగంధర్, చాగంటి స్వామి, ఓగూరి సూరిబాబు, బొక్కా గోవింద్,పితాని సూరిబాబు, చెల్లింగి లీలా శ్రీనివాస్, కడలి బాబ్జి తదితరులు పాల్గొన్నారు

**Print and Published by** Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
**Editor :** *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# పిల్లలకు విజ్ఞానాన్ని పంచుతూనే లక్షల ఆదాయం..



చదువు, ఆన్‌లైన్ క్లాసులంటూ ఈ కాలపు పిల్లలు గంటల కొద్దీ మొబైల్స్, ల్యాప్‌టాప్స్‌పతో గడుపుతున్నారు. దీనివల్ల విజ్ఞానం మాటేమో గానీ.. చిన్నతనంలోనే వారు కంటి సమస్యలు మానసిక ఒత్తిళ్లు ఎదుర్కోవాల్సి వస్తోంది. తన చుట్టూ ఉన్న చాలామంది పిల్లల్లో ఈ సమస్యల్ని గుర్తించింది. హైదరాబాద్‌కు చెందిన రితికా అగర్వాల్. పిల్లల స్క్రీన్ టైమ్‌ను తగ్గించడంతో పాటు వారికి విజ్ఞానాన్ని అందించే బోర్డ్ గేమ్స్ తయారు చేయాలని నిర్ణయించుకుంది. ఈ ఆలోచనతోనే చిన్నతనంలో తానెంతో ఇష్టంగా ఆడిన ఈ ఆటల్నే తన వ్యాపార సూత్రంగా మలచుకున్న ఆమె. ఓ వైపు పిల్లలకు విజ్ఞానాన్ని పంచుతూనే, మరోవైపు లక్షల ఆదాయం ఆర్జిస్తోంది. ఇలా తనదైన సృజనాత్మకతతో దూసుకుపోతున్న రితిక.. తన వ్యాపారం గూర్చి తెలుసుకుందాం.

మాది హైదరాబాద్ అంత్రప్రెన్యూర్‌షిప్, ఫైనాన్స్ విభాగాల్లో ఎంబిఎ పూర్తిచేశా. చిన్నప్పట్నుంచీ గణితం నాకిష్టమైన సబ్జెక్టు. అలాగే బోర్డ్‌గేమ్స్ బాగా ఆడేదాన్ని. ఒక్కోసారి మా కజిన్స్‌తో కలిసి ఏకదాటిగా నాలుగు రోజుల పాటు బోర్డ్ గేమ్స్ ఆడిన సందర్భాలూ ఉన్నాయి. ఈ ఆటలంటే నాకు అంత మక్కువ మరి! ఇక ఎంబిఎ చదువుతున్నప్పుడూ 'గేమ్ స్పేస్' పేరుతో బోర్డ్ గేమ్స్ అంశంపైనే లైవ్ ప్రాజెక్ట్ చేశా. దీనివల్ల ఇటు బోర్డ్ గేమ్స్, అటు బిజినెస్.. రెండింటిపైన పట్టు పెరిగింది.

**మా పిల్లల కోసం చేసిన ఆలోచన...** ఇక పెళ్లై, పిల్లలు పుట్టాక.. నా ఇద్దరు కొడుకుల కోసం బోర్డ్ గేమ్స్ తయారుచేయాలనుకున్నా. అయితే అవి కేవలం వాళ్ల తెలివితేటల్ని పెంచడమే కాదు.. ఆ జ్ఞానాన్ని తమ చుట్టూ జరిగే విషయమాలను ప్రయోగాత్మకంగా అన్వయించి అర్థం చేసుకునే సామర్థ్యాన్నీ ఈ ఆటలతో అందించాలనుకున్నా. ఈ క్రమలోనే మార్కెట్లో ఇప్పటివరకు ఉన్న బోర్డ్ గేమ్స్‌పనై ఓ చిన్నపాటి అధ్యయనం చేశా. చిన్నారుల తెలివితేటల్ని పెంచుతూనే, వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేసే బోర్డ్ గేమ్స్ చాలా అరుదుగా ఉన్నాయన్న విషయం అర్థమైంది. దీనికి తోడు ఈ కాలపు పిల్లల్లో చాలామంది చదువు, ఆన్‌లైన్ తరగతులు పేరుతో గంటల తీరబడి మొబైల్స్, ల్యాప్‌టాప్స్‌కే పరిమితమవుతున్నారు. దీంతో వారిలో కంటి సమస్యలు మానసిక ఒత్తిళ్లు తలెత్తుతున్నాయి. కాబట్టి బోర్డ్ గేమ్స్‌తో ఇలాంటి గ్యాడ్జెట్స్ నుంచీ వారి మనసు మళ్లించ వచ్చని పించింది. ఈ ఆలోచనలే 2020లో యుకా ఛాంప్స్ అనే బోర్డ్ గేమ్స్ తయారీ సంస్థకు ఊపిరి పోశాయి. నా ఇద్దరు కొడుకులు యువాన్, కయాన్ పేర్ల మీదుగా ఈ సంస్థకు పేరు పెట్టా.

**'ఛాంపియన్‌ని వెలికితీసేందుకు...** ప్రతి చిన్నారిలో తమకే తెలియని విజేత దాగుంటారు. ఆ ఛాంపియన్‌ని వెలికితీసి వారిలో ఆత్మ విశ్వాసం, సృజనాత్మకత, క్రమశిక్షణ పెంచడమే మా సంస్థ ముఖ్యోద్దేశం. ఈ క్రమంలో పిల్లల మెదడుకు పదనుపెట్టేలా. వారిలో నిగూఢమైన తెలివితేటల్ని వెలికితీసేలా వినూత్నమైన బోర్డ్ గేమ్స్ రూపొందిస్తున్నా. వీటితో వారిని మరింత ప్రతిభావంతుల్నిచేసి, వారి భవిష్యత్తును అత్యుత్తమంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం. ఇందులో భాగంగానే ఏళ్ల కొద్దీ పరిశోధన చేసి, వినూత్న పద్ధతుల్ని క్రోడీకరించి ఇప్పటివరకు సుమారు ఆరు బోర్డ్ గేమ్స్ రూపొందించా. పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచే 'గ్రీన్‌డే' మెదడుకు పదను పెడుతూ.. గణిత నైపుణ్యాల్ని పెంచే మారథాన్, గడియారం గురించి మరింత లోతుగా నేర్పే టిక్ టాక్ టిక్, సరదాగా ఆడే 'డూ యూ సీ మీ?' వంటి ఆటలు అందులో కిన్ని ఆరేళ్ల పైబడిన చిన్నారులు ఎవరైనా మా బోర్డ్ గేమ్స్ ఆడచ్చు. ఒంటరిగానే కాదు. జంటలుగా నలుగురూ ఒకేసారి ఆడేలా ఈ గేమ్స్‌ని రూపొందించాం.

**సరదాగా.. సులభంగా...** ఆడే కొద్దీ ఆసక్తిని పెంచుతూ ఎంతో సరదాగా, సులభంగా ఆడేందుకు వీలుగా ఉండడంతో మా బోర్డ్ గేమ్స్ ఎక్కువ మంది పిల్లల్ని ఆకట్టుకుంటున్నాయి. అలాగే మా బోర్డ్ గేమ్స్‌లో ప్రతిదీ దేనికదే ప్రత్యేకం. ఈ ప్రత్యేకతల్ని అర్థం చేసుకోవడానికి వీలుగా. ప్రతి గేమ్‌ను వివరించే మీడియోకు ఓ క్యూ ఆర్ కోడ్‌ను జతచేశాం. అంతేకాదు.. మేము వివిధ బోర్డ్ గేమ్ ఈవెంట్‌లనూ నిర్వహిస్తుంటాం. ఇందులో భాగంగా పిల్లలతో పాటు పెద్దలూ ఈ బోర్డ్ గేమ్స్ ఆడచ్చు. తద్వారా వాటిలోని ప్రత్యేకతల్ని ప్రత్యక్షంగా తెలుసుకోవచ్చు.

**మరో 50.. మా టార్గెట్...** తొలుత మా ఉత్పత్తుల్ని 30కి పైగా ప్రముఖ ఈ-కామర్స్ వేదికపై విక్రయించడం మొదలుపెట్టాం. ఇక ఐఎస్‌ఐ గుర్తింపు పొందాక ఆఫ్‌లైన్ మార్కెట్లోకీ అడుగుపెట్టాం. ప్రస్తుతం ఆన్‌లైన్‌తో పాటు దేశవ్యాప్తంగా 300లకు పైగా రిటైల్ స్టోర్స్‌లోనూ మా ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. ఇటీవలే అమెరికా వంటి దేశాలకూ ఎగుమతి చేయడం ప్రారంభించాం. పలు కార్పొరేట్ పాటశాలలూ మా బోర్డ్ గేమ్స్‌ను ఉపయోగించి వారి విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచుతున్నాయి. ❑



# భయం వదిలితేనే..

భర్త, పిల్లలు వారి బాగోగులు ఇలా అన్నింటి కోసం ఎన్నో త్యాగాలు చేస్తాం. కష్టపడి చదివిన డిగ్రీలు, పిజిలు కూడా పక్కకు పెట్టి ఇంటికే పరిమితమయ్యే వారూ ఉన్నారు. వృత్తి జీవితంలో ముందుకు సాగాలని, తమకంటూ సొంత గుర్తింపు సంపాదించుకుందామనుకున్నా అక్కడే ఆగిపోతుంటారు. ఆ పరిస్థితిని అధిగమించి లక్ష్యాన్ని సాధించాలంటే..

**కచ్చితంగా ఉంటే..** పిల్లలు పుట్టిన తర్వాత ఉద్యోగ ప్రయత్నం చేయాలంటే కొందరు ఆలోచిస్తారు. ఇందుకు కారణం. మార్కెట్ డిమాండ్‌కి తగ్గ నైపుణ్యాలు లేవనే భయం కాస్త సమయం కేటాయించుకుని వాటిని నేర్చుకోగలిగితే అవకాశాలు ఎదురువస్తాయి. పనులు పంచాలి.. ఇంట్లో అన్ని పనులూ మీరే చేయాలన్న తపన వద్దు. ఆ బాధ్యతల్ని ఇతర కుటుంబసభ్యులకూ పంచాలి. ఏ పని ఎవరు ఎప్పుడు చేయాలో వివరంగా చెప్పగలగాలి. అప్పుడే ఒత్తిడి లేకుండా ఉండగలం. మనకంటూ కొంత సమయాన్నీ మిగుల్చుకోగలం.

**స్నేహితులతో బయటకువెళ్లి...** అప్పుడప్పుడు స్నేహితులతో కలిసి అలా బయటకు వెళ్లండి. ఏ విషయం గురించైనా సలహా కావాలంటే సంకోచించొద్దు. మనలాంటి ఆలోచనలతో సరిపోలే వ్యక్తులతో తరచూ మాట్లాడుతూ ఉండండి. ఏవైనా మహిళలకు సంబంధించిన గ్రూపుల్లోనూ చేరండి. ఇవన్నీ మనకు కొత్త సమాచారం తెలుసుకునేందుకు ఉపయోగపడతాయి. ❑







# అందమైన పూసల నెక్లెస్‌లు

ఇప్పుడెక్కడ చూసినా 'గుత్తుపూసల'దే హవా! నెక్లెస్‌లు, హారాల్లో మెరిపించిన ఈ ట్రెండ్ నల్లపూలసతోనూ జోడీ కట్టేసిందిలా..









# కొవ్వొత్తులతో హాయిగా నిద్ర..



పరిమళాల కొవ్వొత్తుల చీకట్లని తొలగించడమే కాదు. మానసిక ఆరోగ్యాన్ని చేకూర్చి ప్రశాంతతనూ అందిస్తాయి. వీటిలో ఉండే కొన్ని రకాల పరిమళాలు మెదడులోని లింబిక్ వ్యవస్థను ప్రేరేపించి సెరటోనిన్, డోపమిన్ వంటి హ్యాపీ హార్మోనుల్ని విడుదల చేస్తాయి. ఇవి మనసు ఉల్లాసంగా ఉంచేందుకు దోహదం చేస్తాయి. ముఖ్యంగా లావెండర్, లెమన్, వెనిల్లా వంటి పరిమళాలు కుంగుబాటుని తగ్గిస్తాయని కొన్ని పరిశోధనలు చెబుతున్నాయి.

**ఒత్తిడి తగ్గిస్తాయి...** ఒత్తిడి, ఆందోళనల నుంచి మనసుకి ఉపశమనాన్నిస్తాయి. మల్లె పరిమళం నరాలకు సాంత్వన కలిగించి రక్తపోటు, గుండె వేగాన్ని తగ్గిస్తుంది. ఆశారీరక శ్రమతోనో, మానసిక ఆలోచనలతోనో ఒత్తిడిగా అనిపించినప్పుడు కాసేపు ఈ అరోమాను పీల్చుకుంటేసరి.. ఎంతో హాయిగా ఉంటుంది. యూకలిప్టస్, పెప్పర్‌మింట్, చందన పరిమళాలిచ్చే కొవ్వొత్తులు ఈ విషయంలో మంచి ఫలితాలను ఇస్తాయి.

**నిద్రలేమి దూరం...** మానసిక ఆరోగ్యం బాగుండాలంటే మంచి నిద్ర తప్పనిసరి. ఇప్పుడు చాలా మందికి ఇది ఒక కల. ఈ ఇబ్బంది ఉన్నప్పుడు నిద్రపోయే ముందు గదిలో పరిమళాల కొవ్వొత్తిని వెలిగించి చూడండి. హాయిగా నిద్రలోకి జారుకుంటారు. ❑

**చెలి చిట్కా**

సన్నగా తరిగిన క్యాలీఫ్లవర్, క్యారెట్ ముక్కల్ని ఉప్పు కలిపిన నిమ్మరసంలో నాన బెట్టండి. కావాలనుకున్నప్పుడు పెరు గన్నంతో పాటు తినచ్చు.

# తామర కాడలతో పకోడీలు!



వాతావరణం కాస్త చల్లబడిందంటే చాలు. వెంటనే ఆలూనో, మిర్చీనో, సెనగపిండిలో ముంచి బజ్జీలో, పకోడీలో వేస్తాం, ఉత్తరాదిన మాత్రం ఇలాంటి సందర్భాల్లో వేయించిన కమల్‌కకడీని ఇష్టంగా తింటారు. అదేంటి అనుకుంటున్నారా? తామరపూల కాడలు ఉంటాయిగా.. అవే ఈ కమల్‌కకడీలు. వీటిని సన్నని స్లైసుల్లా తరిగి చిప్స్‌లా వేయించుకుంటారు. లేదంటే సెనగపిండిలో ముంచి బజ్జీల్లా వేస్తారు. పోషకాలు పుష్కలంగా ఉండే వీటితో చాలా మంది పచ్చళ్లు పెట్టుకోవడం, కూరలు వండుకోవడం సాధారణం అక్కడ. కశ్మీర్, పంజాబ్ ప్రాంతాల ప్రత్యేకం ఈ వంట. ❑

# ఆందోళన తగ్గితే మార్గం స్ఫురిస్తుంది



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**ప్రశ్న:** ప్రేమ పవిత్రం అంటారు. ప్రేమికులు ఒకరి కోసం ఒకరు ప్రాణం ఇస్తారు అంటారు. స్నేహం, క్షమ, త్యాగం, సహకారం ప్రేమకు పునాది అంటారు. అలాంటి ప్రేమ విఫలమైతే హత్యలు, ఆత్మ హత్యలకు కొందరు పాల్పడుతుంటారు. అలాగే ప్రేమికుల మధ్య తలెత్తే మనస్పర్థలు, వివాదాలు, వాదనలు హింసకు దారితీస్తున్నాయి. ఈ మధ్య చిత్తూరులో ఒక యువకుడు తన ప్రియురాలిని గొంతుకోసి హత్యచేశాడు. తరువాత అతను తనగొంతు చేతులు కోసుకుని కొన ఊపిరితోపడి ఉంటే పోలీసులు ఆసుపత్రిలో చేర్చారు, కేసు దర్యాప్తు చేస్తున్నారు. వారిద్దరికి రెండేళ్ల క్రితం ఫేస్‌బుక్ ద్వారా పరిచయం అయ్యింది. అది ప్రేమగా బలపడింది. ఆఖరికి వివాదాలకు దారితీసింది. హత్య, ఆత్మహత్యకు ప్రేరణగా మారింది. ఇటీవల చిత్తూరు జిల్లాలోనే ఒక వివాయేతర బంధం హత్యకు దారితీసింది. ఒక సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ప్రేమించి వివాహం చేసుకున్నాడు. చేతినిండా సంపాదన ఉంది. అయితే ప్రేమించిన భార్య ఉండగానే మరొక ఇల్లాలితో సంబంధం పెట్టుకున్నాడు. ఆ విషయం బయటపడటంతో ఆమె భర్త, ఇతరులు కలిసి అతని మీద కోపంతో అతని అన్నను హత్య చేశారు. ఈ కేసు కూడ పోలీసుల దర్యాప్తులో ఉంది. ఇది కేవలం చిత్తూరు జిల్లాకే పరిమితంకాదు. రాష్ట్రంలోను, దేశంలోను ఇలాంటి సంఘటనలు అప్పుడప్పుడు ఆడపిల్లలకు భయమేస్తోంది. నా పరిస్థితి అలాగే ఉంది. నేను బి.టెక్ పాసయ్యాను. బెంగుళూరులో ఉద్యోగం చేస్తున్నాను. ఏడాదిక్రితం ఒక అబ్బాయితో పరిచయం అయ్యింది. అతను నేను పనిచేస్తున్న కంపెనీలోనే ఉద్యోగం చేస్తున్నాడు. మా ఇద్దరికులాలు కుటుంబ ఆర్థిక పరిస్థితులు వేరు. అతనంటే నాకు ఇష్టమే అయితే మా తల్లిదండ్రులకు విషయం చెప్పాలంటే భయంగా ఉంది. మా అమ్మ, నాన్న ఏమాత్రం సమ్మతించరని తెలుసు. మా అన్నయ్య ఏమాత్రం సహించడు. విషయం చెపితే మా అన్న అతన్ని చంపడానికి కూడ వెనుకాడడని భయంగా ఉంది. ఇంట్లో వారికి భయపడి అతన్ని తిరస్కరిస్తే ఏమి చేస్తారో నన్న ఆందోళన ఉంది. అతను ఫోన్ చేసిన వెంటనే మాట్లాడక పోతేనే ఆవేశపడిపోతుంటాడు. ఒకసారి ఫోన్ కూడా పగులగొట్టారు. గత కొంతకాలంగా ఈ మానసిక సంఘర్షణతో సతమతమవుతున్నాను. క్రమంగా డిప్రెషన్‌కు గురవుతున్నాను. ఆత్మహత్యచేసుకుంటే ఏ బాధా ఉండదని అనిపిస్తోంది. అయితే ఈ విషయాన్ని పరిష్కరించుకోవడంమాని ఆత్మహత్య చేసుకోవడం పిరికి చర్య అనిపిస్తున్నది. అయితే పరిష్కార మార్గం తెలియడం లేదు. కాబట్టి నాకు మార్గం తెలుపగలరు. అలాగే ఇలాంటి మానసిక స్థితికి కారణాలు, పరిష్కార మార్గాలు తెలపండి. ప్రేమలో పడే ముందు లేని భయాలు తరువాత ఎందుకు కలుగుతున్నాయి? హత్యలు, ఆత్మహత్యలకు పాల్పడే వారిలో ఏదైనా మానసిక సమస్యలు ఉంటాయా? అమ్మాయిలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. అన్న అంశాలపైన అవగాహన కల్పించండి?

- ఒక సోదరి, చిత్తూరు.



**జవాబు:** అమ్మా, మీ బాధ, భయం ఆందోళన అర్థం చేసుకున్నాను. మీరు వ్యక్తం చేసిన సమస్యలు సమాజంలో అతికొద్ది శాతం మాత్రమే ఉన్నాయి. ఎప్పుడో ఎక్కడో ఒక సంఘటన జరిగినపుడు దానికి విశేష ప్రచారం జరుగుతుంది. దీంతో సమాజమంతా ఇంతేనా అన్న అనుమానం కలుగుతుంది. రైల్వే స్టేషన్లు, బస్టాండులు, గుడులు, యాత్రాస్థలాలలో దొంగలు ఉన్నారు జాగ్రత్త అన్న హెచ్చరిక బోర్డులు కనిపిస్తాయి. అక్కడికి వచ్చే వేలాది మందిలో నలుగురో, ఐదుగురో దొంగలు ఉంటారు. అంత మాత్రాన బోర్డును చూసి భయపడి అందరినీ దొంగలుగా భావించ కూడదుకదా? అలాగే ఎక్కడో ఒకటి రెండు సంఘటనలు చూసి మొత్తం సమాజానికి ఆపాదించడం మంచిది కాదు. ఇక ప్రేమ విషయానికి వస్తే అదొక ఉద్వేగ సమస్యగా భావించాలి. మనసు ఎరిగి, స్థాయి, స్థితికి తగిన వ్యక్తిని ప్రేమించిన వారికి సమస్యలు ఎదురయిన సందర్భాలు లేవు. అయితే ఉద్వేగంలో ఉన్నవారు. విపరీత ప్రవర్తన గలవారు మాత్రమే ఇలాంటి దారుణాలకు పాల్పడుతుంటారు. వ్యామోహం, లైంగిక వాంఛలు, తపన ప్రేరకాలుగా పనిచేసి ప్రేమలోపడే వారిలోనే సమస్యలు ఎదురవుతుంటాయి. ఆధునిక ప్రేమికుల్లో కొందరు మానసిక రుగ్మతలతో బాధపడే వారు ఉన్నారు. బైపోలార్ డిజార్డర్, సైకోసిస్, మానియా, డిప్రెషన్ సమస్యలతో ఉన్న వారు కూడ ప్రేమలో పడుతుంటారు. వారిలో ఉన్న లోపాలను గుర్తించకుండా తమలోని వ్యామోహాన్ని సంతృప్తి పరచేందుకు కొందరు ప్రేమలో పడుతుంటారు. ఇలాంటి వారు ప్రేమ విఫలం అయితే తట్టుకోలేక హత్యలు, ఆత్మహత్యలకు పాల్పడుతుంటారు. కాబట్టి అమ్మాయిలు కొంత జాగ్రత్త పడి వ్యక్తిత్వం, ప్రవర్తనను పరిశీలించి ప్రేమిస్తే మంచిది. అంతే తప్ప వెంటపడటం, ప్రేమకోసం చేతులు కోసుకోవడం లాంటి చేష్టలు ఉన్నవారికి ఆదిలోనే దూరంగా ఉంటే మంచిది. ఒక వేళ తెలియక ప్రేమలో పడిన వారు విషయం తెలిసిన వెంటనే నిపుణులను కలిసి కౌన్సెలింగ్ తీసుకోవడం మంచిది. ఇక మీ విషయానికి వస్తే మీకు ముందు నుయ్యి, వెనకగొయ్యి అన్నట్టు ఉంది. మీ ప్రియుడు ఒకసారి సెల్‌ఫోన్ పగులుగొట్టారని చెప్పారు. కాబట్టి ఆయనలో ఉద్వేగ, ప్రవర్తనా లోపాలు ఉండే అవకాశం ఉంది. ముందు ఈ ప్రేమను కొనసాగించడం మంచిదా? లేదా అన్నది తేల్చుకోండి. తరువాత వివేకంతో ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించండి. ఆందోళన తగ్గ మార్గం కనిపిస్తుంది. ❑

**వ్యథ**

# సాయీ రమణీయం



**మానవులంతా ఒకటే.** అంతే కాదు సత్పురుషులంతా ఒకటే. సత్పురుషులు సజీవంగా ఉన్నా, మహాసమాధి చెందినా వారంతా ఒకటిగానే భాసిస్తారు. చూడటానికి ఒకటిగానే అనిపిస్తారు కాని గ్రహించగల్గిన వారికి ఒకటిగానే అనుభవాలనిస్తారు. మూలే శాస్త్రి ఒకసారి షిరిడీకి వచ్చాడు-సాయిని దర్శించుకోవటం కోసం కాదు, కోటీశ్వరుడైన బుట్టీ ఆ సమయంలో షిరిడీలో ఉన్నాడు కాబట్టి ఆయనను కలుసుకోవాలని వచ్చాడు. మూలే శాస్త్రి గురువు రామచంద్ర దూంఢీరాజ్ ఘోలప్, ఘోలప్‌స్వామి భౌతికకాయాన్ని విడిచి కొన్ని ఏండ్లయినది. షిరిడీకి వచ్చిన మూలే శాస్త్రి సాయిని దర్శించటానికి వెళ్లాడు. సాయి స్థానంలో తన గురువైన ఘోలప్ స్వామి కనిపించాడు. అప్పుడు మూలే శాస్త్రికి కనువిప్పు కలిగింది. తన గురువు ఘోలప్, సాయిబాబా ఒకటేనని. ఇది సాయిబాబా సజీవంగా ఉన్నప్పుడు ద్వారాకామాయిలో జరిగిన సంఘటన. సాయి మహాసమాధి చెందాడు 15 అక్టోబరు. 1918న. లోకంలో సాయితో బాటు ఇతర సద్గురువులు కూడా ఉన్నారు. వారిలో ఒకరు తిరువణ్ణామలూ లోని రమణ మహర్షులు. ఆయన భక్తురాలు శ్రీమతి సుశీలాదేవి. ఆమె తన కుటుంబంతో స్విట్జర్లాండులో ఉంటోంది. రమణ మహర్షి ఏప్రిల్ 24, 1950న మహాసమాధి చెందారు. ఆ సమయంలో ఆమె రమణుల భౌతిక కాయాన్ని చూడలేక పోయానని విచారించింది. కాని రమణులు ఆమెను వ్యాకుల పడనిచ్చు? సుశీలా దేవి కుటుంబం రమణులు మహాసమాధి చెందిన తరువాత 15 రోజులకు మద్రాసు చేరారు. మద్రాసులో వారికి శ్రీ సాయిబాబా మందిరం వారు కలిసి, తాము తలపెట్టనున్న మందిర నిర్మాణానికి ఆర్థిక సాయం అడిగారు. ఆమె తన సద్గురువు రమణులని చెప్పింది. ఆ మందిరం వారు సాయిబాబాకు రమణులకు కించెత్తు కూడా తేడా లేదని తెలిపారు. ఆమె వెంటనే నిర్ధారణ కొరకు షిరిడీకి వెళ్లింది. సాయి కూడా సమాధి చెందారు. ఆమె గురుస్థానంలోని నంది విగ్రహానికి ఎదురుగా ఉన్న సాయిబాబా పటం చూసింది. ఆ పటంలో ఆమె కనిపించింది సాయి కాదు, రమణ మహర్షి, సత్యమే. ఆమెకే కాదు, శ్రీమతి దోంగ్రే అనే మహిళ అటువంటి అనుభవాన్ని పొందిన మరో భక్తురాలు. సాయి-రమణులు ఒకటే అని ఆమెకు గురుస్థానంలో అనుభం కల్గిన దినం మార్చి 3, 1953. ఇది సాయినాథుని రమణీయత.

- యం.పి.సాయినాథ్

**ఆధ్యాత్మికం**

**సుప్రీమ్ హీరో సాయిధరమ్‌తేజ్ హీరోగా నటిస్తున్న పాన్‌ఇండియా మిస్టిక్ థ్రిల్లర్ 'విరూపాక్ష'.. సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. కార్తీక్ దండు దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీవెంకటేశ్వర సినీచిత్ర, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై బాపినీడు బి. సమర్పణలో బివిఎస్ఎన్‌ప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. స్టార్ డైరెక్టర్ సుకుమార్ స్క్రీన్‌ప్లే అందించారు. పాన్‌ఇండియాస్థాయిలో తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో ఏప్రిల్ 21న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈ సందర్భంగా సాయిధరమ్ తేజ్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.**

# కొత్తసవాళ్లను స్వీకరించటానికి నేనెపుడూ రెడీనే



ఇపుడు కాస్త వయసు పెరిగింది. మెచ్యూరిటీ పెరిగింది.. అందరినీ నవ్విస్తూ. సంతోషంగా ఉండాలని అనుకుంటున్నాను.. సినిమా సక్సెస్ అయితే అందరం హ్యాపీగా ఉంటాం.. రికార్డులను బద్దలు కొట్టాలని అనుకోం.. ప్రతివారం ఓ రికార్డు బ్రేక్ అవుతుంటాయి.. రికార్డులుంటేనే బ్రేక్ అవుతుంటాయి.. 80,90ల్లో ఈ కథ ఉంటుంది.. వరుసగా జరిగే మిస్టరీ డెత్‌లు ఏంటి. ఊరి మీద చేతబడి చేయించారా.. చేస్తే ఎవరు చేసి ఉంటారు.. అనే దాని చుట్టూ జరిగే కథ విరూపాక్ష... విరూపాక్ష అంటే రూపంలేని కన్ను.. అంటే శివుడి మూడో కన్ను.. రూపంలేని దాంతో ఈసినిమాలో పోరాం చేస్తాం.. అందకే విరూపాక్ష అని టైటిల్ పెట్టాం.. మొదటిసారి ఇలాంటి కొత్త జానర్ చేశాను.. నేను ఇంతకు ముందు జీవించాను.. కానీ ఇపుడు మాత్రం నటించాను.. ప్రతి ఒక్క హీరోకి ప్రతి సినిమామొదటి సినిమాగానే ఉంటుంది.. అలాగే కష్టపడతారు.. ఈసినిమాను కాంతారాతో పోల్చను... అది కల్ట్ క్లాసిక్ మూవీ.. ఆ సినిమాకు ఈ సినిమాకు ఎలాంటి సంబంధం ఉండదు. ఇండియానా జోనస్ సినిమాలు నాకు చాలా ఇష్టం.. హారర్ సినిమాలు చూడటం వేరు, చేయటం వేరు.. ప్రమాదం జరిగిన తర్వాత మళ్లీ నేను సినిమాలు చేస్తానా? లేదా? అని అంతా అనుకున్నారు.. కానీ మా అమ్మ నాకు మళ్లీ మాటలు నేర్పించారు.. ఎంతో సపోర్ట్‌గా నిలిచారు. 36 ఏళ్ల వయసులో మళ్లీ నాకు మాటలు నేర్పించారు. మనం ఏది చేసినా కూడ అమ్మానాన్నలు, గురువు కోసం చేయాలి . నేను చేతబడిని నమ్మను.. కానీ ఆంజనేయుడ్ని నమ్ముతాను.. ఆయన తోడుంటే మనకు ఏం కాదని నమ్ముతాను. ఈ సినిమా బాగా ఆడుతుందని నమ్ముతున్నాను. మన తెలుగుదనానిన పాన్‌ఇం డియాకు తీసుకెళ్తున్నాం.. ఇంట గెలిచి రచ్చ గెలవాలని అను కున్నాం.. అందుకే ముందు తెలుగులో రిలీజ్ చేస్తున్నాం.. తర్వాత అన్నిభాషల్లో విడుదల చేస్తాం.. సుకుమార్ రైటింగ్స్ అంటే ప్రేమ కథలుంటాయి.. ఈసినిమా లోనూ అండర్ లైన్‌గా లవ్‌స్టోరీ, ఎమోషన్స్ ఉంటాయి.. సినిమా చూశాకా ఆడియెన్స్‌కే అర్థమ వుతుంది.. నేను ఇపుడేం చెప్పలేను.. ఇది టిపికల్ జానర్.. సుకు మార్ ఇచ్చిన స్క్రీన్‌ప్లే సినిమాకు అద్భుతంగా సెట్ అయ్యింది..నా జీవితం అన్నీసవాళ్లతోనే నిండింది. ఎపుడూ కొత్త సవాళ్లను స్వీకరించేందుకు సిద్ధంగానే ఉంటాను. అయినా సవాళ్లనేవి లేకుంటే జీవింతం చప్పగా అన్పిస్తుంది.. నాకు మాస్ ఇమేజ్ వచ్చిందని, లార్జన్ దెన్ లైఫ్ క్యారెక్టర్ వచ్చిందని నేను ఎపుడూ అనుకోలేదు. ఓ మంచి సినిమా చేయాలని మంచి క్యారెక్టర్ చేయాలని అనుకునే చేశాను. ఏదో ఒక ఇమేజన వస్తుందని ఇంతవరకు ఏ సినిమా చేయలేదు.. విరూపాక్ష సినిమాకు సపరేట్ సెక్షన్ ఆఫ్ ఆడియెన్స్ ఉంటారు. కానీ అందరికీ కనక్ట్ అయ్యేలా ఉంటుంది. ఈ సినిమా నాలో నటుడ్ని పరీక్ష పెట్టినట్టు అన్పించింది.. ఛాలెంజింగ్‌గా అన్పించింది.. జీవితం అంటే కష్టాలు వస్తాయి.. వాటిని ఎదుర్కొని ముందుకు వెల్లడమే జీవితం.. కష్టాలను, బాధలను, చూసి బాధపకూడదు.. యాక్సిడెంట్ తర్వాత చిరంజీవిగారు ఓ కొటేషన్ పంపారు. 'ఎపుడూ ఒప్పుకోవద్దురా ఓటమి..' 'ఎపుడూ వదులుకోవద్దురా ఓరిమి'.. అంటూ సిరివెన్నెల గారు రాసిన పాటలోని లైన్స్‌ను చూపించారు.

**ప్రమాదం జరిగిన తర్వాత మళ్లీ నేను సినిమాలు చేస్తానా? లేదా? అని అంతా అనుకున్నారు.. కానీ మా అమ్మ నాకు మళ్లీ మాటలు నేర్పించారు.. ఎంతో సపోర్ట్‌గా నిలిచారు. 36 ఏళ్ల వయసులో మళ్లీ నాకు మాటలు నేర్పించారు. మనం ఏది చేసినా కూడ అమ్మానాన్నలు, గురువు కోసం చేయాలి**

# తగ్గేదేలే.. అన్నట్టుగా నా పాత్ర ఉంటుంది



బింబిసార, బింసార్ చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైన హీరోయిన్ సంయుక్తా మీనన్.. తాజాగా ఆమె నటించిన మరో చిత్రం విరూపాక్ష... సాయిధరమ్ తేజ్ హీరోగా నటిస్తు న్నారు. నూతన దర్శకుడు కార్తీక్ దండు దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కింది.. ఈనెల 21న ఈచిత్రం విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ సంయుక్తా మీనన్ మీడియాతో మాట్లాడింది.. రుద్రవం అనే గ్రామంలో జరిగే కథ అన్నారు.. ఇందులో తాను నందిని అనే అమ్మాయి పాత్ర చేశాననని తెలిపారు. పాత్ర పరంగా నేను చాలా ముక్కుసూటిగా , చాలా యాగెంట్‌గా ఉంటానని తెలిపారు.. నా పాత్ర బిహేవ్ చేసే విధానం కచ్చితంగా అందరినీ నచ్చుతుందన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే తగ్గేదేలే.. అన్నట్టుగా (నవ్వుతూ) హీరోతో పాత్ర ఉంటుందన్నారు. ఇది హారర్ థ్రిల్లరే కాదు పక్కా కమర్షియల్ ఎలిమెంట్స్ ఉంటాయన్నారు. తేజ్‌కి ఈ సినిమా పెద్ద హిట్ కావాలని అన్నారు.




# న్యూయార్క్‌లో ట్రిబెకా ఫెస్టివల్‌లో వరల్డ్ ప్రీమియర్

పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన భారీ చిత్రం ఆదిపురుష్ కొన్ని నెలల్లో విడుదల కానుంది. జాతీయ అవార్డు విజేత దర్శకుడు ఓంరౌత్ దర్శకత్వం వహిస్తున్నారు.. భూషణ్‌కుమార్ నిర్మించారు.. కాగా జూన్ 7 నుంచి 18 వరకు జరిగే ట్రిబెకా ఫెస్టివల్‌లో జూన్ 13న న్యూయార్క్‌లో ఈచిత్రం వరల్డ్ ప్రీమియర్ ప్రదర్శించబడుతుందని తెలిపారు.. ఈసినిమా జూన్ 16న ఇండియాతో పాటు ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ట్రిబెకా ఫెస్టివల్ కోసం లైనప్ ప్రకటించబడింది.. జ్యూరీ వరల్డ్ ప్రీమియర్ కోసం అదిపురుష్‌ను ఎంపిక చేసింది.. 2001లో రాబర్ట్ డి నీరో, జేన్ రోసెంతల్ , క్రెయిగ్ హాట్‌కాఫ్‌లచే స్థాపించబడిన ఏకెయక్స్ ద్వారా సమర్పించబడిన ట్రిబెకా ఫెస్టివల్, కళాకారులు, విభిన్న ప్రేక్షకులను ఒకచోట చేర్చి అన్ని రకాల కథలను పంచుకుంటారు.. ట్రిబెకా ఫిలిం ఫెస్టివల్ సృజనాత్మక, వినోదానికి పర్యాయ పదంగా ఉంది.. విజువల్ ఫీస్ట్‌గా రాబోతున్న ఆదిపురుష్ 3డి ఫార్మాట్‌లో మిడ్‌నైట్ అపరింగ్‌గా ఫెస్టివల్‌లో ప్రదర్శించబడుతుంది. ఆదిపురుష్‌లో ప్రభాస్, కృతిసనన్, సైఫ్ ఆలీఖాన్,సన్నీసింగ్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు.



# 'ప్రేమ విమానం' ఫస్ట్‌లుక్

అభిషేక్ పిక్చర్స్ ఓవెబ్ సినిమాను నిర్మించింది.. అభిషేక్ పిక్చర్స్, జీ5 సంయుక్తంగా నిర్మిస్తున్న ప్రేమ వివాహం అనే వెబ్ ఫిల్మ్ ఫస్ట్‌లుక్‌ను తాజాగా విడుదల చేశారు.. నిర్మాత అభిషేక్ నామా బర్త్‌డే సందర్భంగా ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అధికారక ప్రకటన చేశారు.. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో అన్ని ప్రధాన పాత్రదారులను పరిచయం చేశారు.. ఇద్దరు ఆడపిల్లలు, హీరో హీరోయిన్లు, వెన్నెల కిశోర్, అనసూయ అందరూ కన్పిస్తుత్నారు. ఎలాగైనా సరే విమానం ఎక్కాలని



ప్రయత్నించే ఇద్దరు పిల్లలు, అర్జెంట్‌గా ఫ్లైట్ ఎక్కి తమ కొత్త జీవితాన్ని ప్రారంభించాలని ప్రేమ జంట, ఇలా అందరినీ ఒకే చోటకు చేర్చుతుంది కథ.. ఇక వీరి ప్రయాణంలో వచ్చే మలుపులు, సంతోషాలు, బాధలు, నవ్వులు ఇలా అన్నీ కూడ ప్రేక్షకులను మెప్పించేలా ఉంటాయి. ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను అకట్టుకుంటుందని మేకర్స్ తెలిపారు. సంతోషన కటా దర్శకత్వం వహిస్తున్నారు. అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు.

# 'ఏజెంట్' గొప్పధైర్యానిచ్చింది: అఖిల్

యాక్షన్ ఎంటర్‌టైనర్‌లకు చెక్కగా సరిపోయే అఖిల్ అక్కినేని స్టైలిష్ యాక్షన్‌థ్రిల్లర్‌లను రూపొందించటంలో పేరొందిన సురేందర్‌రెడ్డి ఏజెంట్‌తో మునుపెన్నడూ లేని అనుభూతిని అందించటానికి చేతులు కలిపారు.. ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్, అనిల్‌సుంకర ఈచిత్రాన్ని భారీస్థాయిలో నిర్మించారు.. తాజాగా కాకినాడలో ఏజెంట్ థియేట్రికల్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎపి సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ ఈచిత్రం ట్రైలర్‌ను ఆవిష్కరించారు.. అనంతరం మంత్రి మాట్లాడారు.. ట్రైలర్ చూస్తుంటే మనలోని జోష్ పెరిగిపోతుందన్నారు. కాకినాడలో ట్రైలర్‌ను లాంచ్ చేయటం ఆనందంగా ఉందన్నారు. అఖిల్ యాక్షన్ చూస్తుంటే హాలీవుడ్ సినిమాల్లో చూసిన స్ఫూర్తి వచ్చిందన్నారు. ఈచిత్రాన్ని అభిమానులందరూ సక్సెస్ చేయాలని అన్నారు. రికార్డుస్థాయిలో హిట్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు. హీరో అఖిల్ అక్కినేని మాట్లాడుతూ, అభిమానులు ఇచ్చిన




ప్రేమ, ఎనర్జీ ..వచ్చేపదిరోజులు రిలీజ్ వరకు నాకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అందరికీ థాంక్స్ అన్నారు. ఏజెంట్ రెండేళ్ల జర్నీ అని, ఈ జర్నీ గురించి మాటల్లో ఎలా చెప్పాలో అర్థం కావటం లేదన్నారు. ఈ జర్నీలో మానసికంగా చాలా మారాను అన్నారు.. నాకు సినిమా, అభిమానులు అంటే ఎంత పిచ్చో ఇంకా అర్థమైందన్నారు.. నేను ఇక్కడే ఉంటాను, మీ కోసం పనిచేస్తూనే ఉంటాను అని అన్నారు. మీ అభిమానాన్ని గుండెల్లో దాచిపెట్టుకుంటానన్నారు. సాక్షి వైద్య ఏజెంట్‌లో సర్‌ప్రైజ్ ప్యాకేజ్ అన్నారు. సినిమా అంటే తనకు ఇష్టమని అన్నారు. ఈ చిత్రం క్రెడిట్ అంతా దర్శకుడు సురేందర్‌రెడ్డిగారికే ఇస్తానన్నారు.. ఏప్రిల్ 28న థియేటర్లలో పిచ్చెక్కిపోవాలన్నారు. కార్యక్రమంలో నిర్మాత అనిల్‌కుమార్ సుంకర మాట్లాడుతూ, ఏప్రిల్ 28న అభిమానులు, ప్రేక్షకులకు ఒక పండుగే అన్నారు. అఖిల్ ఈచిత్రానికి చాలా కృషిచేశారన్నారు. టీంఅంతా కష్టపడిందని అన్నారు.. మమ్ముట్టిగారి గొప్పదనం ఈచిత్రంలో మరోసారి చూస్తారన్నారు. సాక్షి వైద్య తదితరులు మాట్లాడారు. ఏప్రిల్ 28న ఈచిత్రం విడుదల కానున్న ఈచిత్రానికి అజయ్ సుంకర, దీపారెడ్డి సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.

# పవన్ కల్యాణ్ సరసన

ఆస్కార్ విజేత ఆర్ఆర్ఆర్ చిత్రాన్ని నిర్మించిన డివివి ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డివివి దానయ్య నిర్మాణంలో ఒక భారీ యాక్షన్ డ్రామా కోసం యువ ప్రతిభావంతుడు, దర్శకుడు సుజీత్‌తో పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ జతకట్టారు. ఈసినిమా మొదటి షెడ్యూల్ ఏప్రిల్ 15న ముంబైలో ప్రారంభమైంది.. హీరో పవన్ ఇప్పటికే సెట్‌లోకి అడుగుపెట్టి అభిమానుల్లో ఉత్సాహం నింపారు.. అభిమానుల ఉత్సాహాన్ని రెట్టింపుచేస్తూ తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన మరో



ఆసక్తికరమై అప్‌డేట్‌ను అందించారు.. ప్రియాంక మోహన్ ఈసినిమాలో హీరోయిన్‌గా ఎంపికైంది.. ఈ నటి సోషల్‌మీడియాలో విపరీతమైన అభిమానుల ఫాలోయింగ్ కలిగి ఉంది.. ఆమె తన రూపం, శైలితో ప్రేక్షకులకు ఎంతగానో దగ్గరైంది.. పవన్‌కల్యాణ్ ప్రియాంక మోహన్ జంటను తెరపై చూడాలని సినీ ప్రియులు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు.. మొదటి షెడ్యూల్ ముంబై, పరిసరప్రాంతాల్లో జరుగుతోంది.. ఈ నెలాఖరువరకు జరగనున్న ఈ షెడ్యూల్‌లోప్రదాన తారాగణంపై యాక్షన్ సన్నివేశాలతోపాటుపలు కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు.. దర్శకుడు సుజీత్ ఎక్కడా రాజీపడకుండా అద్భుతమైన యాక్షన్ చిత్రాన్ని అందించటానికి కృషిచేస్తున్నారు. అత్యంత భారీస్థాయిలో తెరకెక్కుతున్న ఈచిత్రానికి రవి కె.చంద్రన్ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు.

# 'అభిలాష' మూవీ ట్రైలర్



మనిషి చైతన్యానికే కాదు సమాజ చైతన్యానికి, అభివృద్ధికి విద్య ఎంతగానో దోహదం చేస్తుంది.. అలాంటి విద్య ప్రాధాన్యతను తెలియజేస్తూ అభిలాష సినిమాను తెరకెక్కించారు. అమర్ దీప్ హీరోగా, అశ్విని రెడ్డి హీరోయిన్‌గా నటించిన ఈచిత్రానికి శివప్రసాద్ చదలువాది దర్శకుడు.. శ్రీహరహరధీర మూవీ క్రియేషన్స్ పతాకంపై సిహెచ్ శిరీష నిర్మించిన ఈచిత్రం ట్రైలర్‌ను హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో విడుదల చేశారు.. ప్రముఖ హాస్యనటుడు పృధ్వీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్న సినిమా అని పెద్ద సినిమా అనే తేడాలు లేవని, ఏది ఆడితే అదే పెద్ద సినిమా అన్నారు. ట్రైలర్ చాలా బాగుందన్నారు. ఓమంచి పాయింట్‌తో ఈసినిమాను తీయటం సంతోషకరమన్నారు. యూనిట్‌కు తగిన మంచి ఫలితం వస్తుందని , రావాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడు శివప్రసాద్ చలువాది, చిత్ర ఇర్మాత సిహెచ్ శిరీష, సీనియర్ నటుటు అశోక్‌కుమార్, సమ్మెట గాంధీ తదితరులు మాట్లాడారు. హీరో అమర్ దీప్, హీరోయిన్ అశ్వినిరెడ్డి మాట్లాడారు.

# మధ్యప్రదేశ్‌లో రైలు ప్రమాదం

## 10 రైళ్లు రద్దు



**భోపాల్, ఏప్రిల్ 19:** ఆగి ఉన్న గూడ్స్ రైలును ఢీకొట్టి మరో రైలు పట్టాలు తప్పింది. ఈ ఘటన మధ్యప్రదేశ్ రాష్ట్రం షాడోల్ వద్ద జరిగింది. సరుకు రవాణా రైలు పట్టాలు తప్పడంతో ఇద్దరు లోకోమోటివ్ పైలెట్‌తో సహా ఆరుగురు రైల్వే సిబ్బంది గాయపడినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటన కారణంగా బిలాస్‌పూర్, కట్నీ మార్గంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. బిలాస్‌పూర్ రైల్వే డివిజన్ పరిధిలోని సింగ్‌పూర్ స్టేషన్ సమీపంలో సిగ్నల్ ఓవర్ షూట్ అయింది. ఈ కారణంగా రైలు ప్రమాదం జరిగిందని సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వే అధికారి ఒకరు చెప్పారు. దీంతో ఈ మార్గంలో నడిచే 10 రైళ్లను రద్దు చేసినట్లు ఆయన వివరించారు. ఇనుప ఖనిజంతో వెళుతున్న గూడ్స్ రైలుకు చెందిన ఎనిమిది వ్యాగన్లు, ఐక ఇంజన్ పట్టాలు తప్పాయని చెప్పారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. రైల్వే రాకపోకలను పునరుద్ధరించడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని రైల్వే అధికారులు వెల్లడించారు.

# 68.58 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

## 68.43 లక్షలకు చేరిన కరోనా మరణాలు

**జెనీవా, ఏప్రిల్ 19:** ప్రపంచదేశాల్లో కరోనా కొత్తకేసులు పెరుగుతున్నాయి. రకరకాల వేరియంట్లతో చిన్నదేశాల్లో మరింత ఆందోళన పెరుగుతోంది. బుధవారం నాటికి ప్రపంచ దేశాల్లో మొత్తం 68.58 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.43 లక్షలమంది చనిపోయారు. మరో 39,572 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. రికవరీలపరంగాచూస్తే 65.86 కోట్ల మంది వరకూ కోలుకోగా మరో 2.04 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.83 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 20.35 లక్షలమంది చనిపోయారు. మరో 6408 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.42 కోట్లకు నమోదుకాగా మరో 21.33 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.60 కోట్లమందికికరోనాసోకి వారిలో 16.26 లక్షలమంది చనిపోయారు. మరో 6761 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 26.76 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.60 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.43 లక్షలమంది చనిపోయారు. మరో 15,619 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.02 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.43 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 6.85 కోట్ల మందికిపైగా నమోదుకాగా వారిలో 13.53 లక్షల మందిచనిపోయారు. మరో 10,165 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 7.14లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లమందికిపైగా కరోనా బాధితులు నమోదుకాగా వారిలో 2,58,693 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లు.

# మణిపూర్‌సిఎంపై పెరుగుతున్న అసమ్మతి

## మరో ఇద్దరు ఎమ్మెల్యేలు పదవులకు రాజీనామా



**ఇంఫాల్, ఏప్రిల్ 19:** మణిపూర్ ముఖ్యమంత్రి ఎన్ బీరేన్‌సింగ్‌పై అసమ్మతి పెరుగుతోంది. ఇద్దరు బిజెపి ఎమ్మెల్యేలు తోక్‌చోమ్ రాధేశ్యామ్‌సింగ్; కరమ్‌శ్యామ్‌లు పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జ్ సంబిత్‌పాత్రాను ఢిల్లీలో కలిసి తమ అసమ్మతిని తెలియజేసారు. రాధేశ్యామ్; శ్యామ్‌లు చర్చల వివరాలను వెల్లడించకపోయినా సుదీర్ఘభేటీలో ఎక్కువశాతం ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్‌వైఖరిపైనే ఏకరువు పెట్టినట్లు తెలుస్తోంది. కొందరు బిజెపి ఎమ్మెల్యేలు ఇప్పటికే కొన్నిరోజులుగా ఢిల్లీలో మకాం వేసి పార్టీ కేంద్ర నాయకులను కలిసి తమ సమస్యలను చెప్పుకోవాలని నిర్ణయించారు. బీరేన్‌సింగ్ వైఖరిని వారు ఎంతమాత్రం అంగీకరించడంలేదు. గత వారంలోనే రాధేశ్యామ్ సిఎం సలహాదారు పదవికి రాజీనామాచేసారు. తనకు ఎలాంటి బాధ్యతలు అప్పగించని పదవి తనకు వద్దని ఆయన చెపుతూ ఆయన రాజీనామాచేసారు. ఆ తర్వాత బీరేన్‌కు మరో షాక్ తగిలింది. ఎమ్మెల్యే శ్యామ్ టూరిజం కార్పొరేషన్‌ఛైర్మన్‌పదవికి రాజీనామాచేసారు. తనకుసైతం పదవి ఇచ్చినా బాధ్యతలు ఎలాంటివి లేవని, అధికారాలు బాధ్యతలు లేని పదవులు నాకొద్దు అని చెపుతూ ఆయన రాజీనామాచేసారు. ఇదే విషయం తాను ముఖ్యమంత్రికిసైతం స్పష్టంచేసినట్లు చెప్పారు. బిజెపి మణిపూర్ అధ్యక్షురాలు శార్దాదేవి మాట్లాడుతూ ఈరాజీనామాలు పార్టీకి ఎలాంటి విఘాతం కలిగించవని అయితే బీరేన్‌తో చర్చలుజరుపుతున్నట్లు తెలిపారు. బిజెపి హైకమాండ్ మణిపూర్ నేతల అసమ్మతిపై చర్చలు జరుపుతుందని ఆమె అన్నారు.

# సూడాన్ ఘర్షణల్లో 30 మంది మృతి

## 250 మందికిపైగా తీవ్ర గాయాలు



**ఖర్తూమ్(సూడాన్), ఏప్రిల్ 19:** దేశంలో జరుగుతున్న సాయుధ తిరుగుబాటు అణిచివేత కారణంగా జరుగుతున్న అల్లర్లలో ఇప్పటి వరకూ 30 మందికిపైగా చనిపోగా సుమారు 245 మందివరకూ తీవ్ర గాయాలపాలయ్యారు. సాయుధ దళాలు, ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ మధ్య జరుగుతున్న పోరులో అమాయక పౌరులు కూడా మరణిస్తున్నారు. సూడాన్ రెగ్యులర్ ఆర్మీ, ఆర్ఎస్ఎఫ్ మధ్య జరుగుతున్న సాయుధ పోరు రానురాను సూడాన్‌లో విధ్వంసాలు పెంచుతున్నాయి. సూడాన్ రాజధాని ఖర్తూమ్‌లో కూడా ఈ కాల్పులమోత పెరిగింది. అంతేకాకుండా సాయుధ తిరుగుబాటు అణిచివేతకు వైమానిక దాడులు కూడా నిర్వహిస్తున్నారు. మొత్తంగా ఈ ఘర్షణల్లో ఇప్పటివరకూ 30 మందివరకూ మరణించగా 245 మందికిపైగా గాయపడినట్లు ఆర్మీకమిటీ సోషల్‌మీడియా వేదికగా ప్రచురించింది.

# అజిత్‌పవార్ వస్తే మంచిదే

## అయితే మేం ప్రభుత్వంలో ఉండబోం

### శివసేన షిండే వర్గం ప్రతినిధి సంజయ్ సిర్సాత్



**ముంబయి, ఏప్రిల్ 19:** ఎన్‌సిపి నేత మాజీ డిప్యూటి సిఎం అజిత్‌పవార్ బిజెపితో చేతులుకలిపితే ఏక్‌నాథ్‌షిండే ఆధ్వర్యంలోని శివసేన ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండబోదని శివసేన ప్రతినిధి సంజయ్ శిర్సాత్ వెల్లడించారు. మీడియాతో మాట్లాడుతూ బిజెపితో మహారాష్ట్రలో ఏపార్టీ అధికారం పంచుకుంటుందన్న ప్రశ్నలపై ఆయన స్పందించారు. ఎన్‌సిపి బిజెపితో నేరుగా సంబంధాలకు రాబోదని ఆయన అంచనావేసారు. మావరకూ మా విధానం ఎంతో స్పష్టంగా ఉందని, ఎన్‌సిపి విద్రోహక పార్టీ అని మేం ఎంతమాత్రం అధికారంలో ఎన్‌సిపితో కలిసి ఉండబోమని ఆయన అన్నారు. మహారాష్ట్ర ఈ తరహా రాజకీయాలు ఎంతమాత్రం సరిపడవని ఎన్‌సిపి, కాంగ్రెస్‌లో కలిసి వెళ్లడం నచ్చకపోవడం వల్లనే మేం విడిపోయామని ఆయన స్పష్టంచేసారు. మహారాష్ట్ర ప్రజలు ఎవిఎ కూటమి విధానాలు నచ్చకపోవడం వల్లనే మేం విడిపోయి బిజెపితో చేరినట్లు తెలిపారు. అజిత్‌పవార్ ఇప్పటివరకూ ఏవిషయం స్పష్టంగా చెప్పలేదని, అందువల్ల ఆయన ఎన్సీపీని వీడి వచ్చేందుకు సముఖంగా లేరని తెలుస్తోందన్నారు. ఎన్‌సిపి, కాంగ్రెస్‌లో కొనసాగడం ఇష్టంలేకనే తాము ఎంవిఎ కూటమినుంచి వేరుపడి వచ్చామని, అజిత్‌పవార్ ఎన్‌సిపిని వీడి వస్తే మేం స్వాగతిస్తామని, అయితే మేం మాత్రం ప్రభుత్వంలో ఉండబోమని సిర్సాత్ స్పష్టంచేసారు. అజిత్‌పవాం కుమారుడు పార్థపవార్ ఎన్నికల్లో గతంలో ఓడిపోయారని,ఆ అసంతృప్తి ఆయనకు ఉందని, అయితే 16 మంది శివసేన ఎమ్మెల్యేల అనర్హత కేసు పరంగా అజిత్‌కు ఎలాంటి సంబంధం ఉండదని ఆకేసు సుప్రీంలో నడుస్తోందని చెప్పారు. 2019 ఎన్నికల్లో పార్థ పవార్ మావాల్ నియోజకవర్గంనుంచి పోటీచేసి ఓడిపోయారు. అజిత్‌పవార్ ఒక సీనియర్ నాయకుడని, ఆయన ఆలోచనలు ఎలా ఉన్నాయో ఎవ్వరికీ అంతుబట్టదని అన్నారు. ఎవిఎ కూడా రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ర్యాలీలు నిర్వహించడాన్ని తప్పుపట్టారు. ఇది కేవలం వారి బలం చూపించుకునే ప్రహసనమేనని చెప్పారు. ఎవిఎ ర్యాలీలతో అజిత్‌పవార్ బలం స్పష్టం అవుతుందని, అయితే ఆయన నాగ్‌పూర్ ర్యాలీలో ఎలాగూ మాట్లాడలేరన్నారు. పార్టీపరంగా 15 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని, ఉద్ధవ్ థాకరే ఈ ర్యాలీల్లో కీలక స్పీకర్‌గా ఉండటంవల్ల తమకు వచ్చిననష్టం ఏమీ ఉండదని చెప్పుకొచ్చారు.

# దేశంలో సంతోషకరమైన రాష్ట్రం మిజోరం

## మేనేజ్‌మెంట్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ వెల్లడి



**ఐజ్వాల్, ఏప్రిల్ 19:** మన దేశంలో సంతోషంగా ఉండే ప్రాంతం ఒకటి ఉందా? ఖచ్చితంగా ఇది ఆసక్తికరమైన విషయమే. గురుగ్రామ్‌కు చెందిన మేనేజ్‌మెంట్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్ ప్రొఫెసర్ రాజేశ్‌కే పిలానియా ఇదే విషయమై ఓ అధ్యయనం నిర్వహించారు. దేశంలో సంతోషకరమైన రాష్ట్రం మిజోరాం అని ఈ అధ్యయనంలో వెల్లడైనట్లు ఆయన ప్రకటించారు. దేశంలో మిజోరం నూరు శాతం అక్షరాస్యత సాధించిన రెండో రాష్ట్రం. విద్యార్థులకు అవకాశాలకు కొదవ ఉండదు. ఆరు అంశాల ఆధారంగా మిజోరం రాష్ట్రానికి సంతోషకరమైన ట్యాగ్ లైన్ ఇచ్చినట్లు రాజేష్ కే పిలానియాతెలిపారు. కుటుంబ సంబంధాలు, పని ప్రదేశంలో పరిస్థితులు, సామాజిక అంశాలు, దాతృత్వం, మతం, సంతోషం, భౌతిక, మానసిక ఆరోగ్య అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు. ఐజ్వాల్‌లోని ప్రభుత్వ మిజో హైస్కూల్ విద్యార్థి తన చిన్నప్పుడే తండ్రి కుటుంబాన్ని వదిలేసి వెళ్లినప్పటికీ చార్టర్డ్ అకౌంటెంట్ అయ్యాడు. సివిల్‌సర్వీస్ పరీక్షలకు హాజరవ్వాలని అనుకుంటున్నాడు. అదే స్కూల్‌కు చెందిన మరో పదో తరగతి విద్యార్థి నేషనల్ డిఫెన్స్ అకాడమీలో చేరాలని కలలు కంటున్నాడు. అక్కడి టీచర్లు తరచుగా విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశమై ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరిస్తారు.

మిజోరంలో ఉన్న సామాజిక నమూనా అక్కడ సంతోషానికి కారణమన్నదివాదన. తమది కులరహిత సమాజమని, పిల్లల చదువుల విషయంలో తల్లిదండ్రుల వైపు ఒత్తిడి ఉండదని ఓ టీచర్ చెప్పారు. బాలికలు, బాలుర పట్ల అక్కడ వివక్ష ఉండదు. అందరినీ సమానంగా చూస్తారు.



# కర్ణాటకకు 40 మందితో బిజెపి స్టార్ క్యాంపెయినర్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19: కర్ణాటక అసెంబ్లీఎన్నికలకోసం స్టార్ క్యాంపెనర్లు అంటే విశేష ప్రచారకులుగా ప్రధానిమోడీ, బిజెపి అధ్యక్షుడు జగత్‌ప్రకాష్ నడ్డా, యుపిసిఎం యోగి ఆదిత్యనాథ్ వంటి వారితోపాటు పలువురు కేంద్ర మంత్రులు కూడా వస్తున్నట్లు బిజెపి హైకమాండ్‌ప్రకటించింది. మొత్తం కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకోసం 40 మంద ఇస్టార్ క్యాంపెనర్లజాబితాను సిద్ధంచేసింది. కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, అమిత్‌షా, నితిన్‌గడ్కరీ, నిర్మలా సీతారామన్, స్మృతి ఇరాని, ధర్మేంద్రప్రధాన; మన్సుక్ మాండవీయ, ప్రహ్లాద్‌జోషిలు కూడా ఎన్నికల్లో వివిధ నియోజకవర్గాల్లో ప్రచారంనిర్వహిస్తారు. వీరితోపాటే యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్, మధ్యప్రదేశ్, అస్సాం ముఖ్యమంత్రులు శివరాజ్‌సింగ్ చౌహాన్, హిమంత బిశ్వశర్మ వంటివారు కూడా ప్రచారానికి వస్తారు. అలాగే మహారాష్ట్ర డిప్యూటి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్‌కూడా సరిహద్దునియోజకవర్గాల్లో ప్రచారం చేస్తారు. ముఖ్యమంత్రి బసవరాజ్‌బొమ్మై, కర్ణాటక బిజెపి స్ట్రాంగ్ మ్యాన్ బిఎస్ యెడియూరప్ప, మాజీ సిఎం డివి సదానంద గౌడ, కర్ణాటక మంత్రులు రాష్ట్రపార్టీ నాయకులు కూడా ఈ ప్రచారజాబితాలోనే ఉన్నారు. కర్ణాటకలో ఈసారి ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించి ప్రభుత్వం సొంతంగా ఏర్పాటుచేసేదిశగా బిజెపి వ్యూహాలు సిద్ధంచేస్తోంది. ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్, జెడిఎస్‌లు కూడా బిజెపికి ధీటుగా పావులు కదుపుతున్నాయి. ఎన్నికల పోలింగ్‌మే 10వ తేదీ జరుగుతుంది. ఓట్ల లెక్కింపు 13వ తేదీ జరుగుతుందని వెల్లడి అయింది.

# బెంగాల్‌లో ముకుల్‌రాయ్ చుట్టూ రాజకీయం

## బిజెపిపై మండిపడ్డ ముకుల్ కుమారుడు

**కోల్‌కతా, ఏప్రిల్ 19:** పశ్చిమబెంగాల్ రాజకీయాలు ఇప్పుడు టిఎంసి సీనియర్ నేత ముకుల్‌రాయ్ చుట్టూ తిరుగుతున్నాయి. బిజెపిలో చేరబోతున్నట్లు ఆయన ప్రకటిస్తే అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనతో ఈ నీచ రాజకీయాలు ఏంటంటూ ఆయన కుటుంబం బిజెపిపై విరుచుకుపడుతోంది. ముకుల్‌రాయ్ గోడ దూకేందుకు సిద్ధంగా ఉన్నారన్న రాజకీయ నిపుణుల ఊహాగానాలను నిజం చేస్తూ గత రాత్రి ఢిల్లీలో కీలక ప్రకటన చేశారు. తానింకా బిజెపి శాసనసభ్యుడిగానే ఉన్నానని, పార్టీలోకి తిరిగి వెళ్లిపోతున్నట్లు చెప్పారు. ఈ మేరకు కేంద్ర మంత్రి అమిత్‌షాను కలుస్తానని చెప్పుకొచ్చారు. వ్యక్తిగత పనుల నిమిత్తం ముకుల్‌రాయ్ ఢిల్లీ వెళ్లారు. అయితే అంతకుముందు ఆయన కుటుంబ సభ్యులు మాత్రం ఆయన కనిపించకుండా పోయారని, ఎక్కడున్నారో కూడా తెలియడంలేదని ఆవేదన వ్యకనతం చేశారు. ముకుల్ ఆరోగ్యం బాగా లేదని, ఆలోచనలు సరిగా లేని వ్యక్తితో బిజెపి నీచ



రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించించారు. అయితే, ముకుల్‌రాయ్ మాత్రం తానింకా బిజెపి శాసనసభ్యుడినేనని, తాను బిజెపితోనే ఉండాలని అనుకుంటున్నానని తేల్చి చెప్పారు. తానిక్కడ ఉండేందుకు పార్టీ అని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. అమిత్ షాను కలవాలనుకుంటున్నానని, పార్టీ చీఫ్ జెపి నడ్డాతో మాట్లాడాలనుకుంటున్నానని ఆయన పేర్కొన్నట్లు బెంగాల్ న్యూస్‌ఛానల్‌పేర్కొంది. టిఎంసి వ్యవస్థాపకసభ్యుల్లో ఒకరైన ముకుల్‌రాయ్ 2017లో బిజెపిలో చేరారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి తరఫున విజయం సాధించారు. అయితే ఆ తర్వాత ఆయన బిజెపికి రాజీనామా చేయకుండానే తిరిగి టిఎంసి గూటికి చేరుకున్నారు. తనకు కొంతకాలంగా ఆరోగ్యం సరిగా లేదని, కాబట్టే రాజకీయాలకు దూరంగా ఉన్నానని ముకుల్‌రాయ్ చెప్పారు. అయితే ప్రస్తుతం ఆరోగ్యం కుదుటపడిందని, రాజకీయాల్లో తిరిగియాక్టివ్ అయ్యానని చెప్పుకొచ్చారు. తాను టిఎంసితో సంబంధం పెట్టుకోనని వందశాతం నమ్మకంతో ఉన్నానని అన్నారు. అంతేకాదు, తన కుమారుడు సుభరంగ్‌సును కూడా బిజెపిలో చేరాలని కోరారు. ఆ పార్టీ ఆయనకు సరిగ్గా సరిపోతుందన్నారు.

సుభరంగ్‌సు మాత్రం తన తంనరడి ఆరోగ్యం బాగాలేదని, అలాంటి వ్యక్తిని పట్టుకుని రాజకీయాలు చేయడం తగదని ఆవేదన వ్యక్తం చేశారు. తన తంనరడి అదృశ్యమైన తర్వాత పోలీసులకు కూడా ఫిర్యాదు చేశానన్నారు. గత నెలలో తన తండ్రి మెదడుకు సర్జరీ అయిందని, ఆ తర్వాతి నుంచి ఆయన కుటుంబ సభ్యులను, సన్నిహితులను కూడా గుర్తించలేకపోతున్నారని అన్నారు. ఇదే విషయమై బెంగాల్ మంత్రి, టిఎంసి నేత సోవాన్‌దేబ్ ఛటోపాధ్యాయ్‌మాట్లాడుతూ ముకుల్‌రాయ్ తనకు కొన్ని దశాబ్దాలుగా తెలుసన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఎవరినీ గుర్తు పట్టలేకపోతున్నారని అలాంటి వ్యక్తితో నీచ రాజకీయాలకు పాల్పడడం బిజెపికి తగదని హితవు పలికారు.

# అతిక్ అహ్మద్ హత్య వెనుక పెద్ద స్టోరీ!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:** అతిక్ అహ్మద్ ఒకప్పుడు డాన్. చాలా మంది కీలక నేతలతో సంబంధాలు ఉన్న ప్రజాప్రతినిధి. ఎన్నికల సమయంలో అతిక్‌అహ్మద్ చాలా మందికి అవసరం. అలాంటి వ్యక్తిని పోలీసులు మీడియా చూస్తుండగా ముగ్గురు వ్యక్తులు పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో తుపాకులు పెట్టి కాల్చి చంపారు. ఆ తర్వాత జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేసి లొంగిపోయారు. ఆ తర్వాత ఆ ముగ్గురు నిందితులు చెప్పిన మాటలు అనేక అనుమానాలకు దారితీశాయి. అండర్ వరల్డ్‌లో ఫేమస్ కావాలని కోరికతో అతిక్ అహ్మద్‌ను చంపేశామని నిందితులు లవలేష్ తివారి, సన్నీ, అరుణ్‌మౌర్య ప్రాథమికంగా అంగీకరించారు. ఇక్కడే అనుమానాలు మొదలయ్యాయి. నిజంగాఅండర్ వరల్డ్‌లో ఫేమస్ కావాలనే కోరిక వారికి ఉంటే ఇప్పుడు చేసినట్లు వేరే ఎవరినైనా హత్య చేయవచ్చు. ఇంకా ఏమైనా చేయవచ్చు. కానీ అతిక్‌నే ఎందుకు టార్గెట్ చేశారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ కిల్లర్స్ వెనుక చాలా పెద్ద వ్యక్తులు ఉన్నారనే ప్రచారం జోరందుకుంది. పైగా నిందితులు వాడిన గన్స్‌పై భారత్‌లో నిషేధం ఉంది. అవి కావాలంటే ఇల్లీగల్ స్మగ్లింగ్ ఒక్కటే మార్గం. అయినా ఒక్కోదానికి తక్కువలో తక్కువ రూ.10 లక్షలు కావాలి. అలాంటి గన్స్ వారికి ఎలా వచ్చాయి. ఎవరు ఇచ్చారు అనేది ఇప్పుడు కీలకంగా మారింది. మరోవైపు తనను చంపేస్తారని అతిక్‌కు ముందే తెలుసని అతని సన్నిహితులు చెబు తున్నారు. పలుమార్లు అతిక్ ఈ విషయాన్ని చెప్పారని, అందుకే గుజరాత్ జైలు నుంచే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరపాలని ఆయన కోరినట్లు చెబుతున్నారు. అంతేకాదు అతిక్ పలు కీలక విషయాలు చెప్పినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా అతిక్ కుమారుడు అసద్ ను ఎన్‌కౌంటర్‌లో లేపే శాక అతను మనోవేదన చెందినట్లు తెలిసింది. ఈ క్రమంలోనే తాను అన్ని విషయాలు పోలీసులకు చెప్పడానికి రెడీ అయ్యానని సన్నిహితులకు చెప్పినట్లు సమాచారం. ఇక్కడే అసలు ట్విస్ట్ ఉంది. ఒకవేళ అతిక్ నోరు విప్పితే చాలా మంది కీలక నేతల పేర్లు బయటకు వస్తాయని ఆ తర్వాత వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందననే భయంతో అతిక్‌ను హత్య చేయించారనే ఆరోపణలు ఉన్నాయి. ఉత్తరప్రదేశ్‌లో ఏ ఎన్నికలు జరిగిని అవసరం ఉన్నప్పుడు అతిక్‌డబ్బులు అరేంజ్ చేసేవాడని, చాలా మందికీలక నేతలు ఇతని ద్వారా పాకిస్తాన్‌లో ఆస్తులు కొన్నారనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఎన్నికల కోసం డబ్బులు అవసరం ఉన్నప్పుడు ఆ ఆస్తులను అమ్మి డబ్బును హవాలా ద్వారా దుబాయ్ తరలించి అక్కడినుంచి భారత్‌కు తీసుకొచ్చేవారని ఈ మొత్తం వ్యవహారంలో అతిక్ చాలా కీలకంగా వ్యవహరించారని తెలుస్తోంది. అంతేకాదు కొన్ని సందర్భాల్లో వేరే నేతల కోసం అతిక్ నేరాలు చేసినట్లు సమాచారం. వీటన్నింటి నేపథ్యంలో అతను నోరు విప్పితే ఇబ్బందులు తప్పవని గ్రహించిన కొందరు నేతలు అతక్ మర్డర్‌కు ప్లాన్ వేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఆ నేతలు కూడా ప్రస్తుతం ప్రతిపక్ష పార్టీల్లో ఉన్నారని వారే అతిక్ మర్డర్‌కు స్కెచ్‌వేసి ఆయుధాలు సమకూర్చి ముగ్గురు కిల్లర్స్‌ను రంగంలోకి దింపారనే టాక్ ఉంది.



అంతేకాదు మర్డర్‌కు కిల్లర్స్‌కు ట్రెనింగ్ ఇచ్చినట్లు ప్రచారంజరుగుతోంది. అందుకే ప్రభుత్వం దీనిపై సీరియస్‌గా ఉంది. విచారణను వేగవంతం చేసింది. ఈ నేపథ్యంలో అతిక్ హత్య కేసులో కీలక నేతల పేర్లు బయటకు వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.

# 100% స్థానికులకే ఉద్యోగాలు

## జార్ఖండ్‌లో విద్యార్థుల నిరసనలు

**రాంచి, ఏప్రిల్ 19:** ప్రభుత్వ ఉద్యోగాల్లో నూరుశాతం స్థానికులకే ఉపాధి కల్పించాలనికోరుతూ జార్ఖండ్‌లోనివివిధ విద్యార్థిసంఘాలు రోడ్డెక్కాయి. రాష్ట్రవ్యాప్త బంద్ నిర్వహించాయి. రాంచి పాట్నా హైవేను స్తంభింపచేసాయి. అలాగే జెంషెడ్‌పూర్‌లోని ఆదిత్యపూర్‌టోల్‌ప్లాజా రోడ్డును కూడా స్తంభింపచేసి వాహన రాకపోకలను నిలిపివేసారు.



అంతకుముందు విద్యార్థులు వర్తకులను షాపులు మూసివేయాలని పట్టు బట్టారు. మోర్హాబండి వెజ్‌మార్కెట్‌ను మొత్తం మూసివేయాలని పట్టుబట్టారు. కొన్నిచోట్ల ధ్వంసంచేసారు. మరికొన్ని చోట్ల అన్నింటినీ పీకిపారేసారు. సిటి డిఎస్‌పి దీపక్‌కుమార్ అప్పటికే ఆప్రాంతానికిచేరుకుని పోలీస్ బలగాలను అల్లరిమూకలను చెదరగొట్టాలని ఆదేశాలు జారీచేయడంతో లాఠిఛార్జిచేసి అందరినీ చెదరగొట్టారు. ఇతర జిల్లాల్లో కూడా విద్యార్థులు బంద్‌కు పిలుపునిచ్చినా సాధారణ జనజీవనం మాత్రం యధావిధిగా కొనసాగింది. భూరికార్డుల ఆధారంగా ఉపాధికల్పన జరగాలని పట్టుబడుతోంది. 60:40నిష్పత్తిని రద్దుచేయాలని, ఉద్యోగాల్లో నూరుశాతం ఉపాధిని స్థానికులకే కేటాయించాలనికోరింది. వివిధ కేటగిరీల్లో 60శాతం ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో సీట్లు స్థానికులకు కేటాయించారు. 40శాతం ఇతర రాష్ట్రాలవారికి కేటాయించారు. రాష్ట్రవ్యాప్తంగా మూడురోజులపాటు కొనసాగుతున్ననిరసనల్లో జార్ఖండ్ విద్యార్థి సంఘాల యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఘెరావ్ తర్వాత జెఎస్ఎస్‌యు టార్చిలైట్లతో ర్యాలీని నిర్వహించింది. జార్ఖండ్ బంద్‌కు సహకరించాలని ముందు రోజు నుంచే ర్యాలీలు నిర్వహించి ప్రజలకు విజ్ఞప్తులుచేసింది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 10,531, మృతులు 27

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,48,45,401

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్19:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 10,531 కేసులు నమోదయ్యాయి. మృతి 27 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,48,45,401కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,42,50,649మంది కోలుకోగా 63,562మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,190కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.67 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,57,293కి చేరగా,80,02,690మంది వరకు కోలుకున్నారు.1,48,485మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,72,539కి చేరింది.

అందులో 67,81,153మంది కోలుకున్నారు.71,705మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,82,804కి చేరింది.అందులో 40,40,409 మంది కోలుకున్నారు.40,339మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36,03,263కి చేరింది.అందులో 35,61,751 మంది కోలుకున్నారు. 38,057 మంది మరణించారు.

# పోలవరంలో దెబ్బతిన్న డయాఫ్రం వాల్ ఇతర పనుల నిర్మాణానికి రూ.2.020కోట్లు!

## - పాలనామోదం తెలిపిన జలవనరులశాఖ

**విజయవాడ,ఏప్రిల్19,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టులో దెబ్బతిన్న డయాఫ్రంకు సమాంతరగా వాల్ నిర్మించేందుకు,ఇతర పనుల కోసం రూ.2.020 కోట్లు వ్యయం అవుతుందని అంచనా వేసారు.ఇందుకు ఏపీ జలవనరుల శాఖ పాలనామోదం తెలిపింది.ఆ శాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ పాలనామోదం ఇచ్చారు.ఇందుకు సంబంధించి టెండర్లు పిలిచేందుకు అనుమతినిచ్చారు. ఈ మేరకు ఉత్త ర్వులు జారీ అయ్యా యి. ఇదే సంద ర్భంలో పోల వరం కుడి కాల్వపై ఎత్తి పోతల పనులకు రూ.68. 85 కోట్లు కేటా యించారు. భారీ వరదలకు పోలవరం ప్రాజెక్ట్ డయాఫ్రం వాల్ దెబ్బతిన్నది. ప్రధాన డ్యాం నిర్మించాల్సిన ప్రదేశంలో పెద్ద,పెద్ద గుంటలు ఏర్పడ్డాయి.దాంతో ప్రాజెక్టు నిర్మాణం పనులు కొన్ని సాగుతున్నా, ప్రధాన పనులకు ఆటంకం ఏర్పడింది.ఈ పరిస్థితిని చక్కదిద్దడానికి సాంకేతిక నిపుణులు కమిటీ అక్కడ అధ్యయనం చేసింది.ఈ కమిటీ నివేదికను ఇచ్చింది.ఈ నివేదికను డ్యాం రివ్యూ ఫ్యానల్ నిర్ణయాలు తీసుకుంది. ఇక్కడ పూర్తిగా డయాఫ్రం వాల్ నిర్మిం చాల్సిన అవసరం లేదనే సిఫార్సును పరి గణనలోకి తీసు కుంది.



డయాఫ్రం వాల్ కొత్తగా నిర్మించాల్సిన అవసరం లేదని స్పష్టతకు వచ్చింది.దెబ్బతిన్న డయాఫ్రంవాల్ మేర సమాంతర డయాఫ్రం నిర్మించి ప్రస్తుత డయాఫ్రంతో అనుసంధానం చేయాలనే నిర్ణయానికి వచ్చింది.దీంతో పాటుగా దెబ్బతిన్న మేరకు అవసరమైన మరమ్మతుల కోసం రూ.331.31 కోట్లు అంచనా అవుతుందని అంచనా వేసారు.ఇందుకు సంబంధించిన పనులపై డాక్యుమెంట్లను జ్యూడిషియల్ ప్రివ్యూకు పంపారు.ఇక పోలవరం ప్రాజెక్టు దెబ్బతిన్న డయాఫ్రంకు సమాంతరగా వాల్ నిర్మించేందుకు, ఇతర పనుల కోసం ప్రధాన డ్యాం నిర్మించే మొదటి గ్యాప్‌లో కోత పడ్డ చోట ఇసుకను నింపేందుకు రూ.46.66 కోట్లు అంచనా వేసారు.ఆ ప్రాంతంలో వైబ్రో కాంపాక్షన్ ఇసుక సాంద్రత పెంచేందుకు రూ.97.87 కోట్లు, ప్రధాన డ్యాం రెండో గ్యాప్‌లో కోతపడ్డ చోట ఇసుక నింపేందుకు రూ.156,85 కోట్లు,ఇసుక సాంద్రత పెంచే పనులకు రూ.392.21కోట్లు, ఇతర చోట్ల ఇసుక నింపేందుకు రూ.56.96 కోట్లు,ఇతర చోట్ల ఇసుక సాంద్రత పెంచేందుకు రూ.213.30 కోట్లు,డయాఫ్రం వాల్ పనులకు రూ.331.37 కోట్లు, ప్రధాన గ్యాప్2లో నీటిని ఎత్తిపోసేందుకు రూ.127.91 కోట్లు, గ్యాప్2లో పంపింగ్ వ్యవస్థ ఏర్పాటుకు రూ.149కోట్లు, ఇతర చిన్న పనులకు రూ.55.67 కోట్లు అంచనా వేసారు. పోలవరం కుడి కాలువపై పెదవేగి మండలం జగన్నాధపురం వద్ద ఎత్తిపోతల పనులకు రూ.68.85కోట్లుతో పనులు చేపట్టేందుకు పాలనామోదం లభించింది.

# పైరసీ కట్టడి చట్టం సవరణకు కేంద్ర కేబినెట్ ఆమోదం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:** సినిమా పైరసీని అరికట్టేదిశగా కేంద్రం కీలక అడుగులువేసింది. ఇంటర్నెట్‌లో పైరేటెడ్ కంటెంట్‌ను అడ్డుకునేందుకు కొత్తగా సినిమాటోగ్రఫీ సవరణ బిల్లు 2023ను తీసుకురావాలని కేంద్రం నిర్ణయించింది. ఇందుకు కేంద్ర కేబినెట్ బుధవారం తాజాగా ఆమోదం తెలిపింది. ఈ మేరకు ప్రధాని నేతృత్వంలోజరిగిన కేంద్ర కేబినెట్‌సమావేశం ఆమోదించినట్లు కేంద్ర సమాచార ప్రసారశాఖలమంత్రి అనురాగ్‌ఠాకూర్ వెల్లడించారు. తదుపరి సమావేశాల్లో ఈ బిల్లును పార్లమెంటులోప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు. ప్రస్తుతం యు, ఎ, యుఎ పేరిట వయసుల వారీ సినిమా వర్గీకరణ విధానాన్ని మార్చనున్నట్లు ఠాకూర్ తెలిపారు. సవరణ బిల్లును తీసుకువచ్చే ముందు భాగస్వామ్య పక్షాలతో విస్తృత స్థాయిలో సంప్రదింపులునిర్వహించినట్లు ఠాకూర్ వెల్లడించారు. పరిశ్రమ కోరుకుంటున్నవన్నీ ఈ బిల్లులో ఉన్నాయి. వారి అంచనాలకు అనుగుణంగా ఈ బిల్లు ఉంటుంది. ఎలాంటి వివాదాలకు తావులేకుండా ప్రతి ఒక్కరినీ ఈ బిల్లు సంతృప్తిపరుస్తుందని ఠాకూర్‌చెప్పారు. పైరసీ పరంగా వచ్చిన డిమాండ్లకు అనుగుణంగా బిల్లులో కొన్ని నిబంధనలు పొందుపరిచినట్లు మంత్రి వివరించారు. వయసులవారీ వర్గీకరణ విధానంతోపాటుప్రస్తుత చట్టంలోని అవసరమైన మార్పులుచేసామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అమలులో ఉన్న ఉత్తమ విధానాలకు అను గుణంగా ఈ బిల్లు ఉంటుందన్నారు. బిల్లుకు సంబంధించి అంతకుమించిన విషయాలేవీ ఠాకూర్ వెల్లడించలేదు.

## రోడ్డుప్రమాదంలో బంగ్లా చీఫ్‌క్యూరేటర్‌కు తీవ్రగాయాలు

**న్యూఢిల్లీ:** మాజీ రంజీక్రికెటర్ బంగ్లాదేశ్ క్రికెట్‌బోర్డు చీఫ్‌క్యూరేటర్‌గా వ్యవహరిస్తున్న ప్రవీణ్ హింగానికర్ బుధవారం రోడ్డుప్రమాదానికి లోనయ్యారు. మహారాష్ట్రలోని బుల్ధానాజిల్లాలోని మెకర్‌తాలూకీ సమీపంలోని సంవృద్ధిహైవేపై ఆగి ఉన్న



ట్రక్‌ను కారు వెనుకనుంచి వచ్చి ఢీకొట్టింది. ప్రమాదంలో కారు నుజ్జునుజ్జయింది. ప్రవీణ్ హింగానికర్‌భార్య సువర్ణ హింగానికర్ స్పాట్‌లోనే చనిపోయారు. తీవ్ర గాయాలతో ఉన్న ప్రవీణ్‌ను మెకర్‌రూలర్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్నారు. డ్రైవర్ నిద్రమత్తులో ఉండటమే ప్రమాదానికి కారణం అని తెలుస్తోంది. కారుడ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విదర్భ తరపున ప్రవీణ్ క్రికెట్ ఆడాడు. 52 మ్యాచ్‌ల్లో 1400 పరుగులతోపాటు 47 వికెట్లు తీసిన రికార్డు ఉంది. 2018లో బిసిబి ప్రవీణ్ హింగానికర్‌ను అసిస్టెంట్ పిచ్‌క్యూరేటర్‌గా నియమించుకుంది. ప్రస్తుతం ప్రవీణ్ హింగానికర్ బిసిబి ప్రధాన పిచ్‌క్యూరేటర్‌గా విధుల్లో ఉన్నాడు.




## ఓటమి అక్కసుతో రొనాల్డో విలనిజం

**దుబాయి:** అంతర్జాతీయ ఫుట్‌బాల్ ఆటగాడు క్రిస్టియానో రొనాల్డో ఆటతీరులో ఎంత ముందుంటాడో పిచ్చిప్రవర్తనలో కూడా ముందుకుపోతున్నాడు. అల్ నసర్ కెప్టెన్ మ్యాచ్ ఓడిపోయామన్న కోపంలోప్రత్యర్థి ఆటగాడి తలను నేలకేసి కొట్టడం సంచలనం కలిగించింది. సౌదీ ప్రొ లీగ్‌లోభాగంగా మంగళవారం అర్థరాత్రి అల్ హిలాల్ అల్‌నసర్ మధ్య మ్యాచ్‌జరిగింది. మ్యాచ్‌లో రొనాల్డో సేన 0:2తో అల్‌హిలాల్‌చేతిలో ఓటమి పాలయింది. ఈ విషయం పక్కనపెడితే ఆట 56వ నిమిషంలో అల్ హిలాల్ ఆటగాడు గుస్టావోపైకి దూసుకువచ్చిన రొనాల్డో ఆతని తలను తన చేత్తో అదిమిఎట్టుకుని ఒక్కసారిగా కిందకు పడేసాడు. ఈ క్రమంలో గుస్తావో తల గ్రౌండ్‌కు బలంగా తాకింది. ఈ చర్యతో స్టాండ్స్‌లోని ప్రేక్షకులతోపాటు తోటి ఆటగాళ్లుకూడా షాక్ అయ్యారు. ఉద్దేశ్యపూర్వకంగా ఆటగాడిని గాయపరిచినందుకుగాను రిఫరీ రొనాల్డోకు ఎల్లో కార్డును జారీచేసాడు.




# పంజాబ్‌కింగ్స్‌తో మ్యాచ్‌కు జట్టులో మార్పులు

## నేడు ఆర్సీబీ వర్సెస్ పంజాబ్‌కింగ్స్

**ముంబయి:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ఆడిన ఐదు మ్యాచ్‌ల్లో మూడింట ఓడిపోయిన ఆర్సీబీ మరో ఆసక్తికర పోరుకు సిద్ధం అయింది. పంజాబ్‌కింగ్స్‌తో గురువారం జరిగే మ్యాచ్‌లో అమీతుమీ తేల్చుకోనుంది. చెన్నై సూపర్‌కింగ్స్‌తోజరిగిన గత మ్యాచ్‌లో చేజేతులా ఓటమిని తెచ్చుకున్న ఆర్సీబీ మళ్లీ విజయాలబాట పట్టడంపై ఫోకస్‌పెట్టింది. ఈ క్రమంలోనే టీమ్ బలహీనతలను అధిగమించేందుకు జట్టులో మార్పులకు సిద్ధం అవుతోంది. బ్యాటింగ్‌లో టాప్ మూడు మినహా మిగిలిన బ్యాటర్లు విఫలం అవుతుండటం బౌలింగ్‌లో సిరాజ్ ఒక్కడే రాణిస్తుండటంతో ఆర్సీబీ విజయాలకు చేరువకాలేకపోతోంది. ఈ క్రమంలోనే బ్యాటింగ్ బౌలింగ్ లైనప్‌ను పటిష్టంచేస్తోంది. ఐదు మ్యాచ్‌ల్లో పేలవ ప్రదర్శనచూపిన ఆటగాళ్లపై వేటు వేస్తోంది. బౌలింగ్‌లోను విఫలం అవుతున్న హార్షల్‌పటేల్‌పై వేటువేసి సిదార్థకౌల్‌ను తుదిజట్టులోకి తీసుకోవాలని భావిస్తోంది. అంతేకాకుండా వెటరన్ స్పిన్నర్ కర్ణశర్మను జట్టులోకి తీసుకురావాలనుకుంటోంది. అంచనాలను అందుకోలేకపోయిన వనిందు హసరంగాను కూడా పక్కనపెట్టేందుకు ఆర్సీబీ సిద్ధం అవుతోంది. ఆతని స్థానంలో మైకేల్‌బ్రేస్‌వెల్‌ను ఆడిస్తే టీమ్ బ్యాటింగ్ డెప్త్ పెరుగుతుందని భావిస్తోంది. ఓపెనర్లు విరాట్‌కోహ్లీ, ఫాప్‌డుప్లెసిస్‌లు రాణిస్తుండగా యువబ్యాటర్ మహిపాల్ లోమ్రోర్ విఫలం అవుతున్నాడు. ఆతనిస్థానంలో అనూజ్‌రావత్‌కు అవకాశాలివ్వాలని టీమ్ మేనేజ్‌మెంట్ భావిస్తోంది. గ్లెన్ మ్యాక్స్‌వెల్‌కూడా సూపర్‌ఫామ్‌లో ఉండగా దినేశ్‌కార్తీక్ షెహబాజ్ అహ్మద్ విఫలం అవుతుండటం జట్టు ఛాన్స్‌లను దెబ్బతీస్తోంది. ఇద్దరూ రాణిస్తే ఆర్సీబీకి తిరుగే ఉండదు. బౌలింగ్‌లో సిరాజ్‌మినహా అందరూ వేస్ట్ అన్నట్లు తయారయ్యారు. హార్షల్‌పటేల్, విజయ్‌కుమార్ వైశాఖ్ధారాళంగా పరుగులిచ్చారు. వ్యాన్‌పార్నెల్‌సైతం అటు బౌలింగ్ ఇటు బ్యాటింగ్‌లోనూ విఫలం అవుతునానడు. ఆతనిస్థానంలో డేవిడ్ విల్లేను ఆడించే ఛాన్స్ ఉంది. ఇక తుదిజట్టుపరంగా విరాట్‌కోహ్లీ, ఫాప్‌డుప్లెసిస్, అనూజ్‌రావత్/మహీపాల్ లోమ్రోర్, గ్లెన్ మ్యాక్స్‌వెటల్, షెహ్‌బాజ్ అహ్మద్, దినేశ్‌కార్తీక్, వనిందు హసరంగా/మైకేల్‌బ్రేస్‌వెల్, వ్యాన్‌పార్నెల్/ఁడేవిడ్‌విల్లే, కర్ణశర్మ/విజయ్‌కుమార్ వైశాః, సిద్ధార్థకౌల్/హార్షల్‌పటేల్ మహ్మద్‌సిరాజ్‌లు ఉంటారని అంచనా.

# క్రికెట్‌లో మేమిద్దరం స్కూల్‌మేట్స్

## కామెరాన్‌గ్రీన్, టిమ్‌డేవిడ్‌ల మనోగతం

**హైదరాబాద్:** సన్‌రైజర్స్ హైదరాబాద్‌తోజరిగిన మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్ 14 పరుగుల తేడాతో విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఐపిఎల్‌లో రెండో ఖరీదైన ఆటగాడు కామెరాన్‌గ్రీన్ బ్యాట్‌తోపాటు బంతితోనూ సత్తాచాటాడు. 40 బంతుల్లో 64 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన గ్రీన్ నాలుగు ఓవర్లలో 29 పరుగులిచ్చి మార్‌క్రమ్ పడగొట్టాడు. మరో ఆసీస్‌క్రికెటర్ టిమ్‌డేవిడ్ ఫీల్డింగ్‌లో సత్తాచాటాడు. నాలుగు క్యాచ్‌లు అందుకున్న టిమ్ వాషింగ్టన్‌సుందర్‌నురనౌట్‌చేసి ముంబయి విజయంలో కీలకపాత్రపోషించాడు. సన్‌రైజర్స్‌పైముంబయిని గెలిపించిన ఈ ఇద్దరూ ఆస్ట్రేలియావాసులు బాల్యస్నేహితులు. కలిసే క్రికెట్ ఆడారు. మ్యాచ్ అనంతరం గ్రీన్, డేవిడ్ మాట్లాడిన




విడియోను ఐపిఎల్ విడుదలచేసింద. ఇగ్రీన్, తాను ఒకే స్కూలుకు చెందినవాళ్లమన్న టిమ్‌డేవిడ్ వయసులో తనకంటే చిన్నవాడైన గ్రీన్ తన బౌలింగ్‌లో గ్రీన్‌సిక్సర్ల మీద సిక్సర్లు కొట్టేవాడని గుర్తుచేసాడు. గ్రీన్ ఇప్పటి అంత పొడుగ్గా ఉండేవాడు కాదన్నాడు. ఇపుడుగ్రీన్‌నుచూస్తే ఎంతో గర్వంగా ఉందన్నాడు. వాషింగ్టన్‌సుందర్‌ణు రనౌట్‌చేయడం తనకు ఫేవరేట్ అనిటిమ్ డేవిడ్ తెలిపాడు. మిడాన్‌లో ఫీల్డింగ్‌చేస్తున్న టిమ్ బుల్లెట్‌లా విసిరిన బంతి స్టంప్స్‌కు తాకింది. అప్పటికే వాషింగ్టన్ సుందర్‌క్రీజ్‌కు కొద్దిదూరంలో ఉండిపోయాడు. ఆ రనౌట్‌ను తాను ఊహించలేదన్నాడు.

# మ్యాచ్‌ఫిక్సింగ్‌చేయాలంటూ సిరాజ్‌కు మెసేజ్‌లు

## దర్యాప్తు చేపట్టిన బిసిసిఐ యాంటికరెప్షన్ వింగ్




**ముంబయి:** క్రికెట్‌రంగంలోమరోసారి మ్యాచ్‌ఫిక్సింగ్‌కలకలం చెలరేగింది. మ్యాచ్‌ఫిక్సింగ్‌చేయాలని ఒక వ్యక్తి పేసర్ మహ్మద్‌సిరాజ్‌ను సంప్రదించాడు. బెట్టింగ్‌లవల్ల చాలా సొమ్ము నష్టపోయానని, జట్టులోని అంతర్గత విషయాలు చెబితే భారీ మొత్తం చెల్లిస్తామంటూ ఒక వ్యక్తి సిరాజ్ వాట్సాప్‌కు సందేశాలుపంపించాడు. దీనితో సిరాజ్ వెంటనే అప్రమత్తం అయి బిసిసిఐ అవినీతి నిరోధకవిభాగానికి ఫిర్యాదుచేయడంతో ఈ అంశం వెలుగులోకి వచ్చింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఆస్ట్రేలియా జట్టు భారత్‌లోపర్యటించింది. అంతకుముందే జనవరి, ఫిబ్రవరిలో శ్రీలంక, న్యూజిలాండ్ జట్లు భారత పర్యటనకు వచ్చి వన్డే, టి20 సిరీస్‌లు ఆడాయి. ఈ సిరీస్‌ల్లో భారత జట్టుకు సంబంధించిన అంతర్గత విషయాలు చెప్పాలని సదరు వ్యక్తి సిరాజ్‌కు మెసేజ్‌లుచేసినట్లుసమాచారం. అయితే సిరాజ్‌ను సంప్రదించిన వ్యక్తి బుకీ కాదు. ఆతడు హైదరాబాద్‌కు చెందిన డ్రైవర్. మ్యాచ్‌లపై బెట్టింగ్‌లు వేయడం ఇతనికి అలవాటు, బెట్టింగ్‌లో చాలా సొమ్మునష్టపోయాడు. దీనితో జట్టు అంతర్గత విషయాలు చెప్పాలంటూ సిరాజ్‌ను సంప్రదించాడు. ఈ విషయాన్నిసిరాజ్ వెంటనే మాకు తెలియజేసాడని, సిరాజ్ సమాచారం ఆధారంగా ఆ వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారని విచారణలోమరిన్ని వివరాలు వస్తాయని బిసిసిఐ అధికారి ఒకరుతెలిపారు. ఆర్సీబీకి చెందిన కీలక సమాచారం ఇవ్వాలంటూ ఈ వ్యక్తి సిరాజ్‌ను సంప్రదించాడని బిసిసిఐ వెల్లడించింది. మహ్మద్‌సిరాజ్ స్వస్థలం కూడా హైదరాబాదే కావడంతో ఈ అంశంప్రాధాన్యతను సంతరించుకుంది. గతంనుంచే సిరాజ్‌తో ఆతనికి సంబంధాలున్నాయా? అన్న అంశంలో కూడా దర్యాప్తుచేస్తున్నట్లు బిసిసిఐ యాంటి కరెప్షన్ యూనిట్ తెలిపింది.

# ఢిల్లీ కేపిటల్స్ టీమ్ కిట్స్ చోరీ!

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023సీజన్ ఢిల్లీకేపిటల్స్ కలిసిరావడం లేదు. ఐదు మ్యాచ్‌ల్లోను ఓటమి పాలయిన జట్టు పాయింట్లపట్టికలో అట్టడుగున ఉంది. తర్వాత మ్యాచ్‌లో కోల్‌కత్తా నైట్ రైడర్స్‌ను ఢీకొడుతోంది. గురువారం సాయంత్రం ఏడున్నరగంటలకు ఈమ్యాచ్ షెడ్యూలు అయింది. ఢిల్లీలోని అరున్‌జైట్లీ స్టేడియందీనికి వేదిక అవుతోంది. సొంతగడ్డపై జరుగుతున్న ఈమ్యాచ్‌లో




అయినా ఢిల్లీ కేపిటల్స్ బోణీచేయాలని ధీమాతో ఉంది. ఈక్రమంలో ఢిల్లీ కేపిటల్స్ కిట్స్ ఎవరో ఎత్తుకుపోయాయి. బ్యాటర్లు, ఆర్మ్‌ప్యాడ్స్, థైప్యాడ్స్, షూస్ గ్లోవ్స్ ఇతర విలువైన వస్తువులను గుర్తు తెలియని వ్యక్తులుచోరీ చేసారు. మొత్తంగా 16 బ్యాట్లు చోరీ అయ్యాయి. ఆర్సీబీతో బెంగళూరులో జరిగిన మ్యాచ్ ముగించుకుని ఢిల్లీకి వచ్చిన తర్వాత చోరీని టీమ్ గుర్తించింది. బసచేసిన హోటల్ గదుల్లో ఉంచిన కిట్‌బ్యాగుల్లోనుంచి వస్తువులన్నీ కనిపించలేదు.

టీమ్‌కెప్టెన్ డేవిడ్ వ్నార్, ఆల్‌రౌండర్ మిచెల్‌మార్ష్, ఫిల్‌సాల్ట్, యాష్‌ధుల్, కిట్ బ్యాగుల్లోనుంచి వస్తువులు చోరీ అయినట్లు గుర్తించారు. టీమ్‌మేనేజర్ ఢిల్లీ కేపిటల్‌ఫ్రాంచైజీకి తెలిపారు. దీనిపై ఫ్రాంచైజీ ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదుచేసింది. ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు పోలీస్‌స్టేషన్‌లో కేసునమోదుచేసినట్లు ఢిల్లీ ఎయిర్‌పోర్టు డిప్యూటి పోలీస్‌కమిషనర్ దేవేష్‌కుమార్ మహ్లాతెలిపారు. ఓవర్సీస్ ప్లేయర్లకు చెందిన ఒక్కోబ్యాట్‌మన కరెన్సీలో లక్షరూపాయలకుపైబడి ఉంటుందని వివరించారు. సమగ్ర దర్యాప్తుచేస్తున్నామని త్వరలోనే నిందితులను పట్టుకుంటామన్నారు.

# వాణిజ్యం

# మార్కెట్ నుంచి 53 లక్షల మంది ఇన్వెస్టర్ల ఔట్

**ముంబై, ఏప్రిల్ 19:** కరోనా మహమ్మారి అడుగుపెట్టిన కాలాన్ని గుర్తు చేసుకోండి. 2020 మార్చిలో స్టాక్ మార్కెట్లు భారీ పతనాన్ని చూశాయి. ఆ తర్వాత నుంచి ర్యాలీ బాటపట్టాయి. లాక్‌డౌన్లతో ప్రజలు చాలా మంది తమ ఇంట్లోనే ఉండిపోవాల్సి వచ్చింది. అది స్టాక్ మార్కెట్లకు ఒక విధంగా మద్దతుగా నిలిచింది. షార్ట్ టర్మ్ ట్రేడింగ్ కోసం లక్షలాది మంది ఈక్విటీ మార్కెట్లోకి వచ్చారు. డీమ్యాట్ ఖాతాలు తెరిచేందుకు పెద్ద రద్దీయే నెలకొంది. కానీ ఆ తర్వాత క్రమంగా పరిస్థితుల్లో మార్పులు వచ్చాయి. ఫలితంగా గత 9 నెలల కాలంలో యాక్టివ్ క్లయింట్లు 53 లక్షలు తగ్గిపోయినట్లు ఎన్ఎస్ఇ గణాంకాలు తెలియచేస్తున్నాయి. గడచిన తొమ్మిది నెలలుగా యాక్టివ్ క్లయింట్ల సంఖ్య నెలనెలా తగ్గుతూ వస్తోంది. మార్చి చివరికి 3.27 కోట్లకు పరిమితమైంది. కానీ 2022 జూన్ నాటికి ఇది 3.8 కోట్లుగా ఉండడం విశేషం. కరోనా కొంత తగ్గిన తర్వాత కూడా చాలా మంది వర్క్ ఫ్రమ్ హోం విధానంలో ఇంటి నుంచే పని చేశారు.




దాంతో ట్రేడింగ్‌కు, ఈక్విటీ ఇన్వెస్టింగ్‌కు వెసులుబాటు లభించింది. 2022-23 సంవత్సరంలో రిటైల్ ఇన్వెస్టర్ల పెట్టుబడులు గడచిన మూడు సంవత్సరాల్లో తక్కువగా నమోదయ్యాయి. 2020-21లో రూ.68,400 కోట్లను రిటైల్ ఇన్వెస్టర్లు పెట్టుబడులుగా పెట్టగ, 2021-22లో రూ.1.65 లక్షల కోట్లు ఇన్వెస్ట్ చేశారు. కానీ 2022-23లో కేవలం రూ.49,200 కోట్లనే పెట్టుబడి పెట్టారు. అంతేకాకుండా రిటైల్ ఇన్వెస్టర్ల సగటు రోజువారీ టర్నోవర్ ఎన్ఎస్ఇలో మార్చి నెలకు సంబంధించి 29శాతం తగ్గి రూ.23,700 కోట్లుగానే ఉంది. కరోనా తర్వాత ఈక్విటీ మార్కెట్లు బుల్ ర్యాలీ చేశాయి. గత యేడాదిన్నర కాలంలో ఈక్విటీ ఎన్నో ప్రతికూల అంశాల ప్రభావంతో డౌన్ సైడ్ ప్రయాణం చేస్తున్నాయి. మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ ఎక్కువగా నష్టపోయాయి. దీంతో రిటైల్ ఇన్వెస్టర్ల విశ్వాసం సన్నగిల్లినట్లు తెలుస్తోంది.

# రూ.33 లక్షల కోట్ల సేవల ఎగుమతులు!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత సేవల ఎగుమతులు గణనీయంగా వృద్ధి చెందుతాయని సేవల ఎగుమతుల ప్రోత్సాహక మండలి (ఎస్ఇపిసి) అంచనా వేసింది. గత ఆర్థిక సంవత్సరం ఎగుమతులు భారీగా పెరగడంతో, ఈ యేడాది కూడా అదే ధోరణి ఉంటుందని తద్వారా 2023-24లో సేవల ఎగుమతులు 400 బిలియన్ డాలర్లకు చేరుకుంటాయని ఎస్ఇపిసి అభిప్రాయపడింది. 2022-23లో దేశ సేవల ఎగుమతులు అంతకుముందు యేడాది కంటే 42 శాతం పెరిగి 254 బిలియన్ డాలర్ల నుంచి 322.72 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయని వాణిజ్య మంత్రిత్వ శాఖ ప్రాథమిక డేటా చెబుతోంది. ఈ యేడాది మార్చితో ముగిసే 2022-23లో సేవల ఎగుమతులు రూ.25 లక్షల మార్కును చేరుకోవాలని లక్ష్యం నిర్దేశించాం. అయితే




అనుకున్న దానికంటే ఎక్కువగా రూ.26.50 లక్షల కోట్లను దాటాయి. ఇదే ధోరణి కొనసాగి, నిరంతర వృద్ధి సాధించగలిగితే సేవల ఎగుమతులు 375 బిలియన్ డాలర్ల నుంచి 400 బిలియన్ డాలర్లను చేరుకుంటుందని ఎస్ఇపిసి చైర్మన్ సునీల్ హెచ్ తలాటీ చెప్పారు.

# ఇండిగోకే ప్రయాణికుల మొగ్గు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:** దేశీయ విమాన యాన రంగం పూర్వ వైభవాన్ని సొంతం చేసుకుంటోంది. కొవిడ్ సమయంలో అతలాకుతలం అయిన ఈ రంగం ఇప్పుడిప్పుడే పుంజుకుంటోంది. ఈ యేడాది జనవరి-మార్చి త్రైమాసికంలో దేశీయంగా ఏకంగా 3.75 కోట్ల మంది ప్రయాణాలు చేశారు. గతేడాది ఇదే సమయంలో 2.47 కోట్ల మంది ప్రయాణించారు. గతేడాదితో పోలిస్తే ప్రయాణికుల సంఖ్య 51.7 శాతం మేర పెరగడం విశేషం. ఈ మేరకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (సిడిసిఎ) డేటాను విడుదల చేసింది. ఒక్క మార్చిలోనే 128.93 లక్షల ప్రయాణాలు చేసినట్లు పేర్కొంది. గతేడాది మార్చిలో ఈ సంఖ్య 106.19 లక్షలుగా ఉంది. ఫిబ్రవరి




నెలతో పోలిస్తే మార్చిలో ప్రయాణికుల సంఖ్య 21.41 శాతం మేర పెరగడం విశేషం. మార్కెట్ వాటాపరంగా దేశీయ అతిపెద్ద ఎయిర్‌లైన్ సంస్థ ఇండిగో మార్చి అగ్రస్థానంలో నిలిచింది. మొత్తం ప్రయాణికుల్లో 56.8శాతం వాటా ఇండిగోదే. మార్చి నెలలో మొత్తం 73.17 లక్షల మంది ఇండిగో విమానాల్లో ప్రయాణించారు. ఈ విషయంలో 8.9శాతం మార్కెట్ వాటాతో విస్తారా రెండో స్థానంలో నిలిచింది. ఎయిరిండియా 8.8శాతం వాటాతో మూడో స్థానంలో నిలిచింది. కొత్తగా మార్కెట్లోకి ప్రవేశించి ఆకాశ ఎయిర్ మార్కెట్ వాటా మునుపటి నెలతో పోలిస్తే 30 బేసిస్ పాయింట్లు పెరిగిందని డిజిసిఎ తెలిపింది. అదే సమయంలో స్పైస్‌జెట్ మార్కెట్ వాటా 70 పాయింట్లు, గో ఫస్ట్ విమానాల మార్కెట్ వాటా 100 బేసిస్ పాయింట్లు తగ్గడం విశేషం. ఇక ప్యాసింజర్ లోడ్ ఫ్యాక్టర్ విషయాన్ని పరిశీలిస్తే, స్పైస్‌జెట్ ఈ విషయంలో 92.3 శాతంతో ముందు వరుసలో ఉంది. 91.6శాతంతో విస్తారా, 90.2శాతంతో గోఫస్ట్ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

# నష్టాల టెక్ కంపెనీల్లో ఎల్ఐసి పెట్టుబడుల పెంపు


**ముంబై, ఏప్రిల్ 19:** ప్రభుత్వ రంగంలోని దిగ్గజ ఇన్సూరెన్స్ కంపెనీ ఎల్ఐసి. ప్రజల నుంచి సేకరించిన పాలసీ సొమ్మును అనేక మార్గాల్లో పెట్టుబడులు పెట్టి పాలసీదారులకు మంచి రాబడులను అందించడంలో ఈ సంస్థ మంచి పేరుగాంచింది. ఇటీవల అనేక ఆరోపణలతో కుప్పకూలిన అదానీ గ్రూప్ కంపెనీల్లో తన పెట్టుబడులను పెంచి అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది ఎల్ఐసి. దీనిపై అనేక ఆరోపణలు, రాజకీయ వివాదాలు కూడా వచ్చిన విషయం విదితమే. ఈ త్రైమాసికంలో క్రమంలో ఇటీవల నాలుగో త్రైమాసికాలు విడుదలతో కుప్పకూలిన టెక్ దిగ్గజం ఇన్ఫోసిస్ కంపెనీలో కూడా ఇన్సూరెన్స్ దిగ్గజానికి పెట్టుబడులున్నాయి. మార్చి 31, 2023తో ముగిసే



త్రైమాసికానికి ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ తన షేర్ హోల్డింగ్ వివరాలను విడుదల చేసింది. ఇందులోని సమాచారం ప్రకారం ఎల్ఐసి కొత్త పెట్టుబడుల ద్వారా ఇన్ఫోసిస్ కంపెనీలో వాటాను పెంచుకున్నట్లు వెల్లడైంది. ఇన్ఫోసిస్‌లో 29,82,44,977 ఈక్విటీ షేర్లను అంటే 8.19 శాతం వాటాను ఎల్ఐసి కలిగి ఉంది. అంతకుముందు ఎల్ఐసికి కేవలం 7.71శాతం వాటాలు మాత్రమే ఉన్నాయి. అలాగే ఇన్ఫోసిస్ కంపెనీలో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు 68.95శాతం వాటాలను కలిగి ఉండగా, మ్యూచువల్ ఫండ్స్, ఇన్సూరెన్స్ కంపెనీలు కలిసి 31.33శాతం వాటాను కలిగి ఉన్నాయి. ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ 1.30శాతం, ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ 1.19 శాతం టెక్ కంపెనీలో పెట్టుబడులను కలిగి ఉన్నాయి. వీటికి తోడు హెచ్‌డిఎఫ్‌సి, యుటిఐ, ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ట్రస్టీ పెట్టుబడులు పెట్టిన టాప్ మ్యూచువల్ ఫండ్ కంపెనీలుగా నిలిచాయి. దేశీయ స్టాక్‌మార్కెట్లలో ఇన్ఫోసిస్ షేర్లపతనం కల్లోలం సృష్టించిన విషయం విదితమే.

# మళ్లీ 10 వేల మందికి మెటా గుడ్‌బై!

**వాషింగ్టన్, ఏప్రిల్ 19:** అమెరికాలోని చాలా టెక్ ఆధారిత కంపెనీలు తమ వ్యాపారాలను కాపాడుకునేందుకు ఉద్యోగుల కోతలను ప్రకటిస్తున్నాయి. ఖర్చుల మదింపుతో వ్యాపార పునర్నిర్మాణం చేపట్టి సంక్షోభ సమయంలో నిలదొక్కుకోవాలని యాజమాన్యాలు చూస్తున్నాయి. ఈ క్రమంలో సోషల్ మీడియా దిగ్గజం మెటా మరో రౌండ్ లేఆఫ్స్ వైపుగా అడుగులు వేస్తోంది. కంపెనీకి చెందిన ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్‌లలో బుధవారం నుంచి తొలగింపులు ప్రారంభించడానికి కంపెనీ సిద్ధంగా ఉందని తెలుస్తోంది. బృందాల పునర్నిర్మాణంలో భాగంగా సమర్థత లక్ష్యం దిశగా పనిచేసేందుకు మార్క్ జుకర్‌బర్గ్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కంపెనీ ఉద్యోగులకు పంపిన మెమో ప్రకారం తొలగింపులు ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, రియాలిటీ ల్యాబ్ విభాగాల్లో ఉండనున్నాయని తెలుస్తోంది. దీనికి ముందు మార్చిలో జుకర్‌బర్గ్ ప్రకటించిన విధంగా ఏప్రిల్ చివర్లో 10వేల మంది ఉద్యోగుల తొలగింపు ప్రక్రియ ప్రారంభమవుతున్నట్లు తెలుస్తోంది. మే లో మరో రౌండ్ కోతలు అమల్లోకి రానున్నాయి. మెటా ఇప్పటికే నవంబరులో 13శాతం ఉద్యోగులను అంటే దాదాపు 11వేల మంది ఉద్యోగులను తగ్గించింది. సాంకేతిక నిపుణులు ఇంజినీర్ల నిష్పత్తిని వ్యాపార-పరిపాలనా సిబ్బందికి రీబ్యాలెన్స్ చేయడం లక్ష్యంగా పెట్టుకోవడం భారీ తొలగింపులకు కారణంగా తెలుస్తోంది.




# స్టాక్ సూచీలకు మళ్లీ నష్టాలే

**ముంబై, ఏప్రిల్ 19:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో రోజూ నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లను ప్రభావితం చేశాయి. చివరికి సెన్సెక్స్ 159.21 పాయింట్లు క్షీణించి 59,567.80 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 41.40 పాయింట్లు క్షీణించి 17,618.75 పాయింట్ల వద్ద నిలిచింది. యాక్సిస్ బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌డిఎఫ్‌సి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, టాటా స్టీల్, రిలయన్స్ షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఇన్ఫోసిస్, విప్రో, ఎన్‌టిపిసి, ఏసియన్ పెయింట్స్, టిసిఎస్, టెక్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్స్ వంటి షేర్లు




నష్టాల్లో ముగిసాయి. జపాన్ బ్యాంకుతో ఇండస్ ఇండ్ బ్యాంకు రూ.821.11 కోట్లు విలువ చేసే రుణ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. బ్యాంకు షేరు బుధవారం 2.45 శాతం క్షీణించి రూ.1,118.80 వద్ద ముగిసింది.

# 90% తగ్గిన అమెజాన్ సిఇఒ వేతనం!

**వాషింగ్టన్, ఏప్రిల్ 19:** ప్రపంచంలో అత్యధిక వేతనం తీసుకుంటున్న సిఇఒల జాబితా ఉన్న అమెజాన్ సిఇఒ ఆండీ జెస్సీ స్థానం మరింత దిగజారింది. స్వచ్ఛంద సంస్థ యేడాదికి అత్యధిక జీతం తీసుకుంటున్న 100 మంది సిఇఒల జాబితా 2022ను విడుదల చేసింది. అందులో ఆండీ జెస్సీ స్థానం కిందకు పడిపోయింది. 2021లో 212 మిలియన్ డాలర్లతో 9వ స్థానంలో ఉన్నారు. ఈ మొత్తం అమెజాన్ ఉద్యోగులకు ఇచ్చే యావరేజీ శాలరీ కంటే 6,474 రెట్లు ఎక్కువ. అయితే 2022లో 99 శాతం వేతనం కోతను ఎదుర్కొన్నారు. కాబట్టే మోస్ట్ ఓవర్ పెయిడ్ సిఇఒలా జాబితాలో తన స్థానాన్ని కోల్పోయారు. 2021లో ఆండీ జెస్సీ శాలరీ 212 మిలియన్ల నుంచి 2022 నాటికి 1.3 మిలియన్లకు అంటే దాదాపు రూ.10కోట్లు తగ్గిందని అమెజాన్ ఇటీవల దాఖలు చేసిన ఓ ప్రకటనలో వెల్లడించింది. అయినప్పటికీ, జెస్సీ బేస్‌పే 1,75,000 డాలర్ల నుంచి 3,17,500తో 80శాతం పెరిగింది. ఆండీ వేతనం తగ్గడానికి 2022లో స్టాక్ గ్రాంట్ అందకపోవడమే కారణమని తెలుస్తోంది. అంతేకాకుండా, 2021లో అందించిన అతని షేర్లలో కొంత భాగం ఈ సంవత్సరం అమెజాన్ అందించనుంది. మిగిలిన షేర్లను 2026 నుంచి 2031 చివరి నాటికి ఇవ్వనున్నట్లు తెలిసింది. ఇతర టెక్ దిగ్గజాల సిఇఒల వేతనాలను పరిశీలిస్తే, మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల గత యేడాది 55 మిలియన్లు పొందగా, ఆపిల్ సిఇఒ టిమ్ కుక్ సుమారు 99.4 మిలియన్లు, 2020లో గూగుల్ సిఇఒ సుందర్‌పిచాయ్ వార్షికవేతనం రెండు మిలియన్‌డాలర్లుగా ఉంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.